అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :165 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 17 - డిసెంబర్ - 2025

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు




2

★ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
★ రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
★ ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ

## జోర్డాన్- భారత్ పాత సంబంధాలను
# పునరుద్ధరించుకోవాలి
### జోర్డాన్ పర్యటనలో ప్రధాని మోదీ

❖ పాత సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచన
❖ ప్రధాని మూడో దేశాల పర్యటనలో భాగంగా జోర్డాన్‌లో పర్యటిస్తున్న మోదీ
❖ భారత వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉంది. ఉత్పాదకత, సుపరిపాలన, ఆవిష్కరణల ఆధారిత విధానాల ఫలితంగా ఇది సాధ్యమైంది.



మిగతాది 2లో

## పేరు మార్చే సాకుతో పథకాన్ని రద్దు చేయొచ్చు
### 'వీబీ జీ రామ్ జీ' బిల్లుపై ప్రియాంక గాంధీ

● లోక్‌సభలో వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ బిల్లు 2025
● తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు



2

ఢిల్లి : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం రద్దుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పేరు మార్చే సాకుతో పథకాన్ని రద్దు చేయవచ్చన్న అనుమానం వ్యక్తం చేశారు. హామీ చట్టాన్ని రద్దు చేస్తూ ఆ స్థానంలో కేంద్రం కొత్తగా వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ బిల్లు- 2025ను తీసుకొచ్చింది.

## ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రమాదం



2

★ ఢిల్లీ-ఆగ్రా హైవేపై 7 బస్సులు, 3 కార్లు ఢీ
★ 13మంది మృతి- 35మందికి గాయాలు!

ఢిల్లి : ఉత్తర్?ప్రదేశ్?లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున మధురలోని ఢిల్లీ- ఆగ్రా ఎక్స్‌ప్రెస్ రహదారిపై ఏడు బస్సులు, మూడు కార్లు ఢీకొన్నాయి.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార మదంతో వ్యవహరిస్తున్నారు

❖ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార గర్వం పెరిగిపోయిందన్న కేటీఆర్
❖ ప్రభుత్వ నిధులు, ఇందిరమ్మ ఇళ్లు నేతల సొంత ఆస్తి కాదని స్పష్టీకరణ
❖ యూరియా కొరతను కప్పిపుచ్చుకునేందుకే కొత్త యాప్ డ్రామా
❖ బీసీ రిజర్వేషన్లు తగ్గించి రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శలు
❖ మరో రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం ఖాయం అని వ్యాఖ్యలు

హైదరాబాద్: రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అధికార మదంతో, పెత్తందారీ ధోరణితో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మిగతా..2లో

## 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను
# మంజూరు చేయండి
### ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన

● కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్?తో భేటీ
● తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం
● కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్?తో ఆయన భేటీ అయ్యారు.



మిగతాది 2లో

హైదరాబాద్: : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్?తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్?ను నిర్మలా సీతారామన్?కు ముఖ్యమంత్రి అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?తో సీఎం సమావేశమయ్యారు.

## తిరుపతిలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణం



2

అర్చకులు, ఇతర సిబ్బంది వేతనాల్లో భారీ పెంపు
ముంబై బాంద్రాలో రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయానికి ఆమోదం
టీటీడీ విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాసులు, మధ్యాహ్న భోజన పథకం
రథాలు, ధ్వజస్తంభాల కోసం 100 ఎకరాల్లో దివ్య వృక్షాల పెంపకం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి భక్తుల సౌకర్యం, సంస్థాగత బలోపేతం లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుపతిలో 20 ఎకరాల విస్తీర్ణంలో భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మించాలని, ముంబైలోని బాంద్రాలో శ్రీవారి ఆలయాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ మేరకు ఆమోదం తెలిపారు.

## దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం



హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.
ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని ఆయన తెలిపారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 16: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ మిగతా..2లో

## పవన్ కల్యాణ్‌ను కలిసిన యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్



★ విజయవాడ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశం
★ ద్వైపాక్షిక సహకారం, అభివృద్ధిపై ఇరుపక్షాల మధ్య చర్చ
★ సమావేశంలో పాల్గొన్న అమెరికా ఎంబసీ ప్రతినిధులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మంగళవారం నాడు విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మిగతా..2లో

## ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఏపీ ఆల్ టైమ్ రికార్డు...

ఖరిఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో
25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక మైలురాయిగా
అభివర్ణించిన మంత్రి నాదెండ్ల మనోహర్
ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి
రూ. 5,682 కోట్లు జమ చేసినట్లు వెల్లడి
రాష్ట్రవ్యాప్తంగా 3,500 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు ప్రభుత్వ విజ్ఞప్తి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా ఈ సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. డిసెంబర్ 16వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,96,854 మంది



2

## పంచాయతీ నిధులు, ఇందిరమ్మ ఇండ్లు
# మీ అబ్బ సొత్తు కావు...

● సర్పంచుల నిధులు రాజ్యాంగ బద్ధమైన హక్కు, ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కావు
● అధికార మదంతో బెదిరింపులు చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు...
● యూరియా కోసం రైతుల ముప్పు యుద్ధాలు...యాప్ పేరుతో కాంగ్రెస్ డ్రామా...
● సర్పంచుల హక్కుల కోసం న్యాయ పోరాటం జిల్లాకొక లీగల్ సెల్ ఏర్పాటు...
● తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..



మిగతాది 2లో

హైదరాబాద్.డిసెంబర్16 : పంచాయతీ నిధులు,ఇందిరమ్మ ఇండ్లు మీ అబ్బ సొత్తు కావు. అధికార మదంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులు సర్పంచుల హక్కుల కోసం పోరాటానికి సిద్ధం కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను బెదిరించే స్థాయికి వారు దిగజారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఎమ్మెల్యేల బెదిరింపుల ధోరణిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఓ యూజ్‌లెస్ ఫెలో..

కేసీఆర్ పెట్టిన భిక్ష నీ జగిత్యాల ఎమ్మెల్యే పదవి అని వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లా స్వప్నాన్ని కేసీఆర్ నెరవేర్చారని.. కానీ నీకు అవకాశం ఇచ్చిన కేసీఆర్‌ను, జగిత్యాల ప్రజలను మోసం చేసి స్వలాభం కోసం అధికార పార్టీలో చేరావని మండిపడ్డారు.జగిత్యాల జిల్లా ప్రజలకు కీలకమైన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు రెండేళ్లుగా నత్తనడకన నడుస్తుంటే ఏం చేస్తున్నావని సంజయ్‌కుమార్‌ను కల్వకుంట్ల సంజయ్ ప్రశ్నించారు. కోరుట్ల ప్రజలు జగిత్యాల ఆస్పత్రికి వస్తే ఎందుకొచ్చారని అంటున్నారని ఆయన మండిపడ్డారు. అసలు నీకు కామన్‌సెన్స్ ఉందా అని సంజయ్‌కుమార్‌పై ధ్వజమెత్తారు. మరి నీ నడుంనొప్పికి హైదరాబాద్ ఎందుకు వెళ్తున్నావని ప్రశ్నించారు. రేపు పొద్దున జగిత్యాల కలెక్టర్‌కు కోరుట్ల ప్రజలు ఎందుకొస్తున్నారని ప్రశ్నిస్తారా అని నిలదీశారు. జగిత్యాల జిల్లా హెడ్‌క్వార్టర్ కాబట్టి జిల్లాలోని ప్రజలందరూ వస్తారని ఆయన గుర్తుచేశారు. సంజయ్‌కుమార్ మాటలు చూస్తుంటే ఆయన రాజకీయ అభద్రతతను చాటుతున్నాయని ఎద్దేవా చేశారు.

## తెలంగాణ తల్లికి అవమానం...!

గ్లోబల్ సమ్మిట్ పేరుతో రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచానికి చాటాలని చెప్పుకునే ప్రభుత్వం, ఆ సమ్మిట్ పూర్తయిన తర్వాత మాత్రం తెలంగాణ తల్లిని ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని విమర్శించారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని ఆరోపిస్తున్నారు.రాజకీయ వర్గాల్లోనూ ఈ ఘటనపై స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. పాలకుల నిర్లక్ష్య ధోరణి వల్లే ఇలాంటి అవమానాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి జరిగిన అవమానంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు, ఇది కేవలం సాంకేతిక కారణాల వల్ల జరిగిన ఘటన అంటూ కొందరు అధికారులు సమర్థించుకునే ప్రయత్నం చేసినా, ప్రజలు మాత్రం ఆ వివరణను అంగీకరించడం లేదు. తెలంగాణ తల్లి విగ్రహం అనేది కేవలం ఒక శిల్పం మాత్రమే కాదని, కోట్లాది తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న ప్రతీక అని సామాజికవేత్తలు గుర్తు చేస్తున్నారు. అలాంటి ప్రతీకను తాత్కాలిక అవసరాల కోసం ఉపయోగించి, పని అయిపోయాక నిర్లక్ష్యంగా తొలగించడం సమంజసం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని సూచిస్తున్నారు.మొత్తానికి, గ్లోబల్ సమ్మిట్ ముగిసిన వెంటనే ఫ్యూచర్ సిటీలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూల్చివేసిన ఘటన రాష్ట్రంలో రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. తెలంగాణ తల్లికి జరిగిన ఈ అవమానంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## జోర్డాన్- భారత్ పాత సంబంధాలను పునరుద్ధరించుకోవాలి

ఢిల్లి : ప్రపంచానికి కొత్త వృద్ధి ఇంజిన్, సరఫరా గొలుసు అవసరం ఉందని ఈ డిమాండ్‌ను తీర్చడంలో భారత్, జోర్డాన్‌లు కలిసి కీలక పాత్ర పోషించగలవని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని మూడో దేశాల పర్యటనలో భాగంగా జోర్డాన్‌లో పర్యటిస్తున్న మోదీ అమ్మాన్‌లో జరిగిన భారత్- జోర్డాన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాని జోర్డాన్‌కు భారత్ మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉందని గుర్తు చేశారు. జోర్డాన్‌తో దీర్ఘకాలిక సంబంధాన్ని నిర్మించుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఒకప్పుడు గుజరాత్ నుంచి పెట్రా మీదుగా ఐరోపాకు వాణిజ్యం జరిగేదని ప్రధాని గుర్తు చేసుకున్నారు. ఇరుదేశాల భవిష్యత్ శ్రేయస్సు కోసం పాత సంబంధాలను పునరుద్ధరించుకోవాలని మోదీ సూచించారు. ‘భారత వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉంది. ఉత్పాదకత, సుపరిపాలన, ఆవిష్కరణల ఆధారిత విధానాల ఫలితంగా ఇది సాధ్యమైంది. జోర్డాన్ నుంచి వచ్చే వ్యాపారులు, పెట్టుబడిదారులకు కొత్త అవకాశాల ద్వారాలు తెరుచుకుంటున్నాయి.భారత్ వేగవంతమైన వృద్ధిలో మీరు భాగస్వామి కావచ్చు. మీ పెట్టుబడులపై గొప్ప రాబడి కూడా వస్తుంది. ఇవాళ ప్రపంచానికి ఒక కొత్త వృద్ధి చోదకం కావాలి. విశ్వసనీయమైన సరఫరా గొలుసు అవసరం ఉంది. ఈ అవసరాన్ని తీర్చడంలో భారత్, జోర్డాన్‌లు కలిసి కీలక పాత్ర పోషించగలవు’ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## పవన్ కల్యాణ్‌ను కలిసిన యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్

ముఖ్యంగా వివిధ రంగాల్లో సహకారం, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఇరువురు తమ ఆలోచనలను పంచుకున్నారు. పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరంపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో లారా విలియమ్స్‌తో పాటు యూఎస్ ఎంబసీకి చెందిన మెరెడిత్ మెట్జలర్, పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ అబ్దుల్ రెహ్మాన్ హబీబ్, పొలిటికల్ స్పెషలిస్ట్ శ్రీమాలి కారి, ఎకనమిక్ స్పెషలిస్ట్ శిబా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. రాజకీయ, ఆర్థిక రంగ నిపుణులు ఈ భేటీలో పాల్గొనడం గమనార్హం.

## తిరుపతిలో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణం

సమావేశం అనంతరం ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వివరాలు వెల్లడించారు. భక్తుల కోసం తిరుపతిలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ప్లానింగ్, ఆర్కిటెక్ట్ నియామకానికి బోర్డు ఆమోదం తెలిపిందన్నారు. అదేవిధంగా, ముంబై బాంద్రాలో రూ.14.40 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. టీటీడీ ఆలయాల్లోని ధ్వజస్తంభాలు, రథాల తయారీకి అవసరమైన కలప కోసం పలమనేరులో 100 ఎకరాల్లో దివ్య వృక్షాలను పెంచే ప్రతిపాదనకు కూడా ఆమోదముద్ర వేశారు.

### ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

ఈ సమావేశంలో టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లో పనిచేస్తున్న 62 మంది అర్చకులు, పరిచారకులు, పోటు వర్కర్లు, ప్రసాదం డిస్ట్రిబ్యూటర్ల వేతనాలను గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం అర్చకుల వేతనాన్ని రూ.25 వేల నుంచి రూ.45 వేలకు, పరిచారకులకు రూ.23,140 నుంచి రూ.30,000కు పెంచారు. పోటు వర్కర్లకు, ప్రసాదం పంపిణీ సిబ్బందికి కూడా వేతనాన్ని రూ.30,000కు పెంచుతూ తీర్మానించారు. శ్రీవారి ఆలయంలో ప్రధాన సన్నిధి యాదవతో పాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టు భర్తీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

### విద్య, వైద్య రంగాలకు ప్రోత్సాహం

విద్యా, వైద్య రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పాలకమండలి ఆమోదం తెలిపింది. తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అత్యాధునిక సౌకర్యాల కోసం అదనంగా రూ.48 కోట్లు కేటాయించారు. టీటీడీ ఆధ్వర్యంలోని 31 విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సీసీ కెమెరాల ఏర్పాటుకు, ఎస్వీ జూనియర్, ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాలల్లో డేస్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇంజినీరింగ్ విభాగంలో 60 పోస్టుల భర్తీకి, శ్రీవారి పోటులో 18 సూపర్ వైజర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరాలని తీర్మానించారు. తిరుమలలోని రహదారులు, కూడళ్లకు వైష్ణవ పురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలలోని శ్రీవారి నామాలను పెట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తలకోనలోని సిద్ధేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.14.10 కోట్లు మంజూరు చేశారు. ఈ నిర్ణయాలన్నీ భక్తులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, టీటీడీని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడతాయని ఛైర్మన్ బీఆర్ నాయుడు వివరించారు.

## దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం

జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర – రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు. ఈ పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100% నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని ఆరోపించారు. బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బీజేపీపై ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

హైదరాబాద్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు.

## పంచాయతీ నిధులు, ఇందిరమ్మ ఇండ్లు మీ అబ్బ సొత్తు కావు...

మొదటి పేజి తరువాయి



గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని, అవి రాజ్యాంగ బద్ధమైన హక్కులని స్పష్టం చేశారు.సభను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ గ్రామాల్లో భయాందోళన వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఒక ఎమ్మెల్యే బహిరంగంగా ‘నన్ను ఓడిస్తే చంపేస్తా’ అనే స్థాయిలో మాట్లాడటం ప్రజాస్వామ్యానికి మచ్చ అని మండిపడ్డారు. అలాంటి మాటల వల్ల గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అరాచకాలకు దిగుతున్నారని, సర్పంచులు ఎవరూ ఈ బెదిరింపులకు భయపడవద్దని ఆయన పిలుపు నిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం, పంచాయతీ నిధులు విడుదల చేయడం ఎమ్మెల్యేల దయాదాక్షిణ్యాలు కాదని, అవి వారి వ్యక్తిగత సొత్తులు కూడా కాదని స్పష్టంగా చెప్పారు. రేవంత్ రెడ్డి గానీ, కాంగ్రెస్ నేతలు గానీ తమ భూములు అమ్మి గ్రామాలకు నిధులు ఇవ్వడం లేదని, ప్రజల సొమ్ముకు వారు కేవలం ధర్మకర్తలు మాత్రమేనని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులపై కాంగ్రెస్ నేతలు పెత్తనం చెలాయించాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన నిధుల్లో ఎక్కువ భాగం నేరుగా గ్రామ పంచాయతీలకే చేరాలని, ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సర్పంచులకు ఏం ఇస్తుందనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. నిధుల కోసం ప్రపంచ బ్యాంకుకు ఉత్తరాలు రాస్తున్న ప్రభుత్వానికి గ్రామాల అభివృద్ధిపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కేటీఆర్ గుర్తుచేశారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు, ట్యాంకర్లు, నర్సరీలు, వైకుంఠ ధామాలు వచ్చాయని, జాతీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించాయని తెలిపారు. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అనాథలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్లకు డీజిల్ కూడా వేయలేని పరిస్థితి నెలకొందని, రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడి అవస్థలు పడుతున్నారని అన్నారు. రైతుల కష్టాలు కనిపించకుండా చేయడానికి ‘యూరియా యాప్’ పేరుతో ప్రభుత్వం డ్రామా ఆడుతోందని విమర్శించారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా అని ప్రశ్నించారు. సర్పంచ్ ఎన్నికల కోసం ముఖ్యమంత్రి స్వయంగా జిల్లాలు తిరిగి ప్రచారం చేయడం చరిత్రలో ఎప్పుడూ లేదని కేటీఆర్ అన్నారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఎవరూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్లపై తిరగలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రెండేళ్లే కొనసాగుతుందని, మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచులు ఐదేళ్ల కాలానికి గెలిచారని, మిగిలిన కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి పనులు చేసుకుంటారని భరోసా ఇచ్చారు. ఖానాపూర్, షాద్‌నగర్ గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగురడం ఖాయమని చెప్పారు.సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. జిల్లాకొక ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులకు శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు లొంగకుండా, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల కోసం ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఏపీ ఆల్ టైమ్ రికార్డు...

## ఇది చారిత్రాత్మకం: మంత్రి నాదెండ్ల

మొదటి పేజి తరువాయి



రైతుల నుంచి ఏకంగా 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. దీని విలువ సుమారు రూ.5,938.20 కోట్లు ఉంటుందని, రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధర అందించడంలో ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే అత్యధిక భాగం చెల్లింపులు పూర్తి చేశామన్నారు. ఇప్పటివరకు 3,79,538 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.5,682.77 కోట్లు జమ చేసినట్టు వివరించారు. మిగిలి ఉన్న రూ.255.43 కోట్ల బకాయిలను కూడా తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెసింగ్‌లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తోందని తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని నాదెండ్ల మనోహర్ అన్నారు. సేకరణ కేంద్రాల్లో అవసరమైన గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లను సమృద్ధిగా అందుబాటులో ఉంచామన్నారు. రైతులు తమ ధాన్యం విక్రయించే క్రమంలో ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే తక్షణమే స్పందించేందుకు విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. 1967 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని, ప్రభుత్వ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం ఉన్నట్లయితే, 24 గంటల్లోనే మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సౌకర్యార్థం 3,500 ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను ఆశ్రయించి, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకుని నష్టపోవద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి, సరైన ప్రతిఫలం పొందాలని సూచించారు.

## ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రమాదం

మొదటి పేజి తరువాయి

భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 13కు చేరింది. మరో 35 మంది గాయపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై స్పందించిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎక్స్?గ్రేషియా ప్రకటించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మధురలో బల్దేవ్ పోలీస్ స్టేషన్? ప్రాంతంలో మైలురాయి నంబర్ 127 సమీపంలో జరిగింది. మంగళవారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు పొగమంచు కారణంగా ఏడు బస్సులు, మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి కార్లు, బస్సులు దగ్ధమయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 11యంత్రాలతో మంటలను అదుపు చేశాయి. ఈ ప్రమాదంతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 13మంది మరణించినట్లు అధికారులు పేర్కొన్నారు. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు.

### ఎక్స్?గ్రేషియా ప్రకటించిన సీఎం యోగి

ఈ రోడ్డు ప్రమాదంపై ఉత్తర్?ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

### పొగమంచు కారణంగానే ప్రమాదం : మధుర ఎస్?పీ

దట్టమైన పొగమంచు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని మధుర ఎస్?పీ శ్లోక్ కుమార్ తెలిపారు. అయోధ్య నుంచి ఢిల్లీ వెళ్తున్న బస్సులు ఢీకొన్నాయని ఆ తర్వాతే మంటలు చెలరేగాయని తెలిపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు, అగ్నిమాపక దళం ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయని తెలిపారు. వెంటనే 20 అంబులెన్స్‌లు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నాయని చెప్పారు. ప్రస్తుతం సహాయక చర్యలు పూర్తయ్యాయని చెప్పారు. ఇప్పటివరకు నలుగురు మరణించారని, క్షతగాత్రుల్లో ఎవరికీ తీవ్ర



గాయాలు కాలేదని తెలిపారు. కాలిపోయిన వాహనాలను సంఘటన స్థలం నుంచి తొలగించినట్లు చెప్పారు. సురక్షితంగా ఉన్న ప్రయాణికులను ప్రభుత్వ బస్సుల్లో ఇంటికి పంపించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ చంద్రప్రకాశ్ సింగ్ తెలిపారు. బస్సులు ఢీకొనగానే పెద్ద శబ్దంతో మంటలు చెలరేగాయని ప్రత్యక్షులు చెబుతున్నారు. బస్సులో ఉన్న ప్రయాణికులు కేకలు వేస్తూ, ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రజలు కిటికీల నుంచి దూకారని తెలిపారు.

## పేరు మార్చే సాకుతో పథకాన్ని రద్దు చేయొచ్చు- ‘వీబీ జీ రామ్ జీ’ బిల్లుపై ప్రియాంక గాంధీ

మొదటి పేజి తరువాయి

ఈ బిల్లును కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్?సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వ చర్యను విపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని డిమాండ్ చేశారు. లోక్?సభ నుంచి వాకౌట్? చేసి పార్లమెంట్ ప్రాంగణంలో విపక్షాలు నిరసనలు వ్యక్తం చేశాయి. మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అభ్యంతరం తెలిపారు. నూతన బిల్లు ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తుందని వ్యాఖ్యానించారు. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ‘ప్రభుత్వం పేర్లు మార్చడంలో నిమగ్నమై ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఇది అనవసరమైన ఖర్చుకు దారితీస్తుంది. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టారు. ఆయన జాతిపిత. ఇప్పుడు పేరును మార్చడం లేదా దానిని తొలగించడం ఆయనను అగౌరవపరచడమే అవుతంది. ఎంజీనరేగాను ఆమోదించేటప్పుడు ఒక్క జాతీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించలేదు. ఇది అందరి సమ్మతితో రూపొందించింది. అలాగే ఉపాధిని 100 నుంచి 125 రోజులకు పెంచుతామని ప్రతిపాదన కూడా తప్పుదారి పట్టించేది. పైకి చూస్తే వారు పనిదినాలను పెంచుతున్నట్లు కనిపిస్తోంది. కానీ జాగ్రత్తగా గమనిస్తే ఈ పథకం ముగిసిపోవచ్చు’ అని ప్రియాంక గాంధీ ఆరోపించారు.




### రాష్ట్రాలపై ఆర్థిక భారం : ప్రియాంక గాంధీ

ఈ పథకం నిధులను కేంద్రం అందించే వాటాను చాలా రాష్ట్రాలకు 60 శాతాన్ని తగ్గించాలని ప్రియాంక గాంధీ ఎత్తిచూపారు. గతంలో, 90 శాతం ఆర్థిక బాధ్యత కేంద్రంపైనే ఉండేది. ఇప్పుడు పథకాన్ని కొనసాగించాలని కోరుకుటుంది. కానీ భారాన్ని రాష్ట్రాలపైకి మారుస్తోంది. పేద రాష్ట్రాలు దీనిని భరించలేవు. చివరికి ఈ పథకం కూలిపోతుంది. గతంలో గ్రామ పంచాయితీలు ఈ పథకం కింద పని చేయించేవని, కొత్త బిల్లుతో ఆ హక్కులను దూరం చేస్తుంది. ఎవరి ఇష్టానుసారంగానో బిల్లులను ఆమోదించుకుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలి. మహాత్మా గాంధీ మా కుటుంబానికి చెందిన వ్యక్తి కాదు కానీ, మా కుటుంబసభ్యుడితో సమానం. గాంధీజీని యావత్ దేశం అలాగే భావిస్తోంది’ అని ప్రియాంక గాంధీ తెలిపారు.

### పేరు మార్చడం గాంధీ ఆదర్శాలను విస్మరించినట్లే : శశి థరూర్

మరోవైపు ఈ బిల్లును కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్? కూడా వ్యతిరేకించారు. ఈ పథకానికి గాంధీ పేరును తొలగించడం అనైతికమని పేర్కొన్నారు. అంతేగాక, రాముడి పేరును అపవిత్రం చేయొద్దంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఎంజీనరేగా పేరు మార్చి, కేంద్రం కొత్తగా జీ రామ్ జీ బిల్లు తీసుకురావడంపై జరుగుతున్న వివాదం దురదృష్టకరమని అన్నారు. గ్రామ స్వరాజ్ సిద్ధాంతాలు, రామరాజ్య ఆదర్శాలు ఎన్నటికీ ఒకదానితో ఒకటి పోటీపడేవి కాదని పేర్కొన్నారు. గాంధీజీ దృక్పథానికి అవి రెండు మూల స్తంభాల్లాంటివని తెలిపారు. ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే అవుతుందని ఆరోపించారు. ఆయన వారసత్వాన్ని అగౌరపర్చే ప్రయత్నం చేయొద్దని శశి థరూర్? తెలిపారు.

## 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి

మొదటి పేజి తరువాయి

4 లక్షల మందికి మెరుగైన విద్య అందుతుంది : తెలంగాణలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈ భేటీలో తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో 105 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ స్కూల్స్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నిర్మలా సీతారామన్‌కు రేవంత్ తెలిపారు. ఈ స్కూల్స్ నిర్మాణం, ఇతర విద్యా సంస్థల ఏర్పాటుకు 30 వేల కోట్ల రూపాయల వ్యయమవుతుందని వివరించారు. ఈ స్కూల్స్ కోసం తీసుకునే రుణాలను ఎస్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రేవంత్ రెడ్డి

సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ : తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన రేవంత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. హైదరాబాద్?కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించినట్లు కేంద్ర మంత్రికి తెలిపారు. వెంటనే తరగతులు ప్రారంభించడానికి ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని తెలిపారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర



మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆయా కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. సానకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రాజెక్టు డీపీఆర్ పంపాలని రేవంత్‌కు చెప్పారు. డీపీఆర్?ను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ప్రదాన్ చెప్పినట్టు ఆయనతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి వివరించారు. సీఎం దూరదృష్టిని అభినందిచిన సోనియా గాంధీ : కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని రేవంత్ రెడ్డి కలిశారు. పార్లమెంటుకు వచ్చే ముందు సోనియాతో భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సోనియాకు అందించిన సీఎం రెండేళ్లుగా అమలవుతున్న పథకాలు, పనులను వివరించారు. సీఎం దూరదృష్టిని సోనియా అభినందించారని సీఎంవో తెలిపింది.

అక్షర విజేత
బుధవారం-17-డిసెంబర్-2025

# మురుగు నీటి పైప్ లైన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజక వర్గం మోండా డివిజన్ లో 70 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సీవరేజ్ పైప్ లైన్ పనుల ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. మోండా డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా మురుగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజా అవస్థలను గుర్తించిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారాని వెల్లడించారు. సమస్య పరిష్కారంతో స్థానికులకు మురుగు నీటి తిప్పలు తప్పుతాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యను స్థానికుల సాయంతో తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యను స్థానికులతో సమస్య తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కంటోన్మెంట్ గ్రేటర్ లో విలీనం చేసే ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులను తీసుకుని వచ్చి అభివృద్ధి చేయచ్చని ధీమా వ్యక్తం చేశారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుని కంటోన్మెంట్ ను జీహెచ్ఎంసీ లో విలీనం చేయాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, అరవింద్ యాదవ్, వెంకట్రాజు, సంజీవని రవి, బాబూరావు, నర్సింగ్,శివ,మాలతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిపై దాడి దారుణం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఇటీవల గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బాలరాజు మరియు అతని కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నాయకులు విచక్షణారహితంగా దాడి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన అనంతరం తీవ్ర పోటీ నెలకొందని, ఈ క్రమంలో బాలరాజు స్వల్ప తేడాతో ఓడిపోయిన తర్వాత ఇంటి వద్ద ఉన్న ఆయన కుటుంబంపై ట్రాక్టర్‌తో దాడి చేయడం దారుణమని అన్నారు. ఈ ఘటనపై తాను కామారెడ్డి ఎస్పీకి ఫోన్ చేసినప్పటికీ బాధ్యులపై కేసులు నమోదు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోలీసులకు జీతాలు ఇచ్చేది ప్రజల సొమ్మేనని, కాంగ్రెస్ నాయకులు కాదని గుర్తుంచుకోవాలని కేటీఆర్ హెచ్చరించారు. పోలీసుల తీరు మారకపోతే ఉద్యమిస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తవచ్చని అన్నారు. దాడిలో గాయపడిన భారతి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, ఆమెకు మూడు సర్జరీలు అవసరమని వైద్యులు సూచించారని తెలిపారు. ఈ ఘటనపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలరాజు కుటుంబం వైద్య ఖర్చులను బీఆర్ఎస్ భరిస్తుందని వెల్లడించారు. ఇటీవల బీఆర్ఎస్ నాయకులపై దాడులు పెరిగాయని, తుది విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎవ్వరూ ఆవేశాలకు లోనుకావద్దని కేటీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పి ఎం శ్రీ మోడల్ పాఠశాల విద్యార్థికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు,విద్యార్థులు

### క్రీడాకారుడు గుర్రం విగ్నేష్ కు రూ.11,116 వేల ఆర్థిక సాయం



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన ఇంటర్ సెకండియర్ బైపీసి విద్యార్థి గుర్రం విగ్నేష్ గత నెలలో పీఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన క్రీడల్లో కబడ్డీ ఆటలో గాయపడగా అతనికి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అండగా నిలిచారు. మంగళవారం విద్యార్థి ఇంటికి వెళ్లి రూ.11,116 వేల ఆర్థిక సాయం అందజేశారు.విద్యార్థి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీ.ఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి, పి టి మమత, టి.రజిత,డాక్టర్ కె శ్రీ సుధ,ఎస్ శంకర్,సిహెచ్ మహేష్,బి.రమేష్, జె వేణు,ఎండీ మసూద్ పాషా,విద్యార్థుల హెడ్ బాయ్ జస్వంత్, హెడ్ గర్ల్ సింధూజ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని సి ఎస్ ఐ కాలనీ 22 వార్డుకు చెందిన మడికొండ రత్నాకర్(పంచాయితీకార్యదర్శి) తల్లి గారైన బి.,శే.,మడికొండ పుష్ప అనారోగ్యంతో సోమవారం దినమున మరణించగా మంగళ వారం రోజు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, మడికొండ సుధాకర్, బొచ్చు కరుణాకర్, బొచ్చు జెమిని, మడికొండ చెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ9 రజినీకాంత్ తండ్రి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**అక్షర విజేత ఖమ్మం :** టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ వెల్లంకొండ రజినీకాంత్ తండ్రి సాంబశివరావు మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడికి ప్రార్థిస్తూ..ఈ విషాద సమయంలో రజినీకాంత్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనం

### ఎమ్మెల్యే రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచులు



**అక్షర విజేత:** హనుమకొండ/పరకాల : రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ప్రజల విశ్వాసంతో భారీ మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులు, వార్డు సభ్యులు హనుమకొండ భవాని నగర్ లోని క్యాంపు కార్యాలయం నందు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ప్రజల సహకారంతో పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని కలిసిన వారిలో...

1)పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ మహేందర్ %ు% వార్డు సభ్యులు

2) పరకాల మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ దుగ్యాల రాజేశ్వరరావు

3)గీసుగొండ మండలం ఏలుకుర్తి (హ) గ్రామ సర్పంచ్ జన్ను దివ్యభారతి మరియు వార్డు సభ్యులు

4)ఊకల్ (హ ) గ్రామ సర్పంచ్ శ్రీ కక్కెర్ల సుభాష్ మరియు వార్డ్ సభ్యులు

5) గంగాదేవి పల్లి గ్రామ సర్పంచ్ కుసం స్వప్న రమేష్

6) మరియాపురం గ్రామ సర్పంచ్ అర్పిత తిరుమల్ రెడ్డి మరియు వార్డు సభ్యులు

7) పరకాల మండలం అలియాబాద్ గ్రామ ఉపసర్పంచ్ అల్లే దీపంజలి దేవేందర్ , వార్డు సభ్యులు

8) సంగెం మండలం బిక్కోజి నాయక్ తండా గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మణ్ నాయక్

9) రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ పులి రమేష్ మరియు వార్డు మెంబర్లు

10) గవిచర్ల గ్రామ సర్పంచ్ బాషిపాక సదయ్య మరియు వార్డు మెంబర్లు

11) గాంధీనగర్ గ్రామ సర్పంచ్ కోడూరి శ్రీనివాస్

12) గుంటూరు పల్లి గ్రామ సర్పంచ్ కందిమల్ల టీవీ శ్రీకాంత్

13) కాపుల కనపర్తి గ్రామ సర్పంచ్ సదిరం చంద్రమౌళి

14) నర్సానగర్ గ్రామ సర్పంచ్ రొట్టె శ్రీలత

15) సోమలతండ గ్రామ సర్పంచ్ బానోతు సంధ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాలువొడ్డు మున్నేరుపై చెప్టా రోడ్డును తొందరగా పూర్తి చేయాలి

### సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్.



**అక్షర విజేత ఖమ్మం:-** కాలువొడ్డు మున్నేరు పై చెప్ట రోడ్డును తొందరగా పూర్తి చేయాలి అని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ సమావేశం యర్రా.గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరానికి అత్యంత ప్రధానమైన రహదారి కాలువొడ్డు మున్నేరు పై ఉన్న బ్రిడ్జి అక్కడ పాత బ్రిడ్జి పక్కన నూతన బ్రిడ్జి తీగల వంతెనని నిర్మాణాన్ని చేపట్టడం వలన పాత బ్రిడ్జి పై రాకపోకలను బంద్ చేయడం జరిగింది. దీనివలన ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు చాలా ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. వాళ్లు ఖమ్మం రావాలంటే కరుణగిరి బ్రిడ్జి నుంచి చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది కావున కాలవొడ్డు మున్నేరుపై చెప్ట రోడ్డును తొందరగా పూర్తి చేస్తే వాహనదారులకు ఇబ్బంది ఉండదు. కాబట్టి వెంటనే చెప్ట రోడ్డును తొందరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి తేవాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య,షేక్ సైదులు, షేక్ హిమామ్, యర్రా రంజిత్,యర్రా. మల్లికార్జున్, సిపిఎం 3 టౌన్ నాయకులు షేక్ బాబు,పోతురాజు జార్జి, సారంగి పాపారావు, గబ్బేటి పుల్లయ్య, పాశం సత్యనారాయణ, కొట్టే అలివేలు, షేక్ అమీనా, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి ని కలిసిన ఖమ్మం జిల్లా దూప దీప నైవేద్యం అర్చక సంఘం





**అక్షర విజేత ఖమ్మం :** నేడు మధిర పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమం లో ఖమ్మం జిల్లా దూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ ఆధ్వర్యంలో డి డి యన్ అర్చకుల బృందం భట్టి విక్రమార్క ని కలసి వినతిపత్రం అందజేశారు తెలంగాణ వ్యాప్తంగా సుమారు 7వేల మంది దూప దీప నైవేద్యం అర్చకులకు ఉద్యోగ భద్రత కలిపించేలా చట్ట సవరణ చేయాలి అని వినతిపత్రంలో కోరారు గత నాలుగు నెలలుగా వేతనాలు లేకఇబ్బందులకు గురి అవుతున్న సుమారు 2626 మంది అర్చకులకు వెంటనే వేతనాలు విడుదల అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవజ్ఝల ప్రసాద్ శర్మ జిల్లా ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు వివిధ మండలాల అధ్యక్షులు కె ర్ కె శాస్త్రీ. బి రవికుమార్ శర్మ కె రాకేష్ శర్మ మండల కార్యదర్శులు ఎస్ ఉదయ్ శర్మ బి ఉమేష్ శర్మ అర్చకులు కె.నరసింహామూర్తి కె చంద్రశేఖర్ శర్మ డి నవీన్ సంగమేశ్వర ప్రసాద్ శర్మ వేదుల సురేష్ శర్మ పంచముఖ చారి ఎస్ రంఘనాధ్ మురళి కృష్ణ సాంబశివారావు ఎమ్ శ్రీనివాసరావు మురళీకృష్ణ తదితర అర్చకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన దేవుని ఎర్రవల్లి వార్డ్ కమిటీ ఎన్నిక

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
### తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ దేవుని ఎర్రవల్లి వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కావలి రాందాస్ , ఉపాధ్యక్షుడు హరిజన్ శివయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డిత సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అందరూ కష్టపడి పని చేయాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎంపీటీసీ , జడ్పీటీసీ,చేవెళ్ల మున్సిపాలిటీ దక్కించుకోవాలన్నారు. చింపుల సత్యనారాయణ రెడ్డి సమక్షంలో దేవుని ఎర్రవల్లి గ్రామం నుండి బీఆర్ఎస్, బీజేపీ నుండి కాంగ్రెస్ లో పత్తి రఘు, హరిజన్ మల్లేష్,హరిజన్ రాములు ,వాకిలి శ్రీనివాస్, రఘువేంద్ర రెడ్డి,హరిజన్ శ్రీనివాస్,పార్టీలో చేరారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి రాందాస్ , ఉపాధ్యక్షుడు హరిజన్ శివయ్య , కార్యదర్శి రాజేంద్రనగర్ రెడ్డి, బీసీ. సెల్: బస సత్యనారాయణ, కోశాధికారి : చాకలి రాములు, మైనార్టీ అధ్యక్షుడు: ఎండీ. ఆజాద్, ఎస్సీ సెల్: మల్లేష్, ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మానసగాని మాణిక్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, మాణిక్యం, బక్కయ్య, సత్యనారాయణ, మానసిక సుధాకర్ రెడ్డి, పురుషోత్తం, చాకలి శ్రీను, మల్లేష్, ఐలయ్య, ప్రభు, గోవర్ధన్, దుర్గ, సత్యం, మల్లారెడ్డి, మల్లేష్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద బీఎన్ఎస్ 163 సెక్షన్ అమలు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షర విజేత మెదక్ :** గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలింగ్ జరిగే మండలాలు, గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్) 163 సెక్షన్ను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ %- % రిసెప్షన్ సెంటర్ను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో మూడో విడతలో 161 సర్పంచ్ స్థానాలు, 1,220 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విధులు నిర్వహించేందుకు నియమితులైన అధికారులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బ్యాలెట్ బాక్సులతో క్రమశిక్షణతో బయలుదేరారని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు, పోలింగ్ సామగ్రి అన్నీ సిద్ధంగా ఉంచామని చెప్పారు. మొదటి, రెండో విడత పోలింగ్‌లో మెదక్ జిల్లాలో 89 శాతం ఓటింగ్ నమోదై రాష్ట్రంలో ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు. మూడో విడతలో కూడా పెద్ద ఎత్తున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు అందజేసిన పోలింగ్ సామాగ్రిని చెక్‌లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని, ఏదైనా సామాగ్రి లోటు ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చి అందజేస్తామని తెలిపారు. పోలింగ్ స్టేషన్లకు వెళ్లిన తరువాత ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన ప్రతి వస్తువును తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. మూడో విడత ఎన్నికలు జరిగే మండలాలు, గ్రామ పంచాయతీల్లో బీఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని, సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని ఆదేశించారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని తెలిపారు. పోలింగ్ ముందు, పోలింగ్ సమయంలో ఎన్నికల యంత్రాంగం పటిష్ఠ పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 18వ తేదీ ఉదయం 10 గంటల వరకు బీఎన్ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**అక్షర విజేత గరిడేపల్లి :** నేడు జరుగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గరిడేపల్లి మండలంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను ఆయన పరిశీలించి, ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు, అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సామగ్రి పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని, బ్యాలెట్ బాక్సులను పోలీస్ భద్రతతో తరలించాలని సూచించారు. అలాగే లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతర వీడియోగ్రఫీ చేయాలని ఆదేశించారు. ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచాలు కాల్చడం వంటి చర్యలకు దూరంగా ఉండి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. పోలింగ్ శాతం పెరిగేలా ప్రతి ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవంత్, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తసంవత్సరంలోఖమ్మందేవరపల్లి జాతీయ రహదారిఅందుబాటులోకి తీసుకొని రావాలి






### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### జనవరి నాటికి ధంసలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

### ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్ఓబీ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ధంసలాపురం వద్ద ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రైల్వే ఓవర్ బ్రిడ్జి, ఖమ్మంకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు. నమూనా మ్యాప్ లను చూసి ఏజెన్సీలకు సూచనలు చేశారు. నిర్మాణ దశలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసురావాలని, పనులను వేగవంతం చేసి జనవరి కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరుపై బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. ఖమ్మం ప్రజలకు, ప్రక్క రాష్ట్రం వారికి ఈ జాతీయ రహదారి ఉపయోగపడుతుందని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి, కాంక్రిట్ వాల్ జనవరి నాటికి పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో సేఫ్టీ నియమాలు పాటించాలని కలెక్టర్ అన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని తెలిపారు. నూతన సంవత్సరంలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ సర్వీస్ రోడ్లు, మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని, జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నేషనల్ హైవే పిడి దివ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్



పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం ఖమ్మం.




**అక్షర విజేత ఖమ్మం:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కారేపల్లిలో పోలింగ్ కేంద్రంలో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# తుర్కపల్లి బంధం బావి హిందూ స్మశానవాటికను కాపాడాలి

### కమిటీ సభ్యుల ధర్నా

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి బంధం బావి హిందూ స్మశానవాటికను కాపాడాలని డిమాండ్ చేస్తూ స్మశానవాటిక కమిటీ సభ్యులు ధర్నా నిర్వహించారు. తుర్కపల్లి బొల్లారం డివిజన్ 190 బీఆర్ఎస్ నాయకుడు మహేష్ చెలిమెల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో, స్మశానవాటిక భూమి అక్రమ కబ్జాలకు గురవుతుండటంతో పాటు మౌలిక వసతుల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో సుమారు 2 ఎకరాలు 38 గుంటలుగా ఉన్న స్మశానవాటిక భూమి అక్రమ కబ్జాల కారణంగా ప్రస్తుతం కేవలం ఒక ఎకరానికి పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తుర్కపల్లి, బంధం బావి, పెన్షన్‌పుర, బుడగం జంగాల ప్రాంతాల ప్రజలు వేల సంఖ్యలో ఈ స్మశానవాటికపై ఆధారపడుతున్నారని, పవిత్రమైన ఈ స్థలం ఇలా కబ్జాలకు గురవడం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు. అంత్యక్రియల నిర్వహణకు అవసరమైన తాగునీరు, స్నానాల గదులు, విశ్రాంతి స్థలాలు, విద్యుత్ లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. స్మశానవాటిక చుట్టూ స్పష్టమైన హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అక్రమ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి మిగిలిన స్మశానవాటిక భూమిని



కాపాడడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సూర్య కుమార్, కొలపురం నర్సింగ్ రావు, చంద్ర కుమార్, భాస్కర్, బాలయ్య, బలరాం, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధంపోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి





### ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్

### డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్

**అక్షర విజేత బిచ్కుంద :** 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా రేపు బుధవారం 17వ తేదీన నిర్వహించే మూడవ విడత ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు ఎన్నికల సామాగ్రి బస్సుల ద్వారా తరలించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని, ఏమైన సమస్యలు ఎదురైతే తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. బాన్సువాడ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బిచ్కుంద మండలం, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఇచ్చిన పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో చూసుకోవాలని, ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని సరిచూసుకోవాలి, పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, ఎంపీడీవో గోపాలకృష్ణ, తాహసిల్దార్ వేణుగోపాల్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న టీఎన్జీవోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక

### ఎర్రమళ్ళ శ్రీనివాసరావు టీఎన్జీవో




**అక్షర విజేత ఖమ్మం:-** ఏసుక్రీస్తు వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు టిఎన్ జి ఓస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించాలని యూనియన్ నిర్ణయించింది. ఇందులో భాగంగా వీడివోస్ కాలనీలో ఉన్న టీఎన్జీవోస్ భవన్ (జిల్లా కార్యాలయం) లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేయడంతో పాటు క్రిస్మస్ ట్రీని ఆవిష్కరించడం, క్రిస్మస్ పర్వదిన ప్రాధాన్యతను చర్చి ఫాదర్ వివరించడంతో పాటు ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమం నిర్వహిస్తారని వివరించారు. టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా, రాష్ట్ర, నగర కార్యవర్గంతో పాటు వివిధ యూనిట్ల కార్యవర్గం, ఫోరంల భాద్యులు, ఉద్యోగ మిత్రులందరు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

# ధర్మాపూర్ గ్రామ సర్పంచ్ బోడ అనిల్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ సర్పంచ్ బోడ అనిల్ కు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ధర్మాపూర్ గ్రామ సర్పంచ్ గా రెండోసారి ఎన్నికైన బోడ అనిల్ కు మంగలి రాజు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంగలి రాజు మాట్లాడుతూ, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు.

# ప్రపంచతెలుగుకవులమహాసభలక

### పంజాల ఐలయ్య కు ఆహ్వానం



**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:-** ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన కవి రచయిత విశ్రాంతి ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు ఆహ్వానం అందించారు. మాతృభాష ప్రయోజనాలను ప్రాముఖ్యతను వివరిస్తూ తెలుగు సాహిత్య సాంస్కృతిక కళాభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 27 28 తేదీల్లో విజయవాడలో మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ప్రపంచ తెలుగు కవుల సంఘం అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ లేఖనందించారు ఈ మహాసభల్లో ఆయన తెలుగు భాష పై కవిత గానం చేయనున్నారు.

# ఎలికట్ట భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి



**అక్షర విజేత షాద్నగర్ :** అమర్నాథ్ రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో వెలిసిన అంబా భవాని మాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి.. పులుసుమామిడి గ్రామస్తులు గ్రామ సర్పంచ్ ఎన్నికైన అమర్నాథ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి సన్మానించారు.షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, ఈ కార్యక్రమంలో డాబా రమేష్ గౌడ్ సత్యనారాయణ గౌడ్, కృష్ణారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పురుషోత్తం రెడ్డి జితేందర్ రెడ్డి అంజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# ఎస్ వి స్కూల్లో మాక్ పోలింగ్ నమూనా




**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలో జరుగుతున్న ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ భాగంలో మాక్ పోలింగ్ నమూనాను నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్,ఈవీఎం పై ఓటింగ్ విధానం, కౌంటింగ్ పై విధర్థులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమాములో ఎస్వి స్కూల్ ప్రిన్సిపాల్ నానాక్ సింగ్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ వారి నివాసంలో జరిగిన గ్రామంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచి సర్పంచ్ గా నియమితులైన చేవెళ్ల షాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుండాల అశోక్ ఉప సర్పంచ్ దండు రాహుల్ గుప్తా భీమ్ భరత్ నీ మర్యాద పూర్వకంగా కలిసినారు ఈ సందర్భంగా భీమ్ భరత్ వారిని శాలువాతో సత్కరించిన అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కొత్తగా పాలకవర్గం ఏర్పడ్డ తర్వాత సర్పంచ్ గా మీరు బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు మాధవ రెడ్డి, షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తర్ పాషాకాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బురాన్ పల్లి ఉప సర్పంచ్ ఎన్నికను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి

### డిపిఓ కు ఫిర్యాదు చేసిన బురాన్ పల్లి వార్డు సభ్యులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని బురాన్ పల్లి ఉపసర్పంచ్ ఎన్నిక గందరగోళంగా మారింది. బురాన్ పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నికలు జరిగాయి. అనంతరం బురాన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారి సిద్ధమయ్యారు. 8 మంది వార్డు సభ్యులలో నలుగురు ఉప సర్పంచ్ పదవికి పోటీపడ్డారు. దీనితో మరుసటి రోజు 15న ఉదయం 10 గంటలకు ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహిస్తామని, సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని ఎనిమిది మంది వార్డు మెంబర్లకు రిటర్నింగ్ అధికారి రాతపూర్వకంగా లేఖను అందజేశారు. రిటర్నింగ్ అధికారి రాతపూర్వకంగా లేఖను అందజేయడంతో వార్డు సభ్యులందరూ తమ తమ ఇంటికి వెళ్లిపోయారు. కొంత సమయం తర్వాత రిటర్నింగ్ అధికారి నలుగురు వార్డు సభ్యులు సర్పంచ్ తో కలిసి ఉపసర్పంచ్ నీ ఎన్నుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న నలుగురు వార్డు సభ్యులు గ్రామంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకొని బురాన్ పల్లి గ్రామానికి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సీఐ భీమ్ కుమార్ చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో చర్చించారు. కాగా సోమవారం బురాన్ పల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు రామస్వామి, మహేందర్, బుజ్జి భాయ్, ఇందిరమ్మ లు జిల్లా పంచాయతీ అధికారినికీ ఫిర్యాదు చేశారు. బురాన్ పల్లి గ్రామంలో ఉప సర్పంచ్ ఎన్నిక సక్రమంగా జరగలేదని, తిరిగి ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించాలని వారు కోరారు.

# జవహర్ నగర్ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలిసిన వజ్రేష్ యాదవ్

**అక్షర విజేత, కాప్రా జవహరనగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ సర్కిల్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనూ చౌదరిని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. జవహర్ నగర్ మీని భారత దేశంగా పిలువబడుతుందని ఇక్కడ సుమారు200 కాలనీల్లో విస్తరించిన జవహర్ నగర్ లో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివాసం ఉంటున్నారు. గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు.అయితే పాత ఇండ్ల స్థానంలో నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లేదా పాత ఇంటి స్థానంలో పక్కా ఇంటి నిర్మాణం చేపట్టడానికి కూడా అనుమతులు మంజూరు చేయాడం లేదు.గత ప్రభుత్వాలు ఇచ్చిన 58,59 జీవో ద్వారా వచ్చిన పట్టాలు ఇప్పుడు నూతనంగా ఇండ్లు పట్టుకోవడానికి అనుమతులు ఇవ్వక పోవడంతో ఏం చేయాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదే విధంగా





ఇంకా మిగిలిన ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో ఉండడంతో అక్కడ చేపట్టాల్సిన ఒపెన్ జిమ్,సమీకృత మార్కెట్ నిర్మాణం, క్రీడా ప్రాంగణం లాంటివి పెండింగ్‌లో ఉండడంతో పనులు జరగకపోవాడంతో ఖాళీ స్థలాలను కొందరు ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేయాలని చూస్తున్నారని కావునా దానికి సంబంధించిన పరిష్కారం తక్షణమే చూపి భూములు కాపాడాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ సర్పంచ్ పినేముల ప్రమీల చిన్నయ్య గౌడ్ కు శుభాకాంక్షలు



316 ఓట్ల మెజారిటీతో విజయం

శుభాకాంక్షలు తెలిపిన ధారూర్ మాజీ సర్పంచ్ చంద్రమౌళి దంపతులు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ధారూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని పీనెముల ప్రమీల చిన్నయ్య గౌడ్ అన్నారు. నాకు ఓటు వేసి గెలిపించిన ధారూర్ గ్రామ ప్రజలకు, నా శ్రేయోభిలాషులకు, కార్యకర్తలకు, నా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు అని ఆమె అన్నారు. 316 ఓట్ల మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలు అందరికీ సదా రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధిలో మీ భాగస్వామ్యం ఉండాలని ఆమె కోరారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయని ఆమె చెప్పారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు తొలి ప్రాధాన్యతగా తీసుకుని పనులు చేపట్టనున్నామని ఆమె స్పష్టం చేశారు. అంతకు ముందు సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన పినేముల ప్రమీల చిన్నయ్య గౌడ్ దంపతులను ధారూర్ మాజీ సర్పంచ్ చంద్రమౌళి దంపతులు శాలువా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెట్ల కొమ్మలకు విద్యుత్ తీగలు తకడం వల్ల మంటలు చెలరేగుతున్నాయి



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామంలోని పలుచోట్ల ఇళ్లపై నుంచి వెళ్లుతున్న విద్యుత్ వైర్లు చెట్ల మధ్యగా వెళ్లడంతో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్న చెట్లు కాలక్రమేణా పెరిగి పెద్దవిగా మారడంతో వాటి కొమ్మలు నేరుగా కరెంట్ వైర్లను తాకుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో కరెంట్ సరఫరా వచ్చిన ప్రతీసారి షార్ట్ సర్క్యూట్లు జరుగుతున్నాయని, స్పార్క్‌లు పడుతూ అగ్ని ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి రోజుల్లో పలుమార్లు వైర్ల నుంచి మంటలు చెలరేగిన ఘటనలు చోటుచేసుకున్నాయని, అయితే అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదాలు తప్పాయని పేర్కొన్నారు. ఈ సమస్య వల్ల ఇళ్లకు, పశువులకు, చిన్నారులకు ప్రాణాపాయం పొంచి ఉందని గ్రామ ప్రజలు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు వాపోయారు. వెంటనే చెట్ల కొమ్మలను తొలగించి, ప్రమాదకరంగా ఉన్న కరెంట్ వైర్లను సురక్షితంగా మార్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోకపోతే గ్రామస్థులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గిర్నూర్ గ్రామ ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరుతున్నారు.

# పనిమనుషులే దొంగలు

31 లక్షల ఆభరణాలు స్వాధీనం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఉత్తర మండల పరిధిలోని కారా?నా, బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా ఇళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు 31 లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. ఇళ్లలో పనిచేసే పనిమనుషులే యజమానుల ఆభరణాలను దొంగలించినట్లు విచారణలో తేలిందని ఆమె తెలిపారు. మచ్చ బొల్లారం ప్రాంతానికి చెందిన సుజాత ఇంట్లో జరిగిన చోరీ కేసులో శ్రీధర్, సుజాతల ఫిర్యాదు మేరకు పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకున్నారని చెప్పారు. ఇళ్లలో పని మనుషులను నియమించుకునే ముందు వారి పూర్తి వివరాలు, గుర్తింపు సమాచారం తప్పనిసరిగా తెలుసుకోవాలని డీసీపీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కారా?నా సిఐ అనురాధ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహా పడి పూజా వేడుకలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మహా పడి పూజా వేడుకలు కన్నుల పండగలా నిర్వహించిన్నట్లు బీఆర్ఎస్ నేత టీఎన్ శ్రీనివాస్ తెలిపారు. మద్దెల యాదగిరి గురుస్వామి, వెంకటేష్ స్వామి ఆధ్వర్యంలో బాలం రాయి క్లాసిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహా పడి పూజా కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగ పాల్గొని అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వివరించారు. ఈ వేడుకల్లో సతీష్ స్వామి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్, మాజీ కోఆప్షన్ నర్సింహ ముదిరాజ్, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ దేవళ్లపల్లి శ్రీనివాస్ దేవరాజ్ పనస సంతోష్ విజయలక్ష్మి శివ యాదవ్, బిక్షపతి,ఇల్లేష్,కృష్ణ నగర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

స్పీకర్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

మైలార్ దేవరంపల్లి గ్రామ సర్పంచ్ కొమ్ముని అనంతయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మైలార్ దేవరంపల్లి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని నూతన సర్పంచ్ కొమ్ముని అనంతయ్య అన్నారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఆయన స్పనాష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల మైలార్ దేవరంపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కొమ్మని అనంతయ్య మీడియాతో మాట్లాడారు. నా గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. నన్ను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు నేను అందుబాటులో ఉంటానని చెప్పారు.

# జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి

సాధన సమితి నేతలు..






**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని జమ్మిగడ్డ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి జమ్మిగడ్డను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని సాధన సమితి నేతలు వినతిపెట్టారు. అనంతరం సాధన సమితి ప్రతినిధులు జీహెచ్‌ఎంసీ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్, మేయర్‌లకు వినతి పత్రం అందజేశారు. జమ్మిగడ్డ ప్రాంతం పలు డివిజన్లలో విభజించబడటం వల్ల అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. జమ్మిగడ్డలోని అన్ని కాలనీలను కలిపి ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైన గోగు శేషు

సన్మానించిన మంత్రి సీతక్క



**అక్షర విజేత ,వెంకటాపూర్ ( రామప్ప):-** వెంకటాపూర్... మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన గోగు శేషు రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక కాగా మంగళవారం రోజున ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క శేషు ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ములుగు జిల్లా పేరును నిలబెట్టేలా క్రీడాకారులు ప్రతిభ చూపాలన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పించేలా కృషి చేస్తామన్నారు. కాగా కరీంనగర్ జిల్లాలో ఈనెల 25 నుంచి 27 వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో శేషు పాల్గొననున్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కబడ్డీ చైర్మన్ పైడాకుల అశోక్ , అధ్యక్షుడు భూక్య రవీందర్, కార్యదర్శి పోలేపోక జనార్దన్ , ఉపాధ్యక్షుడు చింత కృష్ణ , జాయింట్ సెక్రెటరీ కట్టేకోళ్ల వెంకటేష్, అసోసియేషన్ బాధ్యుడు గోగు రాజయ్య, మద్దెల నవీన్ సీనియర్ క్రీడాకారులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పోలింగ్ కేంద్రాల పరిశీలన

సీసీఎస్, సీఐ అశోక్ కుమార్

**అక్షర విజేత,చిన్నంబావి :** మూడవ విడత గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో చిన్నంబావి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సీసీఎస్,సీఐ అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్, చిన్నమారూర్, వెల్లటూరు, అయ్యవారిపల్లి, కొప్పునూర్, చెల్లెపాడు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించారు.పోలింగ్ సమయంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా జరిగేలా పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉంటుందని సీఐ తెలిపారు.ఈ పరిశీలనలో సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి

చిన్నంబావి యం పీ డి ఓ సూర్ణ ఆదర్శ్ గౌడ్.



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలో రేపు జరగనున్న స్థానిక మూడవ దశ ఎన్నికలలో భాగంగా చిన్నంబావి యం పీ డి ఓ సూర్ణ ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు గాను గడ్డబాసపురం గ్రామపంచాయతీనీ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం కాగా మిగిలిన 16 గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు 47 అభ్యర్థులు,156వార్డు మెంబర్లకు గాను 17 స్థానాలు ఏకగ్రీవం చేసుకోగా 139స్థానాలకు 314వార్డు మెంబర్ అభ్యర్థులు పోటీ పడనున్నారు.కనుక ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు.రేపుఉదయం 7గంటల నుండి 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం తర్వాత ఫలితాలు వెల్లడిస్తారని అన్నారు.

# కుష్టి వ్యాధి గ్రస్తుల గుర్తింపుపై ములుగులో ఓరియంటేషన్ ట్రైనింగ్

డి.ఎం.హెచ్.ఓ. గోపాల్ రావు





**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిది:-** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో," కుష్టి వ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమముబి 2025 "పై ఒక రోజు ఓరియంటేషన్ ట్రైనింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, ములుగు జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చాలని, దీనికి ప్రతి ఒక్కరు ఐకమత్యంతో కలిసికట్టుగా పనిచేసి కుష్టు వ్యాధిని నిర్మూలించాలనే ఈ సంవత్సరం నినాదంతో పనిచేయాలని , కుష్టి వ్యాధి పై సమాజంలో ప్రజా ప్రతినిధులు , మహిళా సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని వివిధ పద్ధతుల ద్వారా ప్రచారాన్ని చేపట్టి ,ప్రజలను చైతన్యవంతులను కావించినప్పుడే ప్రజలకు కుష్టు వ్యాధిపై సమగ్రమైన అవగాహన ఏర్పడుతుందని, దానితో ప్రజలు తమంతట తామే ప్రారంభ దశలోనే వైద్య సలహాల కొరకు ముందుకు వస్తారని వివరించారు. కుష్టి వ్యాధి" మైకో బ్యాక్టీరియా లిప్రే అనే బ్యాక్టీరియా" సూక్ష్మ క్రిమి ద్వారా వచ్చే సాధారణ వ్యాధి, అని దీనివల్ల చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఏర్పడతాయని, దీనిని ఎం డి టి చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని ఈ మందులు అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లభ్యమవుతాయని, వంశపార్యం పరంగా గాను, శాపముబి పాపము వల్ల రాదని తెలిపారు .ప్రారంభ దశలోనే రిప్రెసి వ్యాధిని గుర్తించి చికిత్సను అందజేస్తే అంగవైకల్యాన్ని కూడా నివారించవచ్చునని వివరించారు. జిల్లా లెప్రసీ టీబి హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, జిల్లాలో 487 టీమ్లను ఏర్పాటు చేస్తున్నామని, వీరిపై 97 పర్యవేక్షకులు పర్యవేక్షిస్తారని, ఆరోగ్య సిబ్బంది టీమ్లతో, గ్రామాలలో ఉదయము 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సందర్శన కావిస్తారని, ప్రజలు చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే సిబ్బందికి తెలియజేయాలని, లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమము 2025 ఈనెల 18వ తారీకు నుండి 31 వ తారీకు వరకు అనగా 14 రోజులు జరుగుతుందని ,దీనికి ప్రజలందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం పై ఒకరోజు ఓరియంటేషన్ ట్రైనింగ్ను డిపి ఎం ఓ సంజీవరావు ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ ,డాక్టర్ శ్రీకాంత్, డెమో సంపత్, ఏ ఎం ఓ దుర్గారావు , ఎస్ ఓ స్వరూప రాణి, మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ,ఆరోగ్య కేంద్రం లెప్రసీ నోడల్ సూపర్వైజర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తల(మగ) పాల్గొన్నారు.

# పెండ్లిమడుగు గ్రామ సర్పంచ్ కి శుభాకాంక్షలు

బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని పెండ్లిమడుగు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బలపరిచిన పెండ్లిమడుగు సర్పంచ్ సంతోష బుచ్చయ్య లను మంగళవారం బిజెపి పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్నికైన పెండ్లిమడుగు సర్పంచ్ సంతోష బుచ్చయ్య లకు బిజెపి పార్టీ వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు, కామారెడ్డి గూడ ఉపసర్పంచ్ శివరాజ్ గౌడ్, వికారాబాద్ మండలం మాజీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పెండ్లిమడుగు మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, వార్డ్ మెంబర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతే.. ఏం నష్టపోతారో తెలుసా?



ఆరోగ్యకరమైన జీవితానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో కంటి నిండా నిద్రపోవడం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా మంచి శారీరక, మానసిక ఆరోగ్యానికి 7 నుంచి 9 గంటల నిద్ర చాలా అవసరం. కానీ నేటి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఎంత ప్రయత్నించినా సరిగ్గా నిద్రపోలేకపోతున్నామని.. ఆరోగ్యకరమైన జీవితానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో కంటి నిండా నిద్రపోవడం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా మంచి శారీరక, మానసిక ఆరోగ్యానికి 7 నుంచి 9 గంటల నిద్ర చాలా అవసరం. కానీ నేటి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఎంత ప్రయత్నించినా సరిగ్గా నిద్రపోలేకపోతున్నామని వీరు తరచూ చెబుతుంటారు. ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోతే ఎన్ని సమస్యలు తలెత్తుతాయో ఇక్కడ తెలుసుకుందాం..

### 6 గంటల కన్నా తక్కువ నిద్రపోతే జరిగేదిదే..

**మెదడు సరిగ్గా పనిచేయదు**

మీరు ప్రతిరోజూ తగినంత నిద్రపోకపోతే మీ మెదడు సరిగ్గా పనిచేయదు. మీరు ఏకాగ్రతను కోల్పోతారు. కాబట్టి మీరు రోజుకు కనీసం 8 గంటలు నిద్రపోవాలి.

**ముఖంపై ముడతలు**

నిద్ర లేకపోవడం వల్ల చర్మ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. దీని వలన చర్మంపై ముడతలు, నల్లటి వలయాలు కనిపిస్తాయి.

**హార్మోన్ల అసమతుల్యత**

నిద్ర లేకపోవడం ప్రధానంగా హార్మోన్ల వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీని ఫలితంగా ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ఆందోళన, చిరాకు, రక్తపోటు, ఆకలిని కూడా ప్రభావితం చేస్తుంది. రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల శరీర ఇన్సులిన్ సమతుల్యత దెబ్బతింటుంది. కాలక్రమేణా టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

**బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ**

నిద్ర లేకపోవడం రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. ఫలితంగా మీరు తరచుగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు.

**జ్ఞాపకశక్తి కోల్పోవడం**

తగినంత నిద్ర లేకపోతే, దాని ప్రభావాలు మెదడుపై కనిపిస్తాయి. ఇది జ్ఞాపకశక్తి కోల్పోవడానికి కూడా దారితీస్తుంది. అలాగే మంచి రాత్రి నిద్ర లేకపోతే, ఏకాగ్రత, నిర్ణయం తీసుకోవడంపై ప్రభావం చూపుతుంది.

**దీర్ఘకాలిక వ్యాధులు**

రోజుకు ఆరు గంటల కన్నా తక్కువ నిద్రపోవడం వల్ల గుండె సమస్యలు, స్ట్రోక్, ఊబకాయం, మధుమేహం, నిరాశ, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయి. ఇందులో ఇచ్చిన సమాచారం సాధారణ అవగాహన కోసం మాత్రమే. వాటిని మేము నిర్ధారించడం లేదు. ఇతర వివరాలకు నిపుణుడిని సంప్రదించడం మంచిది.

## బీబీసీకి ట్రంప్ షాక్.. 10 బిలియన్ డాలర్ల పరువు నష్టం దావా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ మధ్య వివాదం కొనసాగుతోంది. 2021 జనవరి 6వ తేదీన ఆయన చేసిన ప్రసంగాన్ని బీబీసీ ఛానల్ తప్పుడు అర్థం వచ్చేలా మార్చేసి ప్రసారం చేయడం వల్లే క్యాపిటల్ హిల్‌లో అల్లర్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీబీసీకి ట్రంప్ తాజాగా గట్టి షాకిచ్చారు. సంస్థపై పరువు నష్టం దావా వేశారు. 10 బిలియన్ డాలర్లు నష్టపరిహారం డిమాండ్ చేశారు. మియామిలోని ఫెడరల్ కోర్టులో ట్రంప్ దావా (%ుఎవతుఎఞ్అశీఅ ఒబఙ్%) వేశారు. వివరాల్లోకి వెళితే, 2020లో జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత 2021 జనవరి 6న వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై ఆయన మద్దతుదారులు దాడి చేశారు. ఆ సందర్భంగా ట్రంప్ దాదాపు గంటసేపు ప్రసంగించారు. దీనిపై బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీలో తన ప్రసంగాన్ని వక్రీకరించారని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఇక ఈ వివాదం నేపథ్యంలో ట్రంప్‌కు బీబీసీ క్షమాపణలు కూడా చెప్పింది. బీబీసీ చైర్మెన్ సమీర్ షా .. వైట్‌హౌజ్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తనతో పాటు సంస్థ క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తాము ప్రసారం చేసిన ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని మళ్లీ ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీబీసీ వెల్లడించింది. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరిస్తున్నామని బీబీసీ చెప్పింది.

## జలుబు, దగ్గుతో సమస్యా.. బాబా రాందేవ్ చెప్పిన ఈ చిట్కాలతో క్షణాల్లో చెక్ పెట్టండి!

దేశంలోని చాలా నగరాల్లో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతుంది. దీంతో గాలి నాణ్యత చాలా వరకు తగ్గిపోతుంది. దీని వలన జనాలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ సమస్యల నుంచి ఈజీగా ఉపశమనం పొందేందుకు యోగా గురువు బాబా రాందేవ్. కొన్ని నివారణ చట్కాలను సూచించారు. అవేంటో తెలుసుకుందాం పదండి. పతంజలి వ్యవస్థాపకుడు, యోగా గురువు బాబా రాందేవ్ తన ఆయుర్వేద మూలికతతో ఎన్నో ఆరోగ్య చిట్కాలను సూచిస్తుంటారు. వీటిని ఉపయోగించడం ద్వారా ఎంతో మంది ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకున్నారు. తాజగా అలాంటి కొన్ని చిట్కాల గురించి ఆయన ప్రస్తావించారు. ఇంట్లోనే ఈజీగా జలుబు, దగ్గ సమస్యలను ఎలా నివారించాలో వివరించారు. ముఖ్యంగా పిల్లలు దగ్గ, జలుబు కంటే శ్వాసకోశ సమస్యలతో ఎక్కువగా బాధపడుతున్నారు. యోగా గురువు ప్రకారం, ఎవరికైనా చిన్నప్పటి నుండి జలుబు ఉంటే, అది ఎల్లప్పుడూ కళ్ళు, ముక్కు, చెవులు, గొంతును ప్రభావితం చేస్తుంది. కాబట్టి దీర్ఘకాలిక జలుబు, దగ్గును తొలగించేందుకు బాబా రామ్‌దేవ్ చెప్పిన ఇంటి నివారణలను తెలుసుకుందాం.





### బాబా రాందేవ్ జలుబుకు నివారణను వెల్లడించారు .

స్వామి రాందేవ్ ప్రకారం, దీర్ఘకాలిక జలుబు, దగ్గ, బ్రోన్కైటిస్, సైనసిటిస్, వంటి అలెర్జీలను తగ్గించడంలో ఆయుర్వేద పద్ధతులు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయని చెప్పారు. ఈ చికిత్సలకు ఔషధ నూనెలను ఉపయోగిస్తారని ఆయన వివరించారు. కాకరసింఘి, లైకోరైస్, ఆవాలు, పసుపు, ఆవు నెయ్యి మిశ్రమాన్ని ఉపయోగించి నాస్య (నస్య)ను బాబా రాందేవ్ సిఫార్సు చేశారు. ఈ మిశ్రమానికి పతంజలి జ్యోతిష్మతి నూనెను జోడించడం వల్ల దాని రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయన్నారు. దీనిని మీరు ఒక ముక్కు రంధ్రం ద్వారా దానిని పీల్చుకుని, మరొక ముక్కు రంధ్రం ద్వారా పొగను వదలాలని బాబా రాందేవ్ వివరించారు. ఇది దీర్ఘకాలిక జలుబు, కఫం, బ్యాక్టీరియా, ఫంగస్‌లను కూడా తొలగిస్తుందని తెలిపారుఇదే కాకుండా పసుపు, అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయల పేస్ట్‌ను ఛాతీకి పూసుకోవడం ద్వారా కూడా ఈ సమస్యలను దూరం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రత్యామ్నాయంగా, మీరు సెలెరీ, పుదీనా, కర్పూరం, లవంగాలు, యూకలిప్టస్ నూనె మిశ్రమాన్ని కూడా పిల్లల ఛాతీకి పూయవచ్చని. ఈ పేస్ట్‌ను ఛాతీకి పూసిన తర్వాత, దానిని వెచ్చని గుడ్డతో కప్పి ఉంచాలన్నారు. అలాగే ఉరద్ పిండి (నల్ల శనగ పిండి) ఉపయోగించి జలును తగ్గించే మరో చిట్కాను కూడా ఆయన చెప్పారు.

### దగ్గ నివారణ చిట్కాలు.. వీటిని పాలలో కలిపి తినండి

బాబా రాందేవ్ ప్రకారం, పాలు దగ్గకు కారణమవుతాయి, అలాంటప్పుడు పసుపు, శిలాజిత్, ములేథి, అశ్వగంధ, ఎండు అల్లం ఒక్కొక్కటి వేడి చేసి, ఆపై దానిని త్రాగండి లేదా మీ పిల్లలకు ఇవ్వండి చేయండి. దగ్గ పెరిగిన కాలంలో, నెయ్యి, నూనె, పప్పులు, బియ్యం, రోటీని మీ పిల్లలకు ఇవ్వకండి. బదులుగా, శనగలు, ఖర్జూరాలు, ఉడికించిన ఆహారాన్ని తినిపించండి. మీకు ఆకలిగా అనిపిస్తే, శీతాకాలంలో మిల్లెట్, శనగ రోటీలను తినండి. చ్యవన్‌ప్రాష్‌ను పాలలో పూసి తినడం వల్ల ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి.

### ముక్కును శుభ్రం చేయడం

బాబా రాందేవ్ ముక్కును సహజంగా శుభ్రం చేసుకోవడానికి జల్ నేతి, సూత్ర నేతిని సిఫార్సు చేస్తారు. జల్ నేతి అంటే ఒక కుండ నుండి నీటిని ఒక ముక్కు రంధ్రంలోకి పోసి, మరొక ముక్కు రంధ్రం నుండి బయటకు పంపడం. అదే సమయంలో సూత్ర నేతి అంటే ముక్కు రంధ్రం ద్వారా తీగను చొప్పించి నోటి ద్వారా బయటకు లాగడం. ఇది ముక్కును శుభ్రపరచడానికి ఎంతగానో సహాయపడుతుంది.

## నిమ్మ కాయలు త్వరగా ఎండిపోతున్నాయా? ఇలా చేస్తే ఎక్కువ రోజులు జ్యూసీగా ఉంటాయ్



చాలా మంది మార్కెట్లో ఒకటి లేదా రెండు నిమ్మకాయలను కొనడానికి బదులుగా వాటిని పెద్ద మొత్తంలో తీసుకుంటూ ఉంటారు. కానీ మార్కెట్లో కొన్న నిమ్మకాయలు రెండు రోజుల్లోనే ఎండిపోతుంటాయి. నిమ్మ పండ్లు గోధుమ రంగులోకి మారిపోయి పాడైపోతుంటాయి. మీరు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారా? అయితే.. నిమ్మకాయ వంటగదిలో తరచూ వినియోగించే వాటిల్లో నిమ్మ ముందు వరుసలో ఉంటుంది. నిమ్మ రసం వంట నుంచి చర్మ సంరక్షణ, ఇంటి శుభ్రపరచడం వరకు ప్రతిదానిలోనూ నిమ్మ రసంను విస్తృతంగా ఉపయోగిస్తుంటాం. అందుకే చాలా మంది మార్కెట్లో ఒకటి లేదా రెండు నిమ్మకాయలను కొనడానికి బదులుగా వాటిని పెద్ద మొత్తంలో తీసుకుంటూ ఉంటారు. కానీ మార్కెట్లో కొన్న నిమ్మకాయలు రెండు రోజుల్లోనే ఎండిపోతుంటాయి. నిమ్మ పండ్లు గోధుమ రంగులోకి మారిపోయి పాడైపోతుంటాయి. మీరు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారా? అయితే ఈ చిట్కాలను పాటించండి. తద్వారా నిమ్మకాయలు త్వరగా చెడిపోకుండా ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. ఏం చేయాలంటే..

### నిమ్మకాయలను ఇలా నిల్వ చేయడం ఎలా..

**కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు**

నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచుకోవాలంటే, ముందుగా మార్కెట్ నుంచి సరైన నిమ్మకాయను కొనడం ముఖ్యం. నిమ్మకాయలు గట్టిగా ఉంటే, వానిని కొనకూడదు. కొంచెం మెత్తగా ఉండే నిమ్మకాయను మాత్రమే ఎంచుకోవాలి. అలాగే తాజా నిమ్మకాయలు మంచి వాసన కలిగి ఉంటాయి. అలాంటి వాటిని మాత్రమే కొనాలి.

### రిఫ్రిజిరేటర్‌లో ఎలా నిల్వ చేయాలి?

నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచడానికి వాటిని నేరుగా రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయవద్దు. నిమ్మకాయలను బాగా కడిగి శుభ్రం చేయాలి. ఆ తర్వాత ఒక గాజు సీసాలో నీటిని నింపి, నిమ్మకాయలను ఒక ప్లాస్టిక్ కవర్లో ఉంచి గాలి చొరబడకుండా గట్టిగా కట్టాలి. తర్వాత గాజు సీసాలో ఈ కవర్ ఉంచి గాజు సీసా మూత గట్టిగా మూసివేసి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయాలి. ఇలా చేయడం వల్ల నిమ్మకాయలు త్వరగా చెడిపోవు. ఇదే పద్ధతుల్లో నిమ్మరసాన్ని కూడా రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయవచ్చు.

### రిఫ్రిజిరేటర్ లేకుండా ఎలా నిల్వ చేయాలి?

మీకు రిఫ్రిజిరేటర్ లేకపోయినా నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉండేలా నిల్వ చేయవచ్చు. ఇందుకోసం, మొదట నిమ్మకాయలను కడిగి, నీటిని తుడిచి, ఆపై నిమ్మకాయ ఉపరితలంపై తేలికగా నూనె రాయాలి. ఆవాల నూనె లేదా నెయ్యిని ఉపయోగించవచ్చు. దీని తరువాత నిమ్మకాయలను ఒక్కొక్కటిగా టిష్యూ పేపర్‌లో చుట్టి వాటిని ఒక కంటైనర్‌లో ఉంచి చల్లని ప్రదేశంలో ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల నిమ్మ పండ్లు చాలా కాలం పాటు తాజాగా, జ్యుసిగా ఉంటాయి. ఇందులో ఇచ్చిన సమాచారం సాధారణ అవగాహన కోసం మాత్రమే. వాటిని మేము నిర్ధారించడం లేదు. ఇతర వివరాలకు నిపుణుడిని సంప్రదించడం మంచిది.

# హెరాల్డ్ రాబిన్స్ జీవించి ఉంటే..



హెరాల్డ్ రాబిన్స్ జీవించి లేడు గాని, ఉండి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమయంలో లియోనిల్ మెస్సీతో పాటు తనను కూడా హైదరాబాద్‌కు ఆహ్వానించి ఉండేవారు. రాష్ట్రంలో తన పాలనకు రెండేండ్లు పూర్తయి, యువతీ యువకులకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ దారుణంగా విఫలమైన స్థితిలో, ఆ యువతను మైమరిపించేందుకు మెస్సీకి మించిన సాధనం ఏముంటుంది? అదే పద్ధతిలో, హద్దులేని హామీలతో ప్రజలకు కలల స్వర్గాన్ని సృష్టించి గెలిచి, ఆ కలలు భంగపడిపోయిన వేళ, హెరాల్డ్ రాబిన్స్ వంటి స్వప్న ప్రపంచ చిత్రకారునికి మించిన అతిథి మరెవరు ఉండగలరు? ఓరి దేవుడో! నాలుగు రోజులకొకటి చొప్పున ఈ మాటలు వింటుంటే కండ్లు తిరుగుతాయి, నవ్వా ఆగదు. కొద్దిరోజుల కిందట ప్రపంచపటం ముందు నిలబడి ఇంకా మిగిలినవి ఏమైనా ఉన్నాయా అని వెతికితే ఏదీ కనిపించలేదు. ఆయా దేశాలు, నగరాలు ఆ స్థాయికి అభివృద్ధి చెందటం వెనుక ఏమేమి ఉన్నాయో, ఎంత కృషి ఉందో, అందుకు ఎన్ని దశాబ్దాలు తీసుకుందో రేఖామాత్రంగానైనా తెలిసినవారికి, ఇవన్నీ వట్టి ప్రగల్భపు మాటలని వెంటనే అర్థమవుతుంది. అందులోనూ ఈ పాలకుల తీరు, సమర్థతలు తెలిసినప్పుడు. లాటిన్ అమెరికాలోని అర్జెంటీనా దేశానికి చెందిన లియోనిల్ మెస్సీ, మనం ఫుట్‌బాల్ అని పిలిచే సాకర్ క్రీడలో వర్తమాన కాలంలో మొత్తం ప్రపంచంలోనే అగ్రగణ్యుడు. ఆయన హైదరాబాద్ రానున్నాడన్న వార్తతో తెలంగాణ యువత మొత్తం మైమరిచిపోయింది. వంద కోట్ల ఖర్చుతో రేవంత్ రెడ్డి ఆశించింది సరిగా అదే. మెస్సీ రాక ముందు వెనుకలలో తెలంగాణ ఫుట్‌బాల్‌కు జరిగేదేమీ ఉండదని ఆయనకు తెలియనిది కాదు. కావలసింది, మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలన్న మాట రెండేండ్లు గడిచినా అందులో 10 శాతానికి కూడా చేరకపోవటంతో ఆగ్రహంగా ఉన్న యువతీయువకుల దృష్టిని మరల్చటం. ఈ లక్ష్యం నెరవేరుతుందా? అన్నది వేరే విషయం.

ఆహ్వానించటమైతే జరిగిపోగా, మీడియా 'మెస్సీ మేనియా'గా అభివర్ణించింది చాలానే కన్పించింది. మెస్సీని కలిసేందుకు హైదరాబాద్‌కు ప్రత్యేకంగా వచ్చిన రాహుల్‌గాంధీ, ఒక్కసారి అశోక్‌నగర్ లైబ్రరీకి కూడా రాగలిగితే ఎంత బాగుండేది! పోతే, అమెరికాకు చెందిన హెరాల్డ్ రాబిన్స్ 1949లో 'ద డ్రీమ్ మర్చంట్స్' అనే నవలతో ప్రసిద్ధుడయ్యాడు. మహా సంపన్నుడిగా మారిన ఒక పేద గ్రామీణుని కథ అది. నవలలోని ఇతివృత్తపు సందర్భం వేరైనా, 'డ్రీమ్ మర్చంట్స్' (కలల బేహారులు) అనే మాట మాత్రం అనేక సందర్భాలకు వర్తిస్తూ వస్తున్నది. మనుషుల, ముఖ్యంగా పేదల కలలను ఆధారం చేసుకుంటూ వాటితో వ్యాపారం చేయటమనే అర్థంలో. తెలంగాణ అసెంబ్లీకి జరిగిన 2023 ఎన్నికలలో పేదలను, దిగువ మధ్యతరగతిని ఆకర్షించేదుకు రేవంత్ రెడ్డి నుంచి మొదలుకొని జాతీయ కాంగ్రెస్ నాయకత్వం వరకు ఒక పథకం ప్రకారం చేసిన పని, అలవిగాని హామీలతో కలలను సృష్టించి, ఆ కలలతో రాజకీయ వ్యాపారం చేయటమే. యువతకు సంబంధించి ఉద్యోగాల హామీ వలెనే, ప్రజలకు సంబంధించిన చప్పన్నారు కలలు కూడా భంగపడిపోయాయి. అటువంటి స్థితిలో, యువతను మైమరిపించగలమన్న భ్రమతో కావచ్చు మెస్సీని రప్పించినట్టు, ప్రజల కలలను మరింతకాలం పొడిగించటం ఎట్లో తెలిపేందుకు హెరాల్డ్ రాబిన్స్‌ను పునర్జీవింపజేసి రప్పించగలిగితే రేవంత్ రెడ్డి సంతోషించేవారు.

వాస్తవానికి రెండేండ్ల పాలనను ఈ నెల 7వ తేదీ నాటికి పూర్తిచేసుకున్న ముఖ్యమంత్రి, ఈ కాలంలో సాధించినదేమిటో సాకల్యంగా సమీక్షించి ప్రజలకు తెలియజేయవలసిన సందర్భమిది. పదవీకాలం ఐదేండ్లయినప్పటికీ చివరి ఏడాది ఎన్నికల సన్నాహాలతో గడుస్తుంది గనుక ఆచరణాత్మకంగా చూసినప్పుడు రెండేండ్లు అన్నదే సగకాలం కింద లెక్కకు వస్తుంది. అందువల్ల, తమ పరిపాలనపై సీరియస్ సమీక్షకు, దానిని ప్రజల ముందు ఉంచేందుకు ఇది సరైన సమయం. చేసిన మంచిని వివరించటం, జరిగిన లోపాలను గుర్తించి సరిదిద్దుకోవటం, ఇంకా జరగవలసిన వాటిపై దృష్టిపెట్టడం ప్రభుత్వం వైపు నుంచి జరగాలి. అదేవిధంగా, ఈ రెండేండ్ల గురించి వివిధ వర్గాల ప్రజలు, పరిశీలకుల అభిప్రాయం ఏమిటో తెలుసుకునేందుకు ప్రయత్నించి అవసరమైన సవరణలు చేసుకోవాలి. కానీ, ఈ రెండింటిలో ఏదీ కన్పించటం లేదు. తమ రెండేండ్ల పాలన ప్రజలకు సంతృప్తికరంగా ఉండే అవకాశం లేదని మాత్రం ముఖ్యమంత్రికి అర్థమైనట్టుంది. అర్థం కాకపోయేందుకు ఆయన తెలివి తక్కువవాడేమీ కాదు. పరిపాలన చేతకాకపోవచ్చు, మంచి చేయాలనే ఉద్దేశం కన్న స్వప్రయోజనాలు ఎక్కువ ఉండచ్చు. కానీ, మందబుద్ధి అనలేం. మెస్సీ ఫుట్‌వర్క్‌కు దీటుగా రాజకీయమైన ఫుట్‌వర్క్ చూపగలరు. అందువల్లనే, అమలులో విఫలమైన రెండేండ్ల హామీల స్థానంలో సరికొత్త కలల ప్రపంచాన్ని సృష్టించే పని మొదలుపెట్టారు. ఆ కలల బేహారీ తంత్రంలో తాజాది 'క్యూర్.. ప్యూర్%ఞా% రేర్%ఞా%'. హెరాల్డ్ రాబిన్స్ పునర్జీవించి వచ్చినా ఇంతకన్న అద్భుతమైన ఎత్తుగడ చెప్పి ఉండగలిగేవాడు కాదేమో. తెలంగాణ రైజింగ్, కొత్త పారిశ్రామిక విధానం, ఫ్యూచర్ సిటీ వగైరా పేర్లతో ఇటీవల వరుసగా ముందుకు తెస్తున్నవన్నీ కూడా ఈ కోవకు చెందినవే.

ఇక్కడ ఒక సందేహం కలగవచ్చు. గత ఎన్నికల సమయంలో వివిధ రంగాలు, సామాజికవర్గాలను ఉద్దేశించి చేసిన డిక్లరేషన్లు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాలకు సంబంధించినవే అయినప్పుడు, వాటి అమలు అరకొరగానే ఉన్నప్పుడు, లేదా ఇంకా అసలు మొదలైనా కాని స్థితిలో, వాటిపై దృష్టి కేంద్రీకరించటానికి బదులు, ప్రజలకు కొత్త కలలను చూపటం ఎందుకని. మరీ ముఖ్యంగా పాతవి అమలుకావటం లేదన్న అసంతృప్తి ప్రజలలో, యువతరంలో పెరుగుతున్నప్పుడు. వెనుకటివి సంతృప్తికరంగా అమలుపరుస్తూ కొత్తవి పెడితే అది గొప్పగా ఉంటుంది. ప్రజలు ప్రశంసిస్తారు. అట్లా కానప్పుడు పాతవి మరపున పడకపోగా, వాటినుంచి దృష్టిని మరల్చటానికే కొత్త భ్రమలు సృష్టిస్తున్నారనే అభిప్రాయం ప్రజలకు ఏర్పడుతుంది. యువతీ యువకులు, రెండు లక్షల ఉద్యోగాల మాట తమతో మరిపించేందుకే ఇప్పుడీ కొత్త కలల ప్రపంచంలో 5 లక్షల ఉద్యోగాలు, 13 లక్షల ఉద్యోగాలనే మంత్రదండాలతో తమను హిప్నటైజ్ చేయజూస్తున్నారనే భావనకు వస్తారు. వాస్తవం ఏమంటే, గత ఎన్నికల హామీలను అమలు పరచలేమన్న విషయం కాంగ్రెస్ వారికి ముందే తెలుసు. గెలిచి అధికారానికి వచ్చినప్పుడు తెలుసు. తాము ప్రకటించిన గడువులు ముగిసినప్పుడు తెలుసు. ఇప్పుడు రెండేండ్లు గడిచిన స్థితిలోనూ తెలుసు. అయినప్పటికీ ఇంతకాలం, చేయని వాటిని కూడా 'చేస్తాం, చేస్తాం, చేస్తున్నాం, చేస్తున్నాం' అని బుకాయిస్తూ గడిపారు. ఆ మోసపు మాటలు ఇక చెల్లుబాటయే స్థితి లేదని అర్థమై కావచ్చు, కొత్త కలల సూపర్ బజార్లు తెరుస్తున్నారు. వెనుకటి వాటి అమలు సాధ్యం కాదని వారికి తెలియటమే గాక, అమలుచేసే ఉద్దేశమే అసలు మౌలికంగా లేదు. మోసగించి అధికారానికి రావటమే పరమోద్దేశం. ఈ కొత్త సూపర్ బజార్ల విషయం కూడా అంతే. ఇవన్నీ పరిపాలన మధ్యంతరంలో చేయజూస్తున్న రెండవ దశ కలల మోసాలు. వీటిని అమలుచేయలేమని, చేయటం తమకు సాధ్యం కాదని వారికి స్పష్టంగా తెలుసు. పైన పేర్కొన్న ఇటీవలి కాలపు ప్రతి ఒక్క ప్రణాళిక విషయమూ అంతే. ట్రిలియన్ ఎకానమీ మూడు ట్రిలియన్ల ఎకానమీ ప్ర పంచంతో పోటీ, జపాన్‌తో, చైనాతో, దక్షిణకొరియాతో, గ్వాంగ్ జుంగ్‌తో, టోక్యోతో, సియోల్‌తో, తైవాన్‌తో, లండన్‌తో, ప్యారిస్‌తో, బ్రస్సెల్‌తో, బీజింగ్‌తో, షాంఘైతో పోటీ.

ఓరి దేవుడో! నాలుగు రోజులకొకటి చొప్పున ఈ మాటలు వింటుంటే కండ్లు తిరుగుతాయి, నవ్వా ఆగదు. కొద్దిరోజుల కిందట ప్రపంచపటం ముందు నిలబడి ఇంకా మిగిలినవి ఏమైనా ఉన్నాయా అని వెతికితే ఏదీ కనిపించలేదు. ఆయా దేశాలు, నగరాలు ఆ స్థాయికి అభివృద్ధి చెందటం వెనుక ఏమేమి ఉన్నాయో, ఎంత కృషి ఉందో, అందుకు ఎన్ని దశాబ్దాలు తీసుకుందో రేఖామాత్రంగానైనా తెలిసినవారికి, ఇవన్నీ వట్టి ప్రగల్భపు మాటలని వెంటనే అర్థమవుతుంది. అందులోనూ ఈ పాలకుల తీరు, సమర్థతలు తెలిసినప్పుడు. ఇదంతా వదిలివేసి, రేవంత్ రెడ్డి పాలనకు మధ్యంతర కాలంలో నిలిచి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఒక్కొక్క పేజీగా తిరగవేసి చూస్తుంటే, జరుగుతున్న ఉల్లంఘనల తీరు ఎటువంటిదో ఎవరూ వివరించనక్కర లేకుండానే తెలిసిపోతుంది. మొత్తం 42 పేజీలలో, 7 విభాగాలుగా, ఒక గ్యారెంటీ కార్డుతో పాటు 5 డిక్లరేషన్లుగా, 37 అంశాలుగా, వాటికి అనేక ఉప అంశాలుగా, వీటన్నింటికి అదనంగా జాబ్ క్యాలెండర్ రూపంలో చెప్పినవాటిని చూసినప్పుడు, వీటి అమలుపై కనీసం అంతర్గతంగానైనా మధ్యంతర సమీక్షలు చేసుకునే సాహసం, నిజాయితీ ఈ ప్రభుత్వానికి ఉంటు ందని తోచటం లేదు. అవి లేని పాలకులు ఆత్మ వంచనలు చేసుకుంటూ పగటికలలు, దొంగ కలలు కనగలరే తప్ప, నిజమైన కలలు కూడా కనలేరు.

## ఆపిల్ ఐఫోన్లు, పాడ్, మ్యాక్ యూజర్లు బీ అలర్ట్ సెక్యూరిటీ అప్ డేట్ చేసుకోవాలన్న కేంద్రం



ఆపిల్ ఐఫోన్, ఐపాడ్, మ్యాక్‌లు వాడే వారు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వశాఖ అనుబంధ ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం హెచ్చరించింది. అనుమతుల్లేకుండా ఫోన్లలోకి హ్యాకర్లు చొరబడి డేటా చోరీ చేయడంతోపాటు ఆ ఫోన్లు నియంత్రణలోకి తీసుకునే ముప్పు ఉందని తెలిపింది. 'ఆపిల్ ఉత్పత్తుల్లో రెండు రకాల బలహీనతలు గుర్తించాం. వాటిని సైబర్ అటాకర్లు వాడుకుని ఎక్స్‌ఎస్‌ఎస్ దాడులు చేసే అవకాశం ఉంది. ఆపిల్ ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్-ఎస్‌ల్లో 18.1.1 ముందు వర్షన్లు, ఆపిల్ ఐఓఎస్, ఐపాడ్ ఓఎస్‌ల్లో 17.7.2 ముందు వర్షన్లు, ఆపిల్ మ్యాక్ ఓఎస్ సుక్వోయా 15.1.1 ముందు వర్షన్లు, ఆపిల్ విజన్ ఓఎస్ 2.1.1 ముందు వర్షన్, ఆపిల్ సఫారీ 18.1.1 ముందు వెర్షన్ వాడే వారు అప్రమత్తంగా ఉండాలని సెర్ట్-ఇన్ హెచ్చరించింది. ఈ వర్షన్ల యూజర్లు తమ ఆపిల్ డివైజ్‌ల్లో సెక్యూరిటీ అప్ డేట్లకు అనుకూలంగా చర్యలు తీసుకోవడంతోపాటు సరికొత్తగా సాఫ్ట్ వేర్ వర్షన్లు ఇన్ స్టాల్ చేసుకోవాలని తెలిపింది. ఇటీవలి కాలంలో ఆపిల్ ఫోన్లు, ఇతర డివైజ్‌ల్లో భద్రతపై సెర్ట్-ఇన్ తరుచుగా హెచ్చరికలు జారీ చేస్తోంది. గత ఏప్రిల్ నెలలోనూ ఇవే హెచ్చరికలు జారీ చేసింది.

## అప్పటి వరకూ అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టం తేల్చేసిన ఫ్రాన్స్ విద్యుత్ సంస్థ టోటల్ ఎనర్జీస్




గౌతం అదానీ సారధ్యంలోని అదానీ గ్రూప్ సంస్థలకు గట్టి షాక్ తగిలింది. అదానీ గ్రూప్‌పై అమెరికా కోర్టులో కేసు తేలేంత వరకూ ఆ గ్రూప్ సంస్థల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టబోమని ఫ్రాన్స్ విద్యుత్ తయారీ సంస్థ 'టోటల్ ఎనర్జీస్' సోమవారం ప్రకటించింది. అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్ ఎనర్జీస్ గత సెప్టెంబర్‌లో 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని ప్రకటించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థలో తమ హక్కులను కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని టోటల్ ఎనర్జీస్ తెలిపింది. 'అమెరికా కోర్టులో అభియోగాల్లో నిజానిజాలపై టోటల్ ఎనర్జీస్ భాగస్వామి కావడం గానీ, లక్ష్యంగా చేసుకోవడం గానీ చేయలేదు. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్)లో మైనారిటీ వాటాదారు (19.75 శాతం), ఏజీఈఎల్ జాయింట్ వెంచర్‌లో 50 శాతం వాటాదారుగా మా హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం' అని టోటల్ ఎనర్జీస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 2021 జనవరిలో అదానీ గ్రీన్ ఎనర్జీలో టోటల్ ఎనర్జీస్ 19.75 శాతం వాటా కొనుగలు చేసింది. 2020లో ఏజీఈఎల్ 23, 2023లో ఏఆర్ఈఎల్9, 2024లో ఏఆర్ఈఎల్64 అనే జాయింట్ వెంచర్ సంస్థల్లో టోటల్ ఎనర్జీస్ 50 శాతం వాటా కలిగి ఉంది.

## భారీగా తగ్గిన బంగారం.. వెండి ధరలు..!



దేశ రాజధానిలో బంగారం తులం ధర సోమవారం రూ.1000 క్షీణించి రూ.79,400లకు పడిపోయింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1000 తగ్గి రూ.79,000లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1600 పతనమై రూ.91,700 వద్ద స్థిర పడింది. శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80,400 వద్ద ముగిసింది. కిలో వెండి ధర రూ.93,300 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.1071 తగ్గి రూ.76,545లకు చేరుకున్నది. కిలో వెండి ధర డిసెంబర్ డెలివరీ ధర రూ.1,468 పతనమై రూ.89,300 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 40.80 డాలర్లు పతనమై 2696.40 డాలర్లకు చేరుకున్నది. ఔన్స్ వెండి ధర 1.7 శాతం తగ్గి 31.24 డాలర్లు పలికింది.

## ఇండ్ల రుణాల వడ్డీపై ఆదాయం పన్ను మినహాయించాలి కేంద్రానికి క్రెడాయ్ అప్పీల్



అపార్డబుల్ హౌసింగ్ అనే పదానికి నిర్వచనం సవరించాలని కేంద్రాన్ని ప్రముఖ రియాల్టీ డెవలపర్ల సంస్థ %-% కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) కోరింది. రోజురోజుకు అపార్డబుల్ హౌసింగ్‌కు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో ఇండ్ల రుణాలపై వడ్డీ చెల్లింపులకు పన్ను పూర్తిగా మాఫీ చేయాలని కోరింది. ప్రస్తుతం ఆదాయం పన్ను చట్టం కింద ఇంటి రుణాలు తీసుకున్నవారు రుణాలపై రూ.2 లక్షల వడ్డీ చెల్లింపుపై ఆదాయం పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ మొత్తం వడ్డీ చెల్లింపునకు ఆదాయం పన్ను రాయితీ కల్పించాలని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ అభ్యర్థించారు. క్రెడాయ్ 25వ వార్షికోత్సవం సందర్భంగా రూ.45 లక్షల్లోపు అపార్డబుల్ హౌసింగ్ అన్న నిర్వచనాన్ని రూ.75-80 లక్షలకు సవరించాలని కోరారు. అలాగే రూ.75-80 లక్షల్లోపు విలువ గల నిర్మాణంలో ఉన్న ఇండ్ల నిర్మాణాలపై జీఎస్టీ ఒకశాతానికి పరిమితం చేయాలని అభ్యర్థించారు. ఇప్పుడు రూ.45 లక్షల్లోపు విలువ గల ఇండ్ల నిర్మాణంపై జీఎస్టీ ఒక్క శాతం ఉంది. రూ.45 లక్షలపై చిలుకు విలువ గల నిర్మాణంలోని ఇండ్లపై ఐదుశాతం జీఎస్టీ వర్తిస్తుంది. దీనిపై డెవలపర్లు ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ క్లయిమ్ చేసుకునేందుకు నిబంధనలు అనుమతించడం లేదు. 2017లో అపార్డబుల్ హౌసింగ్ అంటే రూ.45 లక్షల్లోపు విలువ గల ఇల్లు అని నిర్ణయించారు. కానీ 2017 నుంచి పెరిగిన వార్షిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నా, ఈ పరిమితిని రూ.75-80 లక్షలకు పెంచాలని బొమన్ ఇరానీ కోరారు. జీఎస్టీ తగ్గించడంతోపాటు అపార్డబుల్ హౌసింగ్ నిర్వచనాన్ని సవరిస్తే ఇండ్ల కొనుగోలుదారులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ఇక ఇండ్ల నిర్మాణ అనుమతులకు 12 నుంచి 18 నెలల వరకూ టైం పడుతుందని, వేగంగా అనుమతులు ఇచ్చేలా చూడాలని అభ్యర్థించారు.

# ఆకర్షణీయ సిబిల్ స్కోర్‌కు ఆరు సూత్రాలు




ఫైనాన్స్‌లో మూడంకెల క్రెడిట్ స్కోర్‌కు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. మన దేశంలో వ్యక్తులు, కంపెనీల రుణ పరపతిని వారివారి రుణ చరిత్రల ఆధారంగా మదింపు చేయడంలో సిబిల్ (క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (ఇండియా) లిమిటెడ్) సమాచారాన్ని ప్రధానంగా రుణదాతలు (బ్యాంకులు, ఇతరత్రా ఆర్థిక సంస్థలు) విశ్వసిస్తున్నారు. 300 నుంచి 900 వరకు క్రెడిట్ స్కోర్లను సిబిల్ ఇస్తున్నది. రుణాలు, క్రెడిట్ కార్డులు తదితర రుణ సదుపాయాల కల్పనలో వ్యక్తులు, సంస్థల అర్హతను నిర్ధారించడంలో ఈ స్కోరే కీలకం. అధిక స్కోర్ రుణగ్రహీతల ఆర్థిక పరిపుష్ఠికి నిదర్శనంగా నిలుస్తుంది. దీంతో రుణాలు సులభంగా లభిస్తాయి. పైగా తక్కువ వడ్డీరేటుకే దొరుకుతాయి. అలాగే స్కోర్ తగ్గితే రుణ లభ్యత అవకాశాలు కూడా అంతంతమాత్రంగానే ఉంటాయి. వడ్డీరేట్లూ ఎక్కువగానే పడుతాయి. సిబిల్ స్కోర్ 750, అం తకన్నా ఎక్కువగా ఉంటే వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులను విరివిగా అందుకోవచ్చు. ఒకవేళ స్కోర్ 685 కంటే తక్కువగా ఉంటే బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు రుణాలిచ్చేందుకు వెనుకాడుతాయి. కాబట్టి ఆకర్షణీయ సిబిల్ స్కోర్ కూడా ఆర్థిక లక్ష్యాల్లో ప్రధానమే.

### సకాలంలో చెల్లింపులు

క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే అంశాల్లో సకాలంలో జరిపే చెల్లింపులు కీలకం. తీసుకున్న రుణాలను గడువులోగా చెల్లించడం, వాటి ఈఎంఐలను నిర్ణీత తేదీల్లో మిస్సవ్వకుండా చూసుకోవడం ముఖ్యం. పేమెంట్లలో ఆలస్యం క్రెడిట్ స్కోర్‌ను వేగంగా తగ్గించడమేగాక, డిఫాల్టర్ (ఎగవేతదారు లేదా మొండి బకాయి)గా మార్చే ప్రమాదమూ ఉన్నది. దీనివల్ల భవిష్యత్తులో రుణ సదుపాయాలను అందుకోవడం కష్టమవుతుంది. ముఖ్యంగా గృహ, వాహన రుణాలు పొందడం పెద్ద సమస్యగానే పరిణమిస్తుంది.

### పరిమితంగా రుణాలు

రుణాలను పరిమితంగా తీసుకోవడమే ఉత్తమం. మనకున్న రుణ పరిమితిలో దాదాపు 30 శాతాన్ని మాత్రమే వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడే క్రెడిట్ స్కోర్ బాగుంటుందని చెప్తున్నారు. సామర్థ్యానికి మించి ఉండే రుణ భారం వల్ల ఇబ్బందులు తప్పవు. కనుక అత్యవసరమైతే తప్ప రుణాల జోలికి వెళ్లకుండా ఉండటమే తెలివైన పని. అంతేగాక కీలకమైన గృహ రుణాల వంటి వాటికి అర్హత అనేది ఉంటుంది. కాబట్టి ప్రతీ చిన్న అవసరానికి అప్పులు చేయకుండా ఉండాలి.

### అప్పుల అన్వేషణ వద్దు

కొత్త రుణాల కోసం తరచూ అన్వేషించడం కూడా మన క్రెడిట్ స్కోర్‌ను రిస్కులో పడేస్తుంది. రుణాల కోసం ఎక్కువగా వాకబు చేయడం వల్ల మన ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న సంకేతాలు క్రెడిట్ బ్యూరో సంస్థలకు వెళ్తాయి. దీనివల్ల మన క్రెడిట్ స్కోర్ తగ్గిపోతూ ఉంటుంది. కాబట్టి అవసరం ఉన్నా.. లేకున్నా.. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల వద్దకు వెళ్లి రుణాల కోసం ప్రయత్నించకండి. దానివల్ల రుణదాతలు మీ రుణ చరిత్రను పరిశీలిస్తూ ఉంటారు. పదేపదే ఈ పని జరిగితే అది మీకే నష్టం.

### పొరపాట్లను సరిచేయాలి

క్రెడిట్ స్కోర్‌ను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలి. అప్పుడప్పుడు మనం తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినప్పటికీ ఆ సమాచారం క్రెడిట్ బ్యూరోకు ఉండదు. దానివల్ల మన క్రెడిట్ స్కోర్ పెరగకుండా ఉంటుంది. అలాంటప్పుడు రుణదాత (బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ)లను సంప్రదిస్తే ఫలితం ఉంటుంది. ఇక ఇప్పుడు ఆన్‌లైన్‌లో చాలా ఏజెన్సీలు ఉచితంగానే మనకు క్రెడిట్ స్కోర్‌ను తెలియజేస్తున్నాయి. కనుక తరచూ మన స్కోర్‌ను చెక్ చేసుకోవడం ఉత్తమం.

### గ్యారంటీలకు దూరంగా..


గ్యారంటీలకు దూరంగా ఉండాలి. మనలో చాలామంది స్నేహితులనో, బంధువులనో, తెలిసినవారు లేదా ఇరుగుపొరుగువారంటూ వారి రుణాలకు పూచికత్తు సంతకాలు చేస్తూ ఉంటాం. కానీ ఇదంత శ్రేయస్కరం కాదని ఆర్థిక నిపుణులు, బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి. ఒకవేళ వారు తీసుకున్న రుణాలను చెల్లించకపోతే ఆ రుణ భారం మీ మీద పడుతుంది. ఆ రిస్కు పెరిగితే ఆటోమేటిగ్గా మీ క్రెడిట్ స్కోర్ సైతం క్షీణిస్తూ పోతుందన్న విషయం మరువద్దు. అందుకే తప్పని పరిస్థితుల్లో తప్ప వీలైనంత వరకు గ్యారంటీలకు దూరంగా ఉండాలి.

### సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు

సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు వ్యక్తుల క్రెడిట్ స్కోర్‌ను పెంచడంలో దోహదపడుతాయి. సాధారణ క్రెడిట్ కార్డుల మాదిరి కాకుండా ఈ సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు మీరు చేసే డిపాజిట్ల ఆధారంగా లభిస్తాయి. పరిమిత రుణ చరిత్ర ఉన్నవారు, క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారు వీటిని తీసుకొని మెరుగైన స్కోర్‌ను సాధించవచ్చు. మీరెంత నగదు డిపాజిట్ చేస్తే.. దానికి సమాన స్థాయిలోనే సదరు క్రెడిట్ కార్డు రుణ సదుపాయ పరిమితి ఉంటుంది. సకాలంలో కార్డు బిల్లులను చెల్లిస్తూపోతే స్కోర్ క్రమేణా పెరుగుతూపోతుంది.




# పిల్లల విద్య కోసం.. ఇలా పొదుపు చేసేద్దాం



పిల్లల విద్య కోసం ప్రణాళిక అనేది తల్లిదండ్రులకున్న అత్యంత కీలక ఆర్థికాంశం. పిల్లలు చిన్నగా ఉన్నప్పుడే వారి ఉన్నత విద్య ఖర్చుల కోసం పొదుపు చేయడం ఎంతో తెలివైన పని. అయితే అందుకున్న మార్గాలను పరిశీలిస్తే..

### ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్లు

పిల్లల ఉన్నత విద్య వంటి దీర్ఘకాల లక్ష్యాల కోసం స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు సరైన నిర్ణయమనే చెప్పవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్) ద్వారా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టవచ్చు.

### హైబ్రిడ్ ఫండ్స్

హైబ్రిడ్ ఫండ్స్.. అటు ఈక్విటీల్లో, ఇటు డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. వీటిలో రిస్క్, రిటర్న్స్ అనేవి సమతూకంగా ఉంటాయి.

### విద్యా పథకాలు

వివిధ మ్యూచువల్ ఫండ్స్ పిల్లల విద్య కోసం రకరకాల పథకాలను ఆఫర్ చేస్తున్నాయి. ఇవి ఈక్విటీలు, రుణ లేదా బంగారాల్లో పెట్టుబడులు పెడుతాయి.

### ఫిక్స్‌డ్ డిపాజిట్లు

తక్కువ రాబడులను అందించినా.. సురక్షిత పెట్టుబడులుగా వీటిని చెప్పుకోవచ్చు. ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్స్‌తో పోల్చితే వీటిలో రిస్క్ ఉండదు. కచ్చితమైన రాబడులుంటాయి.

### విద్యా రుణాలు

ట్యూషన్ ఫీజులు, రోజువారీ జీవన ఖర్చులు, ఇతరత్రా వ్యయాలను ఈ విద్యా రుణాలతో అధిగమించవచ్చు. పిల్లల విద్య పూర్తయిన తర్వాత తిరిగి చెల్లించేలా మారటోరియం పీరియడ్‌కు వీలుంటుంది. అంతేగాక పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80ఈ ద్వారా రుణగ్రహీతలు పన్ను మినహాయింపులనూ అందుకోవచ్చు.

### బీమా ప్లాన్లు

చైల్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లు.. అటు పెట్టుబడి, ఇటు బీమా సదుపాయంతో ఉంటాయి. ఒకవేళ పాలసీదారు దురదృష్టవశాత్తు చనిపోతే ఒకేసారి పెద్దమొత్తంలో కుటుంబీకులకు ధన సాయం లభిస్తుంది.

# ఒడిదొడుకుల్లోనే పయనం ఈ వారం మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలివే

దేశీయ స్టాక్ మార్కెట్లలో తీవ్ర స్థాయిలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. గడిచిన నెల 15 రోజులుగా సూచీలు పడుతూలేస్తూనే పయనిస్తున్నాయి. దేశ, విదేశీ ప్రతికూలతల నడుమ మదుపరులు పెట్టుబడుల విషయంలో ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే అమ్మకాలు.. లేదంటే కొనుగోళ్లకు పెద్దపీట వేస్తూ పోతున్నారు. ఈ క్రమంలోనే గత వారం సూచీలు పెద్ద ఎత్తున లాభాలను అందుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,536.80 పాయింట్లు లేదా 1.98 శాతం ఎగిసి 79,117.11 వద్ద నిలిచింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 374.55 పాయింట్లు లేదా 1.59 శాతం ఎగబాకి 23,907.25 దగ్గర ముగిసింది. ఆ మునుపటి వారం ఇంతకన్నా ఎక్కువ నష్టాలపాలైన సంగతి విదితమే. ఇక ఈ వారం విషయానికొస్తే.. మార్కెట్లను ప్రభావితం చేసే అంశాలు చాలానే ఉన్నాయి. తీవ్రరూపం దాల్చుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికాలో అదానీపై కేసు, క్యూ2 జీడీపీ గణాంకాలు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా చెప్పుకోవచ్చు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. దీంతో ఆటుపోట్లకు ఆస్కారం ఎక్కువగానే ఉన్నది. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,300-24,500 మధ్యకు వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.







### ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేస్తారా?

ఒక కంపెనీ షేర్లను దాని ఈక్విటీలో పాల్గొని మదుపరులు కొనుగోలు చేయవచ్చు. లిస్టెడ్ కంపెనీలైతే వాటి షేర్లు స్టాక్ ఎక్స్చేంజీల్లో నమోదై ఉంటాయి. దీంతో ఎక్స్చేంజీల ద్వారా వాటిని కొనవచ్చు. ఇందుకు డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో కూడిన డీమ్యాట్ అకౌంట్, బ్యాంక్ అకౌంట్‌లు అవసరం. అలాగే షేర్ల క్రయవిక్రయాల కోసం బ్రోకర్‌తో ఓ ట్రేడింగ్ అకౌంట్‌ను తెరవడం కూడా ముఖ్యమే.

### ఈటీఎఫ్‌ల ద్వారా..

ఏదో ఒక షేర్‌లో పెట్టుబడులు పెట్టడానికి బదులుగా ఎక్స్చేంజ్‌పై నమోదైన ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఇండెక్స్ ఫండ్స్ (ఈటీఎఫ్)ను కొనడం ద్వారా మొత్తం ఇండెక్స్‌లోనే పాలుపంచుకోవచ్చు. అలాగే ఈటీఎఫ్ ఇన్వెస్ట్‌మెంట్.. పెట్టుబడి వైవిధ్యాన్ని కూడా చూపిస్తుంది.

### ఈక్విటీ ఎంఎఫ్‌లు

ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) స్కీముల ద్వారా కూడా ఈక్విటీల్లో మదుపు చేయవచ్చు. ఈ పథకాలు తమ దగ్గరున్న నిధుల్లో 65 శాతం లేదా అంతకన్నా ఎక్కువ మొత్తాలను ఈక్విటీ ఆధారిత సెక్యూరిటీల్లో పెట్టుబడిగా పెడుతాయి. ఎంఎఫ్ వెబ్‌సైట్ల నుంచి ఆన్‌లైన్‌లో లేదా డిస్ట్రిబ్యూటర్ ఆధారిత ఎంఎఫ్ లావాదేవీ పోర్టల్‌ల ద్వారా పెట్టుబడులకు వీలుంటుంది. సిప్ ద్వారా కూడా పెట్టుబడులకు దిగవచ్చు. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

## చలికాలంలోనూ కూల్ వాటర్ తాగుతున్నారా?.. ఆ రెండు వ్యాధులకు ఆహ్వానం పలికినట్టే!




చాలా మంది వేసవిలో చల్లటి నీటిని తాగేందుకు ఇష్టపడుతారు. ఎందుకంటే అప్పుడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. అలాంటప్పుడు శీరరాన్ని కూల్ చేసేందుకు చల్ల నీటిని ఎక్కువగా తీసుకుంటారు. కానీ కొంత మంది శీతాకాలంలో కూడా చల్లని నీటిని తాగుతారు. ఇలా చేయడం వల్ల మన శరీరంలో జరిగే మార్పుల గురించి మాత్రం వారు ఎప్పుడూ ఆలోచించరు. కాబట్టి చల్లటి నీరు మన శరీరంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటారు. అందుకోసం వారు వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంటారు. కానీ కొన్ని సార్లు అది మర్చిపోయి.. ఏది పడితే అది తాగుతూ, తింటూ ఉంటారు. ఇది వారి ప్రేగులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. చాలా మందికి ఈ విషయం అస్సలూ తెలియదు. అవునూ మీరు తినే ప్రతీది మీ గట్ పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది, కాబట్టి మీరు ఏమి తింటున్నారో తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపాటాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి ప్రకారం.. చల్లని నీరు మన పేగు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అవును చల్లని నీటి కంటే వేడి నీరు.. లేదా సాధారణ నీరు పేగు ఆరోగ్యానికి మంచిదని ఆయన చెబుతున్నారు. చల్లటి నీరు తాగడం వల్ల మన జీర్ణక్రియ ప్రక్రియ నెమ్మదిస్తుందని, జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పడుతుందని ఆయన వివరించారు. చల్లటి నీరు తాగడం వల్ల జీవక్రియ మందగిస్తుంది. దీని వల్ల రక్త నాళాలు కుంచించుకుపోతాయి. ఇది గుండెపై ఒత్తిడిని కూడా పెంచుతుందన్నారు, ముఖ్యంగా గుండె జబ్బులు ఉన్నవారు చల్లటి నీటికి చాలా దూరంగా ఉండాలని ఆయన చెబుతున్నారు. కాబట్టి మీరు ఆరోగ్యమైన గుండె పనితీరు, ప్రేగు ఆరోగ్యం కోసం గోరువెచ్చని, లేదా సాధారణ నీటితో తీసుకోవాలని చూచిస్తున్నారు.

## పొట్ట గుట్టలా మారిందా.. డోంట్ వర్రీ.. ఇది ట్రై చేస్తే దెబ్బకు స్లిమ్ అవుతారు..



ఊబకాయం నేడు భారతదేశంలో లక్షలాది మంది ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య.. ఊబకాయం, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కారణంగా ప్రజలు చాలా బాధపడుతున్నారు. అలా వదిలేస్తే, అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.. కాబట్టి, దానిని నియంత్రించడం చాలా ముఖ్యం.. బరువు తగ్గేందుకు ఆయుర్వేద నిపుణులు మెంతులను సిఫారసు చేస్తున్నారు.. ఊబకాయం నేడు భారతదేశంలో లక్షలాది మంది ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య.. ఊబకాయం, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కారణంగా ప్రజలు చాలా బాధపడుతున్నారు. అలా వదిలేస్తే, అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.. కాబట్టి, దానిని నియంత్రించడం చాలా ముఖ్యం.. బరువు తగ్గేందుకు ఆయుర్వేద నిపుణులు మెంతులను సిఫారసు చేస్తున్నారు.. వీటి ద్వారా సులభంగా బరువు తగ్గొచ్చని.. ఇంకా కొలెస్ట్రాల్ సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చని పేర్కొంటున్నారు. అందరి వంటగదిలో సులభంగా లభించే మెంతులు బరువు తగ్గడానికి, కొవ్వును కరిగించడానికి ఎంతగానో సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మెంతి గింజల్లో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది చాలా సేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. అలాగే, ఇది ఆకలిని అణిచివేస్తుంది. ఫైబర్‌తో పాటు, మెంతి గింజల్లో రాగి, రిబోఫ్లేవిన్, విటమిన్లు ఎ, బి6, సి, కె కూడా ఉంటాయి. కాల్షియం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఇప్పుడు బరువు తగ్గడానికి మెంతి గింజలను ఎలా ఉపయోగించాలో చూద్దాం. మెంతుల గింజలను వేడి నీటిలో నానబెట్టి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీవక్రియ పెరుగుతుంది.. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. మొలకెత్తిన మెంతుల గింజలను సలాడ్‌గా తినవచ్చు. ఇది పోషకమైనది.. అధిక ఫైబర్ కంటెంట్ కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియ, బరువు నిర్వహణలో సహాయపడుతుంది. మెంతుల గింజలను రాత్రిపూట నానబెట్టి ఉదయం నీరు త్రాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. ఇది ఆరోగ్యకరమైన బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పసుపుతో పాటు మెంతుల పొడిని మసాలాగా వాడండి. పసుపు శోథ నిరోధక ప్రభావాలు మెంతులతో పాటు జీర్ణక్రియ, జీవక్రియ ప్రయోజనాలకు సహాయపడతాయి. భోజనం, పెరుగు లేదా స్మూతీలకు మెంతుల పొడిని జోడించండి. ఇది అదనపు ఫైబర్‌ను అందిస్తుంది. సంతృప్తిని పెంచుతుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. మెంతుల గింజలు, కూరగాయలు, తేలికపాటి మసాలా దినుసులతో తయారు చేసిన తేలికపాటి సూప్.. తక్కువ కేలరీలతో కడుపు నింపుతుంది. మెంతి గింజలను గ్రీన్ టీతో కలిపి తాగడం వల్ల జీవక్రియను పెంచే పానీయంగా మారుతుంది. ఇది కేలరీలను తగ్గించడంలో సహాయపడుతుంది. మెంతి పొడిని కొద్దిగా తేనెతో తీసుకోవాలి. ఈ మిశ్రమం జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మెంతి పొడిని నిమ్మరసం, నీటితో కలిపితే, అది శరీరాన్ని విషరహితం చేస్తుంది. ఇది మీకు రిఫ్రెషింగ్ అనుభూతిని ఇస్తుంది

## ప్రీడయాబెటిస్ నయమైతే 58% తగ్గనున్న 'గుండె' ముప్పు!



ప్రీడయాబెటిస్‌ను నయం చేసుకోగలిగిన వారికి హృదయ సంబంధిత వ్యాధుల ముప్పు 58 శాతం మేరకు తగ్గుతుంది. లండన్‌లోని కింగ్స్ కాలేజ్ పరిశోధకులు నిర్వహించిన అధ్యయనం ఈ విషయాన్ని వెల్లడించింది. రక్తంలో చక్కెర స్థాయి సాధారణం కన్నా అధికంగా ఉండటాన్నే ప్రీడయాబెటిస్ అంటారు. ఇది పూర్తి స్థాయి మధుమేహం కాకపోయినప్పటికీ, తీవ్రమైన గుండె సమస్యలకు దారి తీయవచ్చు. ప్రీడయాబెటిస్‌ను నయం చేసుకుంటే, తక్షణ గుండె పోటు ముప్పును తగ్గించుకోవడం మాత్రమే కాకుండా దీర్ఘ కాలంలో గుండెను కాపాడుకోవచ్చునని అధ్యయనకర్తలు తెలిపారు. వైద్య సలహా మేరకు మెరుగైన ఆహారాన్ని తీసుకోవడం, ఎక్కువగా కదలడం, బరువును తగ్గించుకోవడం వంటి కార్యకలాపాలను చేయాలని సూచించారు.

## యమ డేంజర్.. దేశవ్యాప్తంగా ఏటా సుమారు 15లక్షల మంది 'ఊపిరి' ఆగిపోతుంది..!



ఏటా 15లక్షల మంది భారతీయులు చనిపోతున్నారు. ప్రాణాలు కోల్పోవడం అంటే భవిష్యత్తులో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపే అతిపెద్ద సమస్య. ఎందుకో తెలుసా..? ఎలాగో తెలుసా..? అకారణంగా ప్రాణాలు వదిలేస్తున్నారు. తామెందుకు చనిపోతున్నామో తెలియని పరిస్థితిల్లో భారతీయ ప్రజానీకం బతుకుతోంది. కారణం, బీపీకి మించిన రిస్క్ ఫ్యాక్టర్ మనల్నీ పట్టిపీడిస్తోంది. అదేంటో తెలుసా..? ఏటా భారతదేశ వ్యాప్తంగా వాయు కాలుష్యం కారణంగా సుమారు 15లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇవేమీ నోటి లెక్కలు కాదు. మనం ఎంత ప్రమాదంలో ఉన్నామో చెప్పే వాస్తవ సూచీలు. ఎగ్జాంపుల్ ఢిల్లీనే తీసుకోండి. అక్కడ ఊపిరితిత్తుల నిండా ఊపిరి తీసుకుంటే ప్రాణాలు పోయే పరిస్థితి. ఢిల్లీలో గాలి నాణ్యత మంగళవారం (డిసెంబర్ 16, 2025) 380 పాయింట్లు నమోదైంది. ఇది 'వెరీ పూర్' కేటగిరీ.

మార్జినల్ ఇంప్రూవ్‌మెంట్" 4 అమలు చేసిన తర్వాత కూడా ఈస్థాయిలో గాలి నాణ్యత పడిపోవడం ఢిల్లీ వాసులను మరింత కలవరపెడుతోంది. ఆదివారం (డిసెంబర్ 14, 2025) కొన్ని మానిటరింగ్ స్టేషన్లలో 450 కంటే ఎక్కువగా నమోదవగా, శనివారం 430, సోమవారం 449 వరకు పెరిగింది. 301-400 మధ్య 'వెరీ పూర్' కేటగిరీ కాగా 401-500 మధ్య 'సీవియర్'గా ఉంటుంది. 2024లో ది లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం దీర్ఘకాలం ఎయిర్ పొల్యూషన్ వల్ల భారత్‌లో ఏటా సుమారు 1.5 మిలియన్ మంది చనిపోతున్నారు. 2025లో నివేదికలో భారత ప్రజలు సగటు జీవితకాలం 3.5 సంవత్సరాలు తగ్గతూ వస్తోంది. దేశంలో 46% మంది జనం 2.5 ప్రమాణాలను మించి ఉన్న ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ నోయిడా ప్రాంతమైతే అత్యంత ప్రమాదకరంగా మారింది. అక్కడి ప్రజలు సుమారు ఐదేళ్ల జీవనకాలాన్ని కోల్పోతున్నారని నివేదిక తెలిపింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ గాలి నాణ్యత 5 మైక్రో గ్రాంఫర్ క్యూబిక్ మీటర్‌గా సెట్ చేసింది. ఇలా తక్కువ కాలుష్య ప్రాంతాల్లో సగటు జీవితకాలం సుమారు 9 నెలలు పెరుగుతుంది. ప్రమాణాలతో, ఢిల్లీ-ఎన్‌సీఆర్ నివాసితుల జీవితకాలం సుమారు 8.2 సంవత్సరాలు కోల్పోతున్నారు. పైగా మన దగ్గర వాయు కాలుష్యం ద్వారా చనిపోతున్నవారి మరణాలు నమోదు స్పష్టంగా లేదు. దీనికి కారణం వ్యవస్థాపక పద్ధతులు లేకపోవడం. ప్రపంచవ్యాప్తంగా వాయు కాలుష్యం రెండవ ప్రధాన రిస్క్ ఫ్యాక్టర్‌గా ఉంది. బీపీ తర్వాత వాయు కాలుష్యమే మనుషుల ఆయుష్షును సగానికి తగ్గించేస్తోందంటున్నారు నిపుణులు. %హ్ఫ్వ శీట +శ్రీశీఝ్శ్రీ ాఅతీ%-2025 నివేదిక ప్రకారం, 2023లో ప్రపంచవ్యాప్తంగా 7.9 మిలియన్ మంది వాయు కాలుష్యంతోనే మరణించారు. అంటే ఎనిమిది మందిలో ఒక్కరు వాయు కాలుష్యంతోనే ప్రాణాలు వదులుతున్నారు. ప్రస్తుతం ఢిల్లీ హాస్పిటల్‌లలో ఊపిరితిత్తుల సమస్యలతో, కంటి ఇర్రిటేషన్‌తో వచ్చిన రోగుల సంఖ్య పెరిగింది. దేశ రాజధాని గ్యాస్ చాంబర్ గా మారింది. ఎయిర్ ప్యూరిఫైర్లు తాత్కాలికంగా సమస్యను తగ్గించినా, దీర్ఘకాలికంగా వాయు కాలుష్యం నుంచి గట్టెక్కాలంటే ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు వైద్య నిపుణులు. ప్రస్తుత పరిస్థితుల్లో ఢిల్లీలో బయట తిరగకుండా ఉంటేనే మంచిదని, అత్యవసరమైతే 95 మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు కేవలం గాలి కాలుష్యంతోనే లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవడం అంటే భవిష్యత్తులో ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపే అతిపెద్ద సమస్య. చిన్నపిల్లలు, వృద్ధులు, హృద్రోగులు, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్నవారిపై అత్యధిక ప్రభావం ఉంటుంది. ఇది కేవలం సీజనల్ సమస్యే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్య, ఆర్థిక సామాజిక సవాల్. ప్రజలు- ప్రభుత్వం కలిసి కాలుష్య నియంత్రణకు పనిచేయకుంటే ఢిల్లీ-ఎన్‌సీఆర్ భవిష్యత్తు మరింత ప్రమాదకరంగా మారుతుందంటున్నారు నిపుణులు.

## రాత్రి పడుకునే ముందు ఒక్క లవంగం తిన్నారనుకోండి.. ఇక..



లవంగాలు కేవలం సుగంధ ద్రవ్యాలు మాత్రమే కావు, ఆరోగ్యానికి మేలు చేసే ఔషధ గుణాల గని. రాత్రి పడుకునే ముందు లవంగాలు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తూ, జలుబు, దగ్గు, నోటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా ఇవి తోడ్పడతాయి. అత్యంత ముఖ్యమైన సుగంధ ద్రవ్యాలలో ఒకటైన లవంగాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వైద్య నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ రోజు తెలుసుకుందాం. లవంగాలు ఆహారానికి రుచిని మాత్రమే కాకుండా, వాటిలోని ఔషధ గుణాలతో మన ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు లవంగాలు తీసుకోవడం లేదా లవంగం నీరు తాగడం వల్ల శరీరంలో అనేక సానుకూల మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. పడుకునే ముందు లవంగాలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు సూపర్‌గా మెరుగుపడుతుంది. ఇది అజీర్ణం, ఉబ్బరం వంటి సాధారణ జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. లవంగాలలో ఉండే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా, ఇవి శ్వాసవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో, అలాగే నోటి ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. లవంగాలు ఫైబర్, మాంగనీస్, పొటాషియం, కాల్షియం, విటమిన్ కె వంటి ఖనిజాలు, విటమిన్లతో పాటు ఫ్లేవనాయిడ్స్, యూజినాల్ వంటి ముఖ్యమైన కర్బన సమ్మేళనాలను కలిగి ఉంటాయి. అందుకే ఆయుర్వేద నిపుణులు రాత్రి నిద్రపోయే ముందు లవంగాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. లవంగాలు మెదడును ప్రశాంతపరిచే సహజ పదార్థాలను కలిగి ఉంటాయి. వీటిని తినడం వల్ల ఒత్తిడి తగ్గి, మంచి గాఢమైన నిద్రను పొందడానికి సహాయపడుతుంది. లవంగాలలోని ఔషధ గుణాలు శరీరం నుండి విషాన్ని సులభంగా తొలగించడంలో కూడా తోడ్పడతాయి. జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారికి లవంగాలు ఉపశమనం కలిగిస్తాయి. వీటిలోని వెచ్చదనం, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు గొంతు నొప్పి, దగ్గు, జలుబు, కఫం వంటి సమస్యల నుండి త్వరగా విముక్తి కలిగిస్తాయని చెబుతారు. నోటి ఆరోగ్యం విషయానికి వస్తే, లవంగాలు నమలడం వల్ల దుర్వాసన తగ్గుతుంది. ఇది పంటి నొప్పి నుండి తక్షణ ఉపశమనాన్ని అందించి, ఆరోగ్యకరమైన నోటిని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా లవంగాలు మేలు చేస్తాయి. లవంగం నీరు శరీరంలో రక్త ప్రసరణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడి, తద్వారా గుండె పనితీరును కూడా తోడ్పడుతుంది. లవంగాల నీటిని తయారుచేయడం చాలా సులభం. ముందుగా ఒక కప్పు నీటిలో మూడు లేదా నాలుగు లవంగాలను కలిపి ఉంచండి. నానబెట్టిన లవంగాలను మీడియం మంట మీద ఐదు నిమిషాలు మరిగించండి. ఆ తర్వాత నీటిని చల్లబరచండి. పడుకునే 30 నిమిషాల ముందు ఈ నీటిని పరిమిత పరిమాణంలో తాగాలి. అయితే లవంగాలు వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి కావున, వీటిని తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది. అలాగే, ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లవంగాలను ఆహారంలో చేర్చుకునే ముందు వైద్యులను సంప్రదించడం ఇంకా ఉత్తమం.

## శీతాకాలపు చర్మ సౌందర్యం..


## రోజూ స్నానానికి ముందే ఇలా చేస్తే.. మిలమిల మెరవాల్సిందే!











శీతాకాలంలో జలుబు, దగ్గు వంటి ఆరోగ్య సమస్యతో పాటు చర్మ సంబంధిత సమస్యలు కూడా వస్తాయి. అవును, శీతాకాలంలో చాలా మంది చర్మం పొడిబారడం, ముడతలు వంటి సమయస్యలను ఎదుర్కొంటారు. వీటి పరిష్కారానికి జనాలు అనేక క్రీమ్స్ వాడుతుంటారు. కానీ ఇవేవి వాడకుండానే కొన్ని చిట్కాల ద్వారా ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అదెలానో తెలుసుకుందాం పదండి.

చలికాలం వచ్చిందంటే చాలు చర్మం పొడిబారడం, ముడతలు పడడం జరుగుతుంది. ఇది చాలా చికాకును కలిగిస్తుంది.కాబట్టి మీరు శీతాకాలంలో చర్మాన్ని సంరక్షించుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం చాలా మంది చర్మానికి బాడీ లోషన్లు, వివిధ ఉత్పత్తులను వాడుతారు. కానీ ఇవి కాస్త ఖర్చుతో కూడుకున్న పనులు. కాబట్టి ఇందుకోసం మీరు కొన్ని సులభమైన చిట్కాలను ఉపయోగించవచ్చు.

**1 / 5**

చలికాలంలో మీ చర్మం పొడిబారకుడా ఉండాలంటే మీరు రోజూ స్నానం చేసే ముందు ఈ నూనెతో శరీరాన్ని మసాజ్ చేసుకోవాలి. దీని వల్ల మీ చర్మం మెరుపుతో పాటు పొరిబాడకుండా ఉటుంది. అవును నువ్వుల నూనెతో శరీరాన్ని మసాజ్ చేయడం వల్ల చర్మం మరింత మెరుస్తుంది. కాబట్టి నువ్వుల నూనెను శరీరానికి రాసుకోవడం కలిగి ఇతర ప్రయోజనాలను కూడా ఇక్కడ తెలుసుకుందాం.

**2 / 5**

మెరిసే చర్మం: స్నానం చేసే ముందు, నువ్వుల నూనెతో మీ శరీరానికి తేలికపాటి మసాజ్ చేసేకోవడం ద్వారా మీ చర్మం ప్రకాశ వంతంగా మెరుస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మెరుగుపరుస్తుంది. అంతేకాదు ఇలా చేయడం ద్వారా శరీరం, మనస్సు రెండూ రిఫ్రెష్ అవుతాయి.

**3 / 5**

స్నానానికి ముందు ఈ నూనెతో శరీరమంతా సున్నితంగా మసాజ్ చేయడం వల్ల చర్మం తేమగా ఉంటుంది, ఇది చర్మం పొడిబారడం నుండి ఉపశమనం కలిగిస్తుంది. చలి వాతావరణంలోని అనేక సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి, ప్రతిరోజూ స్నానానికి ముందు నువ్వుల నూనెను శరీరానికి అప్లై చేసి 10-15 నిమిషాలు మసాజ్ చేయండి, తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయండి. ఇది శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మనస్సును కూడా రిఫ్రెష్ చేస్తుంది.

**4 / 5**

నువ్వుల నూనెలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఈ, ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఈ నూనెతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది, కండరాలు బలపడతాయి. అలాగే, ఈ నూనెతో క్రమం తప్పకుండా మసాజ్ చేయడం వల్ల కీళ్ల నొప్పులు, అలసట, ఒత్తిడి తగ్గుతుంది.

## వ్యాపార దిగ్గజం శశి రుయా కన్నుమూత



ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎస్సార్ గ్రూప్ సహ వ్యవస్థాపకుడు శశి రుయా కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 81 ఏళ్లు. వృద్ధాప్య కారణాలతో మంగళవారం ఉదయం మృతి చెందారు. దిగ్గజ వ్యాపారవేత్త మరణం పట్ల ఎస్సార్ గ్రూప్ సంతాపం ప్రకటించింది. 'శశికాంత్ రుయా మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము. సమాజ అభ్యున్నతి, దాతృత్వం పట్ల తిరుగులేని నిబద్ధతతో ఆయన సేవలు అందించారు. ఆయన జీవిత కాలంలో లక్షలాది మందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో మార్పునకు కారణమయ్యారు' అని ఓ ప్రకటనలో తెలిపింది. రుయా మరణవార్త తెలుసుకున్న పలువురు వ్యాపారవేత్తలు, దిగ్గజాలు ఆయనకు సంతాపం తెలుపుతున్నారు. శశి రుయా.. 1943లో జన్మించారు. 1969లో తన సోదరుడు రవి రుయాతో కలిసి ఎస్సార్ గ్రూప్‌ను స్థాపించారు. అతి తక్కువ సమయంలోనే తమ సేవలను అనేక రంగాల్లోకి విస్తరించారు. ఇక ఈ గ్రూప్ చేపట్టిన మొదటి ప్రాజెక్ట్ మద్రాస్ పోర్ట్ ట్రస్ట్ ఔటర్ బ్రేక్ వాటర్ నిర్మాణం. వీరి ప్రాజెక్టుల్లో ఇది ప్రధానమైంది. అప్పట్లో ఈ ప్రాజెక్ట్ విలువ రూ.2.5 కోట్లు. ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేయడంతో ఎస్సార్ గ్రూప్‌నకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఆతర్వాత డబుల్ బ్రిడ్జీలు, భారీ వంతెనలు, పవర్ ప్లాంట్‌లతో సహా అనేక ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఈ సంస్థ నిర్మించింది. 1980వ దశకంలో ఎస్సార్ అనేక చమురు, గ్యాస్ ఆస్తులను కొనుగోలు చేయడంతో ఇంధన రంగంలోకి విస్తరించింది. 1990 ల్లో స్టీల్, టెలికమ్యూనికేషన్స్ విభాగంలోకి అడుగుపెట్టింది.


## అంబర్ రెసోజెట్ 250 కోట్ల పెట్టుబడి

amber Resojet

పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్ %-% రెసోజెట్' రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి సోమవారం సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలుసుకొని ఈ పెట్టుబడి ప్రతిపాదనను వివరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ..రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు, అలాగే అంబర్-రెసోజెట్ సంస్థకు కూడా ప్రభుత్వపరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. వచ్చే మూడేండ్లలో రూ.250 కోట్ల పెట్టుబడితో ప్లాంట్‌ను నెలకొల్పడంతో ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని మంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్‌ను గమ్యస్థానంగా ఎంచుకున్నదని, ఇక్కడ త్వరలోనే అత్యాధునిక పీసీబీ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నదన్నారు.

## వడ్డీపై ఆదాయ పన్ను వద్దు

### నిర్మాణ రంగాభివృద్ధి కోసం గృహ రుణాలపై కేంద్రాన్ని కోరుతున్న క్రెడాయ్




గృహ రుణాలపై చెల్లించే వడ్డీకి పూర్తిగా ఆదాయ పన్ను (ఐటీ) మినహాయింపునివ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని రియల్టర్ల సంఘం క్రెడాయ్ కోరింది. ఈ ప్రోత్సాహకం మధ్యతరగతి వర్గాల్లో ఇండ్ల కొనుగోళ్లను పెంచగలదని, అది యావత్ నిర్మాణ రంగాభివృద్ధికి దోహదం చేయగలదని అభిప్రాయపడింది. ప్రస్తుతం గృహ రుణాలపై వార్షిక వడ్డీ చెల్లింపులు రూ.2 లక్షలదాకే ఉంటే ఐటీ చట్టంలోని సెక్షన్ 24 కింద రుణ గ్రహీతలకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తున్నది. అది దాటితే మాత్రం వర్తిస్తున్నది. దీంతో ఈ లిమిట్‌ను తొలగించాలని క్రెడాయ్ అంటున్నది. క్రెడాయ్ ఏర్పాటై 25 ఏండ్లు పూర్తయిన నేపథ్యంలో సోమవారం దాని అధ్యక్షుడు బొమాన్ ఇరానీ ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగానే పైవిధంగా డిమాండ్ చేశారు.

**అఫర్డబుల్ హౌజింగ్‌పై..**

సరసమైన ధర (అఫర్డబుల్)ల్లో లభించే నివాసాల విలువను రూ.45 లక్షల నుంచి రూ.75-80 లక్షలకు పెంచాలని కూడా ఇరానీ డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఈ శ్రేణి గృహాలపై 1 శాతం వస్తు సేవల పన్ను (జీఎస్టీ)నే వేయాలన్నారు. ప్రస్తుతం రూ.45 లక్షలలోపు ఖర్చవుతున్న ఇండ్లపై జీఎస్టీ 1 శాతంగానే ఉన్నది. ఆ పై విలువ కలిగిన ఇండ్లకు 5 శాతం జీఎస్టీ పడుతున్నది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కూడా రావట్లేదని డెవలపర్లు అంటున్నారు. దీంతో అఫర్డబుల్ హౌజింగ్ నిర్వచనాన్ని సవరించాలని క్రెడాయ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. 2017లో ఈ నిర్వచనం వచ్చింది. రూ.45 లక్షల వ్యయంతో నిర్మించే ఇండ్లను ఈ కేటగిరీలో చేర్చారు. అయితే అప్పటితో పోల్చితే ఇప్పుడు అన్నింటి ధరలు పెరిగాయని, కాబట్టి రూ.75-80 లక్షల ఖర్చుతో నిర్మించే నివాసాలన్నింటినీ అఫర్డబుల్ హౌజింగ్‌లోకే చేర్చాలని రియల్టర్లు డిమాండ్ చేస్తున్నారు. దీనివల్ల జీఎస్టీ భారం తగ్గుతుందని, ఇండ్ల కొనుగోలుదారులకు లాభిస్తుందని చెప్తున్నారు. భారతీయ రియల్ ఎస్టేట్ డెవలపర్ల సంఘ సమాఖ్య (క్రెడాయ్) 1999లో ఏర్పాటైంది. దేశవ్యాప్తంగా ఇందులో 13వేలకుపైగా సభ్యులున్నారు.

## మొబైల్, ల్యాప్‌టాప్, టీవీలపై 75% వరకు తగ్గింపు ఫ్లిప్‌కార్ట్‌లో మరో సూపర్ సేల్




ఫ్లిప్‌కార్ట్‌లో రకరకాల ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఒకదాని తర్వాత ఒకటి ఆఫర్లు వస్తునే ఉంటాయి. ఇటీవల బిగ్‌బిలియన్ సేల్ జరిగిన విషయం తెలిసిందే. ఈ సేల్ మిస్ అయిన వారికి తాజాగా మరో బంపర్ సేల్‌తో ముందుకు వచ్చింది ఫ్లిప్‌కార్ట్.. బిగ్ బిలియన్ డేస్ సేల్ నుండి మీకు ఇష్టమైన స్మార్ట్‌ఫోన్ లేదా గాడ్జెట్‌ను పొందే అవకాశాన్ని మీరు కోల్పోయినట్లయితే, ఫ్లిప్‌కార్ట్ మీ కోసం మరో గొప్ప అవకాశాన్ని అందించింది. ఎందుకంటే ఈ-కామర్స్ సైట్ ఫ్లిప్‌కార్ట్‌లో బ్లాక్ ఫ్రైడే సేల్ ప్రారంభమైంది. లో నవంబర్ 24 నుండి ప్రారంభమైన ఈ సేల్ నవంబర్ 29 వరకు కొనసాగుతుంది. ఈ సేల్ టీజర్ ఇప్పుడు ఇ-కామర్స్ సైట్‌లో ప్రత్యక్ష ప్రసారం అవుతోంది. ఈ సేల్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

**బ్లాక్ ఫ్రైడే సేల్ 2024లో బ్యాంక్ తగ్గింపులు**

సేల్ సమయంలో కస్టమర్లు, యాక్సిస్ బ్యాంక్ కార్డ్‌లపై 10 శాతం తక్షణ తగ్గింపును పొందవచ్చు. ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు 5% తగ్గింపు లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ ఫ్రైడే సేల్ సమయంలో మీరు ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ గాడ్జెట్‌లపై 80 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. బ్లాక్ ఫ్రైడే సేల్‌లో ఫ్యాషన్‌పై 50 నుంచి 80 శాతం తగ్గింపు, గృహోపకరణాలపై 80 శాతం తగ్గింపు, టీవీలు, ఇతర ఉపకరణాలపై 75 శాతం తగ్గింపు ఇస్తోంది. దీనితో పాటు, బ్లూటూత్ నెక్‌బ్యాండ్‌లను రూ. 699 కంటే తక్కువగా కొనుగోలు చేయవచ్చు. అయితే స్మార్ట్‌వాచ్‌లను రూ.1,099 కంటే తక్కువకు కొనుగోలు చేయవచ్చు. ఫ్లిప్‌కార్ట్‌లో బ్లాక్ ఫ్రైడే సేల్‌లో ఎలక్ట్రానిక్స్‌పై 80 శాతం తగ్గింపు ఉంది. ల్యాప్‌టాప్‌పై ఆకర్షణీయమైన తగ్గింపు కూడా ఉంది. మీరు సేల్‌లో ల్యాప్‌టాప్‌ను రూ.9,990కి కొనుగోలు చేయవచ్చు. సేల్‌లో ఛార్జర్, కీబోర్డ్, మౌస్ రూ. 89కి అందుబాటులో ఉన్నాయి. సేల్‌లో మానిటర్లు సరసమైన ధరలో లభిస్తాయి. ఈ మానిటర్లు రూ. 3,999 ధర నుండి ప్రారంభమవుతాయి. బ్లాక్ ఫ్రైడే సేల్‌లో మీరు 85 మరియు వంటి ప్రముఖ స్మార్ట్‌ఫోన్‌లను చాలా తక్కువ ధరలకు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది.

# మళ్లీ 80 వేల పైకి సెన్సెక్స్



### ఒక్క శాతానికిపైగా లాభపడిన సూచీ
### 314 పాయింట్లు అధికమైన నిఫ్టీ

ముంబై, నవంబర్ 25: దేశీయ స్టాక్ మార్కెట్లు రివ్వున ఎగిశాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి సంకీర్ణ ప్రభుత్వం బంపర్‌మెజార్టీతో విజయసాధించడంతో సూచీలు కదంతొక్కాయి. వీటికితోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు సూచీల్లో మరింత జోష్ పెంచింది. లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఒకదశలో రెండు శాతం వరకు లాభపడ్డాయి. క్యాపిటల్ గూడ్స్, ఎనర్జీ, బ్యాంకింగ్ రంగ షేర్ల మదుపరులను కొనుగోళ్లవైపు నడిపించాయి. ఫలితంగా ఇంట్రాడేలో 1,400 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 80 వేల పాయింట్ల మైలురాయిని మరోసారి అధిగమించింది. చివరకు 992.74 పాయింట్లు లేదా 1.25 శాతం లాభపడి 80,109.85 వద్ద నిలిచింది. 2,697 షేర్లు లాభపడగా, 1,352 సూచీలు పతనం చెందాయి. మరో సూచీ నిఫ్టీ 314.65 పాయింట్లు లేదా 1.32 శాతం ఎగబాకి 24,221.90 వద్ద స్థిరపడింది.

**మిశ్రమంగా అదానీ షేర్లు**

అదానీ గ్రూపునకు చెందిన షేర్లు మిశ్రమంగా ట్రేడయ్యాయి. ఫ్రెంచ్‌కు చెందిన టోటల్‌ఎనర్జీ..అదానీ గ్రూపులో పెట్టుబడులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో అదానీ గ్రీన్ ఎనర్జీ షేరు ఏకంగా 8 శాతం నష్టపోయింది. దీంతోపాటు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.78 శాతం నష్టపోగా, అదానీ పవర్ 3.02 శాతం, ఎన్డీటీవీ 2.07 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 1.43 శాతం చొప్పున నష్టపోయాయి. కానీ, అదానీ పోర్ట్స్ 2.55 శాతం అధికమవగా, ఏసీసీ 2.54 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.26 శాతం, అదానీ విల్మార్ 1.81 శాతం, అంబుజా సిమెంట్ స్వల్పంగా లాభపడింది. ఎల్అండ్‌టీ షేరు అత్యధికంగా 4.13 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎస్బీఐ, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్, రిలయన్స్, కొటక్ బ్యాంక్, టీసీఎస్, హెచ్‌యూఎల్, యాక్సిస్ బ్యాంక్, మహీంద్రాఅండ్ మహీంద్రాలు ఒక్క శాతానికి పైగా లాభపడ్డాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, టాటా మోటర్స్, అల్ట్రాటెక్ సిమెంట్, భారతీఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా స్టీల్, నెస్లె, సన్‌ఫార్మా, ఐటీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మారుతిలు నష్టపోయాయి. రంగాలవారీగా ఇండస్ట్రీయల్స్ 3.29 శాతం, క్యాపిటల్ గూడ్స్ 3.27 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 3.26 శాతం, ఎనర్జీ 2.56 శాతం, రియల్టీ 2.22 శాతం, బ్యాంకింగ్ 2.06 శాతం, ఆర్థిక సేవలు 1.89 శాతం, హెల్త్‌కేర్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించింది.

**పెరిగిన 14 లక్షల కోట్ల సంపద**

స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో మదుపరులు తడిసిముద్దవుతున్నారు. గత కొన్నాళ్లుగా నష్టాల్లో పయనించిన సూచీలు రికార్డు స్థాయిలో లాభపడటంతో మదుపరులు సంపద లక్షల కోట్ల స్థాయిలో పెరిగింది. గత వరుస రెండు సెషన్లలో మదుపరుల సంపద రూ.14.20 లక్షల కోట్ల మేర పెరిగింది. దీంతో బీఎస్ఈలో లిస్టయిన సంస్థల మార్కెట్ విలువ రూ.14,20,004.4 కోట్లు పెరిగి రూ.4,39,58,912.41 కోట్లు(5.22 ట్రిలియన్ డాలర్లు) చేరుకున్నది.

# ఎఫ్‌డీలను ముందుగా తీసుకుంటే ఇంత నష్టమా బ్యాంకులు విధించే చార్జీలు ఇవే



సురక్షితమైన, లాభదాయకమైన పెట్టుబడి మార్గాలలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్ డీలు) ముందు వరుసలో ఉంటాయి. వివిధ బ్యాంకులు అందించే ఎఫ్ డీ పథకాలను అందరూ విశ్వసిస్తారు. గ్రామీణుల నుంచి నగర ప్రజల వరకూ వీటిలో డబ్బులను పెట్టుబడి పెడతారు. పిల్లల పుట్టగానే వారి మీద డిపాజిట్ చేస్తారు. వారు పెరిగి పెద్దవారైన తర్వాత చదువులు, పెళ్లిళ్ల కోసం ఆ డబ్బును వినియోగిస్తారు. మన సమాజంలో ఎఫ్ డీలకు అంతటి ప్రాధాన్యం ఉంది. నిర్ణీత సమయానికి వడ్డీతో కలిపి పెట్టుబడిని తిరిగి తీసుకునే అవకాశం ఉండటం, మార్కెట్ ఒడిదొడుకులతో సంబంధం లేకపోవడమే ఎఫ్ డీల మనుగడకు ప్రధాన కారణం. అయితే నిర్ణీత కాలవ్యవధి కంటే ముందుగానే ఎఫ్ డీలో డబ్బులు తీసుకుంటే ఏమవుతుంది. బ్యాంకులు ఏమైనా చార్జీలు వసూలు చేస్తాయా అనే విషయాన్ని తెలుసుకుందాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగానికి చెందిన అన్ని బ్యాంకుల్లో ఎఫ్ డీ పథకాలు అమలవుతున్నాయి. ఖాతాదారులను ఆకట్టుకునేందుకు ఆయా బ్యాంకులు తమ నిబంధనల మేరకు వడ్డీరేట్లను అమలు చేస్తాయి. ఇది బ్యాంకుల వారీగా మారుతుంది. సాధారణ ఖాతాదారులకు, సీనియర్ సిటిజన్లకు, సూపర్ సీనియర్ సిటిజన్లకు వేర్వేరు వడ్డీరేట్లు అమలవుతాయి. కాబట్టి సురక్షితమైన, నమ్మకమైన, వడ్డీ ఎక్కువ ఇచ్చే బ్యాంకును ఎంపిక చేసుకుని డబ్బులను డిపాజిట్ చేయాలి. ఎఫ్ డీకి నిర్ణీత కాలవ్యవధి ముగిసిన తర్వాత వడ్డీతో కలిపి అసలును చేతికిచ్చేస్తారు. కానీ అత్యవసర పరిస్థితులు, అవసరాల తదితర వాటి కోసం ముందుగానే ఎఫ్ డీని రద్దు చేయాలనుకుంటే బ్యాంకులు వసూలు చేసే చార్జీలు ఈ కింద తెలిపిన విధంగా ఉంటాయి. మెచ్యూరిటీ తేదీ కన్నా ముందుగానే ఎఫ్ డీని రద్దు చేసుకుంటే దాన్ని ముందస్తు ఉపసంహరణ అంటారు. దీనికి బ్యాంకులు సాధారణంగా పెనాల్టీని విధిస్తాయి. ఇది చివరి వడ్డీ చెల్లింపు నుంచి కట్ చేస్తాయి. లేకపోతే పెట్టుబడిని తిరిగి ఇచ్చేటప్పుడు తీసి వేస్తాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో ఎఫ్ డీలను ముందస్తుగా ఉపసంహరించుకుంటే రూ.5 లక్షల లోపు డిపాజిట్లపై 0.50 శాతం పెనాల్టీ విధిస్తారు. అంతకంటే ఎక్కువ డిపాజిట్లపై ఒక శాతం వసూలు చేస్తారు. ఇక ఏడు రోజుల లోపు ఉపసంహరించుకున్న డిపాజిట్లపై వడ్డీ చెల్లించరు. ప్రముఖ ప్రైవేటు బ్యాంకు అయిన హెచ్ డీఎఫ్ సీలో ఎఫ్ డీ ఉపసంహరణపై పెనాల్టీ ఒక శాతం కన్నా తక్కువగా ఉంటుంది. ఆ సొమ్ము బ్యాంకులో ఉన్న కాలం ఆధారంగా ఎంత చార్జీ వసూలు చేయాలో నిర్ణయం తీసుకుంటారు. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఒక శాతం జరిమానా విధిస్తారు. చెల్లించాల్సిన వడ్డీ రేటు మైనస్ ఒక శాతం జరిమానాతో ఏది తక్కువైతే అది అమలు చేస్తారు. ఐసీఐసీఐ బ్యాంకులో ఎఫ్ డీల అకాల ఉపసంహరణకు 0.50 నుంచి ఒక శాతం చార్జీ వసూలు చేస్తారు. బ్యాంకులో ఉన్న డిపాజిట్ కాలవ్యవధిని బట్టి దాన్ని నిర్ణయిస్తారు. బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఎఫ్ డీలను 12 నెలల తర్వాత ఉపసంహరించుకుంటే ఎలాంటి జరిమానా ఉండదు. అంతకంటే ముందుగా రద్దు చేసుకుంటే 0.50 శాతం వసూలు చేస్తారు. కెనరా బ్యాంకులో డిపాజిట్ మొత్తం, ఉపసంహరణ కాలవ్యవధిని బట్టి 0.50 నుంచి ఒక శాతం చార్జీ కట్టించుకుంటారు. యస్ బ్యాంకులో అకాల ఉప సంహరణకు ఒక శాతం పెనాల్టీ విధిస్తారు. డిపాజిట్ సమయంలో వర్తించే వడ్డీరేటు, పెనాల్టీలో ఏది తక్కువ ఉంటే అది అమలు చేస్తారు.

# రూ.14.99 లక్షల కారు కేవలం రూ.5.35 లక్షలకే ఆఫర్ మిస్ చేసుకుంటే అంతే



కారు కొనుగోలు చేయాలనే ఆశ అందరికి ఉంటుంది. అది అందరికి సాధ్యం కాకపోవచ్చు. కానీ సామాన్యుడి కల నెరవేరాలంటే అది సెకండ్ హ్యాండ్ కేటగిరిలో సాధ్యమవుతుంది. తక్కువ ధరల్లో అద్భుతమైన కార్లు సొంతం చేసుకోవచ్చు. ఇక్కడ రూ.14.99 లక్షల కారును కేవలం రూ.5.35 లక్షలకే సొంతం చేసుకోవచ్చు.. హ్యుందాయ్ కి చెందిన ప్రసిద్ధ హ్యుందాయ్ క్రెటాను ఇష్టపడనివారంటూ ఉండరు. మీరు కూడా ఈ %ఆ% కొనుగోలు చేయాలనుకుంటే, మీ బడ్జెట్ రూ. 7 లక్షల వరకు మాత్రమే ఉంటే, ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు ఈ కారును రూ. 7 లక్షల కంటే తక్కువ ధరకు ఎలా కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్‌లో చాలా ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. ఇక్కడ ఉపయోగించిన కార్లను చాలా తక్కువ ధరలకు అంటే సెకండ్ హ్యాండ్‌లో మంచి కండీషన్ ఉన్న కార్లను కొనుగోలు చేయవచ్చు. డ్రూమ్, స్పిన్నీ, కార్స్24 వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో క్రెటా ఎంత ధరకు విక్రయించబడుతుందో తెలుసుకుందాం.

**హ్యుందాయ్ క్రెటా ఏ మోడల్?**

ఈ సెకండ్ హ్యాండ్ కారు 2017 మోడల్ కేవలం రూ.5 లక్షల 35 వేలకే అమ్ముడవుతున్నట్లు సమాచారం. డీజిల్ ఇంధన ఎంపికలో అందుబాటులో ఉన్న ఈ వాహనం సెక్టార్ 16 నోయిడా ప్రాంతంలో అందుబాటులో ఉంది. ఇది లో జాబితా చేయబడి ఉంది. మీరు ఈ డీజిల్ కారును ఢిల్లీ రిజిస్ట్రేషన్‌తో 10 సంవత్సరాల పాటు నడపవచ్చు. ఈ సందర్భంలో మీరు ఈ కారును 2027 వరకు నడపవచ్చు. ఈ కారుకు ఫస్ట్ ఓనర్ విక్రయిస్తున్నట్లు జాబితా ఉంది. ఈ కారు 70 వేల కిలోమీటర్లు నడిచింది. కొత్త క్రెటా డీజిల్ వేరియంట్ ధర రూ. 14,99,990 (ఎక్స్-షోరూమ్) ఉంది.ఈ సందర్భంగా మీరు కేవలం సగానికంటే తక్కువ ధరల్లో కొనుగోలు చేయవచ్చు. 24 సమాచారం ప్రకారం, సెకండ్ హ్యాండ్ హ్యుందాయ్ క్రెటా 2016 పెట్రోల్ వేరియంట్ రూ.6 లక్షల 15 వేలకు అందుబాటులో ఉంది. ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో అందుబాటులో ఉన్న ఈ కారు 88,094 కిలోమీటర్లు నడిచింది. హర్యానా రిజిస్ట్రేషన్. ఈ కారును సెకండ్ ఓనర్ విక్రయిస్తున్నట్లు జాబితాలో ఉంది. 1 డ్రూమ్ వెబ్‌సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం, హ్యుందాయ్ క్రెటా యొక్క 2016 డీజిల్ వేరియంట్ 6 లక్షల 15 వేల 625 రూపాయలకు అమ్ముడవుతోంది. ఈ %ఆ% 90 వేల కిలోమీటర్లు నడిచింది. మీరు ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలో ఈ కారును పొందుతారు.

**భారతదేశంలో హ్యుందాయ్ క్రెటా ధర:** ఈ హ్యుందాయ్ పెట్రోల్ మోడల్ ధర రూ. 10,99,900 (ఎక్స్-షోరూమ్) నుండి రూ. 20,14,900 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. మరోవైపు, డీజిల్ వేరియంట్ ధర రూ. 12,55,700 (ఎక్స్-షోరూమ్) నుండి రూ. 20,29,800 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. ఉపయోగించిన కారును కొనుగోలు చేసే ముందు, వాహనం అన్ని డాక్యుమెంట్లను చూసుకోవడం మంచిది. కారు కండీషన్ చెక్ చేయకుండా తీసుకోకండి. అన్ని విధాలుగా నచ్చిన తర్వాతే.. అది కూడా అన్ని డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయండి.

## వెయ్యి రూపాయలు తగ్గిన బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతో తెలుసా



పరుగులు పెట్టిన బంగారం ధరలు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతున్న బంగారం ధరలు ప్రస్తుతం దిగి వస్తున్నాయి. తాజాగా నవంబర్ 26 మంగళవారం దేశీయంగా భారీగా తగ్గుముఖం పట్టింది. నిన్నటి ధరలతో పోల్చుకుంటే ఏకంగా వెయ్యి రూపాయల వరకు తగ్గింది. నిన్న ఇదే సమయానికి తులం బంగారం ధర రూ.79,630 ఉండగా, ప్రస్తుతం రూ.78,540 వద్ద కొనసాగుతోంది. అదే దాదాపుగా వెయ్యికిపైగా తగ్గిందన్నట్లు. ఈ రోజు ఉదయం 6 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో తగ్గవచ్చు.. పెరగవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

దేశంలో ప్రధాన నగరాల్లో ధరల వివరాలు...

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,140 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,690 వద్ద ఉంది.
ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద కొనసాగుతోంది.
చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.
కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,540 వద్ద ఉంది.

# గ్రేటర్ హైదరాబాద్ విస్తరణ ఓ కుట్ర!



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించాలని కొంతకాలంగా మీడియాకు లీకుల ద్వారా అనధికారిక ప్రకటనలు చేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్నంత పని చేసింది. ముందస్తు కసరత్తు, క్షేత్రస్థాయి పరిశీలన, శాస్త్రీయ అధ్యయనం లేకుండానే గ్రేటర్ హైదరాబాద్‌లోని 150 డివిజన్లతో పాటు శివారులోని 598 కౌన్సిలర్ కార్పొరేటర్ స్థానాలున్న 27 మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్‌లను 53 డివిజన్లుగా ఏర్పాటు చేస్తూ రాత్రికి రాత్రి విస్తరణ జీవోలు, డ్రాఫ్ట్ గెజిట్- 1167 జారీ చేసింది. దీంతో కేవలం 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న జీహెచ్ఎంసీ పరిధి అదనంగా 1332.9 పెరిగి సుమారు 1982.9 చ.కి.మీకు విస్తరిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇది చాలా అనైతికమైన, అశాస్త్రీయమైన నిర్ణయం. తెలంగాణకు గుండెకాయ లాంటి హైదరాబాద్ మహానగరంపై మోదీ, చంద్రబాబు కండ్లు పడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతంగా మార్చేందుకు రేవంత్ గురువు చంద్రబాబు, రేవంత్ బడేభాయ్ మోదీ కుట్రలు చేస్తున్నారు. ఇద్దరు కుట్రలకు రేవంత్‌ను పావుగా వాడుకుంటున్నారు. వారి కుట్రలకు తలొగ్గిన రేవంత్‌రెడ్డి హైదరాబాద్ విస్తరణ పేరుతో కొంతకాలంగా ప్రక్రియకు పూనుకున్నారు. సాధారణంగా జీహెచ్ఎంసీ విస్తరించాలి అనుకుంటే ప్రభుత్వం ముందస్తుగా ఎక్కడ నుంచి ఎక్కడి వరకు విస్తరించాలి. కలుస్తున్న ప్రజల జీవనాధారం, ప్రమాణాలు, ప్రజలపైపడే అదనపు భారం, మౌలిక వసతులు ఏస్థాయిలో ఉన్నాయి అనే విషయంతోపాటు ప్రజల, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తీసుకోవాలి. గతంలో మంత్రుల కమిటీ వేశారు. వాళ్లు మీటిం గ్ పెట్టింది లేదు, అభిప్రాయాలు తీసుకున్నదీ లేదు. వాళ్లేమి నివేదిక ఇచ్చారో ప్రజలకే కాదు, అధికారులకూ తెలియకపోవడం శోచనీయం.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌ను ఏ ప్రాతిపదికన విస్తరిస్తున్నారో కూడా బహిర్గతపర్చడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన సకల జనుల సర్వేను ప్రామాణికంగా తీసుకున్నారా? లేదంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన జనాభా సర్వేను ప్రామాణికంగా తీసుకున్నారా? 2011 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకున్నా రా? ఓటర్లను ప్రామాణికంగా తీసుకున్నారా? అనే విషయాలపై గోప్యత ఎందుకు? జీహెచ్ఎంసీ విస్తరణపై ఫైనల్ నోటిఫికేషన్, తుది గెజిట్ విడుదల చేయకుండానే వార్డుల విభజన చేయాల్సిన ఆవశ్యకత ఏమున్నదో స్పష్టత ఇవ్వడం లేదు. స్థానిక మున్సిపల్ కమిషనర్ల నుంచి సమాచారం తీసుకుంటున్నారు కానీ, తీసుకుంటున్న వ్యక్తి ఎవరో కూడా కమిషనర్లకు చెప్పడం లేదట. పూర్తిగా ప్రజల పన్నులతో పాలన నిర్వహించే పురపాలికను విస్తరించే వ్యవహారంలో అంత గోప్యత దేనికి. వార్డుల విభజనకు సంబంధించి అధికారులకు కూడా కనీసం మ్యాపులు ఇవ్వడం లేదంటే దీని వెనుక దాగి ఉన్న కుట్ర ఏమిటి మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశారు. స్థానికసంస్థలను బలోపేతం చేశారు. పాలనా వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. అభివృద్ధి వికేంద్రీకరణతో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ ఆవిష్కృతమైంది. అభివృద్ధికి నమూనాగా మారింది. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ మహానగరం బ్రాండ్ వ్యాల్యూ తగ్గకుండా బృహత్తర ప్రణాళికలు అమలు చేశారు. స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా తక్కువ కాలంలోనే 36 ఫ్లైఓవర్లను నిర్మించారు. ప్రపంచస్థాయి శాంతిభద్రతల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్, అమెరికా వైట్‌హౌస్‌ను తలపించేలా సచివాలయం, టీహబ్, తీగల వంతెన, చెరువుల సుందరీకరణతో పాటు విద్య, వైద్యం, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు శ్రీకారం చుట్టారు.

హైదరాబాద్‌లో ఏ రోడ్డు వెంట వెళ్లినా కేసీఆర్ చేసిన పనులు స్వాగతం పలుకుతాయి. కేసీఆర్ సారథ్యంలో అమలు చేసిన అభివృద్ధి సంస్కరణల ఫలితంగా హైదరాబాద్ దేశంలోనే ది బెస్ట్ లివబుల్ సిటీగా కీర్తి పొందింది. దేశ జీడీపీలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం, ఐటీ ఉత్పత్తుల్లో అగ్రగామిగా నిలిచింది. తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలుపడంతో పాటు హైదరాబాద్ ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. వాస్తవానికి హైదరాబాద్ ఒక చారిత్రక నగరం. దక్కన్ పీఠభూమిలో ఉన్న హైదరాబాద్ సురక్షితమైన ప్రాంతం. అందుకే రక్షణశాఖకు సంబంధించిన డీఆర్డీఎల్ (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ల్యాబొరేటరీ), బీడీఎల్ (భారత్ డైనమిక్ లిమిటెడ్, ఏవోసీ (ఇండియన్ ఆర్మీ ఆర్డినెన్స్ కాప్స్), ఈసీఐఎల్‌తో పాటు ఎన్ఎఫ్సీ, ఎఫ్సీఐ వంటి ముఖ్యమైన సంస్థలు ఇక్కడే ఉన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నిజాం సహకారంతో బ్రిటిష్ వారు హైదరాబాద్‌ను సైనిక స్థావరంగా వాడుకున్నారు. అందులో భాగంగానే యుద్ధ సామగ్రి తరలింపు, భద్రపర్చేందుకు హకీంపేట్ ఎయిర్‌పోర్టును స్థాపించారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ముందే హైదరాబాద్ రాష్ట్రంలో అసెంబ్లీ భవనం, ఓయూ, ఉస్మానియా దవాఖాన, హైకోర్టు, విమానాశ్రయం, కంటోన్మెంట్, అతిథి భవనాలు, డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర తాగునీటి వ్యవస్థ, సిమెంట్ రోడ్లు, డబుల్ డెక్కర్ బస్సులు, డీజిల్ రైళ్లు, రేడియో స్టేషన్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఒక పార్లమెంట్ భవనం మినహా దేశానికి ఏమేమి కావాలో అన్నీ హైదరాబాద్‌లో ఉన్నాయని సాక్షాత్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాడే ప్రకటించారు. ఇంత గొప్ప మహానగరం అభివృద్ధికి ఈ రోజు వరకు ఓ ప్రణాళికను ప్రకటించని రేవంత్ ప్రభుత్వం విస్తరణ ప్రక్రియను పరుగెత్తించడంలో పెద్ద కుట్ర దాగి ఉన్నది. ఇటీవల క్రమం తప్పకుండా చంద్రబాబు, రహస్యంగా మోదీ, షాలను కలుస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను దేశంలో పెద్ద నగరంగా ప్రాజెక్టు చేసి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చి దేశ రెండో రాజధానిగా కేంద్రం చేతిలో పెట్టేందుకు వేగంగా చర్యలు తీసుకుంటున్నారు. రేవంత్ క్యాబినెట్‌లోని మంత్రులకు మోదీ, చంద్రబాబు కనుసన్నల్లో జరుగుతున్న కుట్రలు అర్థం కావడం లేదు. వాళ్లకు అర్థమయ్యేలోపు హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతంగా మారే అవకాశం ఉన్నది. పాలకులకు చేతనైతే ప్రజలకు పాలనా సౌలభ్యం పెంచాలిగానీ వ్యవస్థను మరింత దూరం చేయొద్దు. హైదరాబాద్ కాబోయే కేంద్ర పాలిత ప్రాంతం కాబట్టి రేవంత్ ఎలాంటి శాస్త్రీయ, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే రాత్రికి రాత్రి జీవోలు, డ్రాఫ్ట్ గెజిట్లు జారీ చేసి కేంద్రానికి, చంద్రబాబుకు గిఫ్ట్ ఇచ్చేందుకు కంకణబద్ధుడై పని చేస్తున్నాడు.

వాస్తవానికి దేశంలోని కొన్ని ప్రధాన నగరాలను పరిశీలిస్తే రాజధాని ఢిల్లీని పాలనా సౌలభ్యం కోసం మూడు కేంద్రాలుగా విభజించారు. ఒకప్పుడు ఐదు నగరాలుగా ఉండేది. ప్రస్తుతం 1. మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ, 2.న్యూ ఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్, 3.ఢిల్లీ కంటోన్మెంట్ గా ఏర్పాటు చేశారు. అలాగే దేశ ఆర్థిక రాజధానిగా భావించే మహారాష్ట్ర రాజధాని ముంబైని రెండు పరిపాలన (1. బ్రిహాన్ (గ్రేటర్) ముంబై మున్సిపల్ కార్పొరేషన్. 2. నవీ ముంబై మున్సిపల్ కార్పొరేషన్) కేంద్రాలుగా విభజించారు. అంతెందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాజధాని బెంగళూర్‌ను సెప్టెంబర్‌లో సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఐదు (1. బెంగళూరు ఈస్ట్. 2. బెంగళూరు నార్త్. 3.బెంగళూరు వెస్ట్. 4.బెంగళూరు సౌత్. 5.బెంగళూరు సెంట్రల్) కేంద్రాలుగా ఏర్పాటు చేసి గ్రేటర్ బెంగళూరు అథారిటీ పరిధిలోకి తీసుకువచ్చింది. 1480 చ.కి.మీ విస్తీర్ణం గల కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జనసాంద్రతను 144 డివిజన్లుగా ఏర్పాటు చేశారు. 426 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ పరిధిలో 200 డివిజన్లు ఏర్పాటు చేసి ప్రజా ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించారు. అలాగే పరిశుభ్రతకు, అభివృద్ధికి చిరునామాగా భావించే ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 530 చదరపు కిలోమీటర్లు కాగా, 85 మున్సిపల్ డివిజన్లను అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**ఇలా హైదరాబాద్‌ను విస్తరించాలి**

అనుకున్నప్పుడు రేవంత్ ప్రభుత్వం కనీసం ప్రధాన నగరాల్లోనైనా అధ్యయనం చేయాలి? వాస్తవానికి హైదరాబాద్ మహా నగరం కూడా దేశంలోనే అతిపెద్ద నగరం కాబట్టి ఢిల్లీ, బెంగళూరు తరహాలో జీహెచ్ఎంసీని ఈస్ట్, వెస్ట్, సౌత్, నార్త్, సెంట్రల్ ఇలా ఐదు కార్పొరేషన్లు ఏర్పాటు చేయవచ్చు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పవర్ సెంట్రిక్ కోసం ప్రజల అభీష్టాలకు విరుద్ధంగా, అశాస్త్రీయంగా వార్డుల విభజన చేసి జీహెచ్ఎంసీని 300 వార్డులతో పెద్ద నగరంగా ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ప్రజలపై పన్నుల భారం పడుతుంది. పట్టణాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు తగ్గుతాయి. ప్రస్తుతం నగరీకరణ చెందుతున్న ప్రాంతాలను ఇప్పటికే అభివృద్ధి అయిన నగరంలో కలపడంతో శివారు ప్రాంతాల్లో అభివృ ద్ధి కుంటుపడుతుంది. జీహెచ్ఎంసీ విస్తరణ నిర్ణ యం ప్రజల మేలుకోసం కాదు. చంద్రబాబు, మో దీని సంతృప్తిపరిచేందుకు, పవర్ సెంట్రిక్ పాలన కోసం రేవంత్ తెలంగాణ ప్రజలకు చేస్తున్న మో సం. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలి. శివారు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అలాగే కొనసాగించాలి. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి.

# స్వయంగా కారునడుపుతూ.. ప్రధాని మోదీని మ్యూజియానికి తీసుకెళ్లిన జోర్డాన్ యువరాజు..



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటన సోమవారం మొదలైన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముందుగా జోర్డాన్ ను సందర్శించారు. సోమవారం సాయంత్రం అమ్మాన్ కు చేరుకున్నారు. అమ్మాన్ విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ స్వయంగా ప్రధాని మోదీకి స్వాగతం పలికి ప్రత్యేక గౌరవం కల్పించారు. తన పర్యటనలో భాగంగా ఇవాళ ప్రధాని మోదీ జోర్డాన్ మ్యూజియాన్ని సందర్శించారు. ఆ దేశ యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లా-2 స్వయంగా కారు నడుపుతూ మోదీని మ్యూజియానికి తీసుకెళ్లడం విశేషం. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ మ్యూజియం అమ్మాన్‌లోని రాస్ అల్ ఐన్ జిల్లాలో ఉంది. ఇది ఆ దేశంలోనే అతిపెద్ద మ్యూజియం. ఈ మ్యూజియంలో అత్యంత ముఖ్యమైన పురావస్తు, చారిత్రక కళాఖండాలను ప్రదర్శిస్తారు. ఇందులో 1.5 మిలియన్ సంవత్సరాల నాటి జంతువుల ఎముకలు, 9 వేల సంవత్సరాల నాటి ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన విగ్రహాలు ఉంటాయి. జోర్డాన్ పర్యటనకు వెళ్లే టూరిస్ట్‌లు ఈ మ్యూజియాన్ని తప్పకుండా సందర్శిస్తుంటారు.

# నొప్పులను లైట్ తీసుకోవద్దు.. మనం చేసే ఈ తప్పులతోనే యూరిక్ యాసిడ్ పెరుగుతుందట..




మన శరీరంలో ఉండే యూరిక్ ఆమ్లం తగ్గిన పెరిగితే.. ఆరోగ్య సమస్యలు తప్పవు. కీళ్ల నొప్పులు, కాళ్లు చేతుల వేళ్లలో వాపు.. కనిపిస్తుంది. మన ఆహారపు అలవాట్లు, రోజువారి లైఫ్ స్టైల్ శరీరంలో యూరిక్ ఆమ్లం పెరుగుదలకు దోహదపడుతుంది. సాధారణంగా మనకు ఈ యూరిక్ ఆమ్లం గురించి అవగాహన చాలా తక్కువ.. మన శరీరంలో ఉండే యూరిక్ ఆమ్లం తగ్గిన పెరిగితే.. ఆరోగ్య సమస్యలు తప్పవు. కీళ్ల నొప్పులు, కాళ్లు చేతుల వేళ్లలో వాపు.. కనిపిస్తుంది. మన ఆహారపు అలవాట్లు, రోజువారి లైఫ్ స్టైల్ శరీరంలో యూరిక్ ఆమ్లం పెరుగుదలకు దోహదపడుతుంది. సాధారణంగా మనకు ఈ యూరిక్ ఆమ్లం గురించి అవగాహన చాలా తక్కువ. పెరిగిన యూరిక్ ఆమ్లం వల్లే కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయని వైద్యులు చెబుతున్నప్పుడు.. ఇలాంటి ఒక ఆమ్లం మన శరీరంలో ఉంది అని మనం తెలుసుకుంటూ ఉంటాం. ఈ యూరిక్ ఆమ్లం పెరగడం వల్ల మూత్రపిండాలు పిత్తాశయంలో రాళ్లు ఏర్పడడం లాంటి సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. అయితే ఈ సమస్య కొన్ని లక్షణాల రూపంలో బయటపడుతూ ఉంటుంది. అవి ఏంటో తెలుసుకుందాం.. ఒళ్ళు నొప్పులు, లైట్ గా జ్వరం, పాదాలు మోకాళ్ళలో నొప్పులు, ఈ లక్షణాలు గమనించినప్పుడు బాడీలో యూరిక్ ఆసిడ్ ఎఫెక్ట్ ఉందని అర్థం చేసుకోవాలి. అయితే కొందరికి పుట్టుకతో ఈ ఎంజైమ్ లోపం ఉంటుంది. ఇలాంటి అరుదైన పరిస్థితి ఉన్న వారిలో యూరిక్ ఆమ్లం మోతాదు పెరుగుతూ ఉంటుంది. అలాగే ఈ ఆమ్లం పెరుగుదలకు ఇంకా చాలా కారణాలే ఉన్నాయి అవి ఏంటంటే.. కొంతమంది చాలా తక్కువ నీళ్లతో సరిపెట్టుకుంటుంటారు. సరిపడా నీళ్లు తాగని వారిలో డిహైడ్రేషన్ కారణంగా యూరిక్ యాసిడ్ మోతాదు పెరుగుతూ ఉంటుంది. మరికొంతమంది ఎక్కువ మాంసకృతులతో కూడిన ఆహారం తీసుకునే వాళ్ళలో కూడా ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారిలో కూడా యూరిక్ యాసిడ్ మోతాదు పెరుగుతుంటుంది. మధుమేహం ఉన్నవారు, అధిక రక్త ఫోటోతో బాధపడేవారు, మద్యపానం అలవాటు ఉన్నవారు, ఎకోస్ప్రేన్ మందులు వాడుతున్న వాళ్లలో యూరిక్ ఆసిడ్ మోతదు ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. అలాగే నీళ్లు తక్కువగా తాగే అలవాటు ఉన్న వాళ్లలో కూడా ఈ సమస్య పెరుగుతూ ఉంటుంది. కాబట్టి ఈ కోవలోకి చెందిన వాళ్లందరూ పెరిగిన యూరిక్ యాసిడ్ లక్షణాలైనా ఒళ్ళు నొప్పులు జ్వరం కీళ్లనొప్పులు లక్షణాలు బయట పడినప్పుడు అందుకు మూలకారణాన్ని ఎవరికి వారు గమనించుకుంటే మంచిది అని వైద్యులు చెప్తున్నారు. ఈ యూరిక్ ఆమ్లం అదుపులోకి వచ్చేవరకు మాంసాహారం మానేయడం మంచిదని, పప్పు ధాన్యాలు, మినప్పప్పు, రెడ్ కిడ్నీ జీన్స్ యూరిక్ ఆమ్లాన్ని పెంచుతాయి.. కాబట్టి వీటి వాడకం తగ్గించి కాలీఫ్లవర్ క్యాబేజీ లాంటివి తీసుకుంటూ ఉండాలి. వీటితోపాటు నట్స్ పాల ఉత్పత్తులు పాలు గుడ్లు తినొచ్చు. ఈ రకమైన ఫుడ్ తింటూ రోజువారి లైఫ్ లో నీళ్లు సరిపడా తాగుతున్నామా లేదా..? మాంసాహార ఎక్కువగా తీసుకుంటున్నామా.. అని ఎవరికి వారు కారణాలు గమనించుకొని జాగ్రత్త పడాలి అని వైద్యులు చెబుతున్నారు. రక్త పరీక్షతో శరీరంలో పెరిగిన యూరిక్ యాసిడ్ మోతాదులో తేలికగా గుర్తించవచ్చు. ఆ పెరిగిన మోతాదులను సమం చేయడం కోసం వైద్యులు సూచించే మాత్రలను వాడితే యూరిక్ యాసిడ్ అదుపులోకి వస్తుంది. యూరిక్ యాసిడ్ అదుపులో ఉండకపోతే శరీరంలో ఇన్ఫ్లమెంటరీ రెస్పాన్స్ సృష్టించి అన్ని అర్గాన్ లను ప్రభావితం చేయగలిగే సామర్థ్యం కలిగి ఉంటుంది. కాబట్టి దీంతో స్వల్ప అవస్తలే కాకుండా తీవ్ర జబ్బులకు దారితీస్తుంది. ఈ యురిక్ యాసిడ్ కొలెస్ట్రాల్ పెరుగుదలకు మూత్రపిండాల సమస్యలకు సంబంధం ఉంటుంది రక్తంలో కలిసి ఉండే యూరిక్ యాసిడ్ మోతాదు పెరిగితే అది మొదట స్ఫటికల్లా మారి తర్వాత రాళ్ల రూపం గా మారుతుంది.. ఏ అవయవంలో ఈ యాసిడ్ ఎక్కువగా చేరుకుంటే ఆ అవయవం ఎక్కువగా ప్రభావితం అవుతుంది. ఈ యూరిక్ యాసిడ్ పెరుగుదల ప్రభావం గుండె మీద కూడా పడుతుంది.. అలాగే ముద్ర పిండాల పనితీరు కాలేయం పీత్తాశయం పనితీరులు కూడా దెబ్బతిస్తాయి.కీళ్లతో పాటు మరిన్ని వ్యవస్థలు ప్రభావితం అవుతాయి ఈ పెరిగిన యూరిక్ ఆసిడ్ మోతాదు మధుమేహానికి కూడా దారితీస్తుంది..

# చేప గుడ్లతో బోలెడు లాభాలు.. దొరికితే మాత్రం.. మిస్ చేసుకోవద్దు..











మీరు చేపలను వివిధ రకాలుగా తినే ఉంటారు. కానీ మీరు ఎప్పుడైనా చేప గుడ్లు వండుకున్నారా? మీరు ఇంకా ఉడికించకపోతే, ఇప్పటి నుండి, మీరు చేపలు కొనడానికి వెళ్ళినప్పుడు, దానిలో చేప గుడ్లు ఉన్నాయా అని అడిగితే, దాన్ని మిస్ అవ్వకండి, కొనుక్కోండి, ఉడికించి తినండి. దీన్ని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, దానిలో ఏ పోషకాలు ఉన్నాయి. అది బరువు తగ్గడానికి మీకు సహాయపడుతుందని అంటున్నారు నిపుణులు.

విటమిన్ బి12, విటమిన్ డి అధికం: కేవలం 100 గ్రాముల చేప గుడ్లలో 10 నుండి 20 మైక్రోగ్రాముల విటమిన్ బి12 ఉంటుంది. కానీ మనకు రోజుకు ఎంత విటమిన్ బి12 అవసరమో మీకు తెలుసా? ఇది కేవలం 2:30 నుండి 3 మైక్రోగ్రాములు. 100 గ్రాముల చేప గుడ్లలో 200 నుండి 500 అంతర్జాతీయ యూనిట్ల విటమిన్ డి ఉంటుంది. మీ శరీరంలో ఇప్పటికే కొత్త మొత్తంలో విటమిన్ డి ఉంటే, మీరు మీ రోజువారీ విటమిన్ అవసరాన్ని కాంతి నుండి పొందవచ్చు మరియు అలాంటి ఆహారాల నుండి తీసుకోవచ్చు. మీకు విటమిన్ డి లోపం ఉంటే, మీరు 2000 నుండి 5000 వరకు ఆలోచించాల్సి రావచ్చు. మీ ఆహారంలో ఆహారాలను జోడించడంతో పాటు, వైద్య సలహా ప్రకారం అదనపు సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు.

**1 / 5**

చేప గుడ్లలో కేలరీలు: చేప గుడ్లలో శరీరానికి అవసరమైన మంచి కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. వాటిలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి . అన్ని రకాల చేప గుడ్లలో ఒకే రకమైన ప్రోటీన్. కొవ్వు ఉండవు. అందువల్ల, వాటి స్వభావాన్ని బట్టి కేలరీల పరిమాణం మారుతుంది. 100 గ్రాముల చేప గుడ్లలో 130 నుండి 250 కేలరీలు ఉండవచ్చు. ఇది గుడ్డులోని కొవ్వు పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని గుడ్లలో 7 గ్రాముల కొవ్వు ఉంటుంది. కొన్ని గుడ్లలో 20 గ్రాములు ఉండవచ్చు.

**2 / 5**

ఎలా తినాలి?: చేప గుడ్ల విషయానికొస్తే, మీరు వాటిని మీ చేపలను వేయించినట్లుగా నూనెలో వేయించకూడదు. మీరు వాటిని అలా తినేటప్పుడు, వాటి కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా, వాటిలోని ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు నాశనం అవుతాయి. అదనంగా, ఇది మంటను పెంచుతుంది. మీరు చేప గుడ్లను ఆవిరి చేసి ఉప్పు, ఇష్టమైన మసాలా దినుసులతో తినవచ్చు. కోడి గుడ్ల గుడ్డులోని తెల్లసొనను వేరు చేసి , వాటిని చేప గుడ్లతో బాగా కలపండి. అదనపు ఫైబర్ కోసం మీరు కొన్ని కూరగాయలను కూడా జోడించవచ్చు. ఆమ్లెట్ తయారు చేయవచ్చు. చేప గ్రేవీ తయారుచేసేటప్పుడు, మీరు ఈ చేప గుడ్లను మరిగే గ్రేవీలో చివరిగా వేసి, అవి ఉడికిన తర్వాత విడిగా తినవచ్చు. ఇందులో అన్ని పోషకాలు ఉంటాయి. కొంతమంది చేప గుడ్లను గుడ్లు వేయించినట్లుగానే తయారు చేస్తారు మరియు మీరు వాటిని అలాగే తినవచ్చు.

**3 / 5**

చేప గుడ్లు ఎవరు తినకూడదు?: చేప గుడ్లను సాధారణంగా అందరూ తినవచ్చు. కానీ అధిక యూరిక్ యాసిడ్ సమస్యలు ఉన్నవారు చేప గుడ్లకు దూరంగా ఉండటం మంచిది. అధిక యూరిక్ యాసిడ్ స్థాయిల వల్ల గౌట్ సమస్యలు ఉన్నవారు నెలకు ఒకటి కంటే ఎక్కువసార్లు చేప గుడ్లు తీసుకోకూడదు. ఎందుకంటే చేప గుడ్లలో ప్యూరిన్లు ఎక్కువగా ఉంటాయి, ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచుతుంది.

**4 / 5**

మనం గ్రహించని ఈ చేప గుడ్లలో మనం ప్రతిరోజూ తినే గుడ్లలో లభించే పోషకాలు ఉంటాయి. అదనంగా, వాటిలో ఒమేగా ఉంటుంది. ఇవి అన్ని సమయాల్లో దొరకవు. కాబట్టి, ఇది అందుబాటులో ఉన్నప్పుడల్లా మీ ఆహారంలో చేర్చుకోవడానికి ప్రయత్నించండి అని డాక్టర్ సంతోష్ జాకబ్ చెప్పారు.

# గర్జించని ఉత్పాదక సింహం



ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకే ఓ సింహాన్ని తెరమీదకు తెచ్చారు. యంత్రభాగాలతో నిండిన లోహపు సింహం బొమ్మను 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రతీకగా రూపొందించారు. భారత స్వదేశీ తయారీ రంగాన్ని ఉరుకులు పరుగుల మీద ఉద్ధరిస్తామనేది దాని వెనుకనున్న ఉద్దేశం. నిజానికి అది పూర్తిగా ఎన్డీయే సర్కారు ఊహించి, రూపొందించిన కార్యక్రమం కూడా కాదు. అంతకుముందే మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఉత్పాదకత కార్యక్రమానికి రంగులు, హంగులు కలిపి అట్టహాసం చేశారు. మోదీ మూడోవిడత అధికారం చేపట్టి అప్పుడే ఏడాది దాటింది. ఈ పదకొండేండ్ల కాలంలో ఆ సింహం గర్జించలేకపోయింది. పైగా పారిశ్రామిక వృద్ధికి ఊతమివ్వాల్సిన కార్యక్రమం వృద్ధిని స్తంభింపజేయడమే కాకుండా కుంచించుకుపోయేలా చేసింది. దేశ జీడీపీలో ఉత్పాదకరంగం వాటాను 16 శాతం నుంచి 2022 నాటికి 25 శాతానికి పెంచుతామని గొప్పలు చెప్పుకున్నారు. కార్యక్రమానికి బ్రాండింగ్ బాగానే చేశారు కానీ క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించలేక అది చతికిల బడింది. 2022లో పథకం అతీగతీ లేకుండా ఉండిపోవడంతో గడువును 2025కు పొడిగించారు. అంతిమంగా మాటలకూ, చేతలకూ పొంతన లేకుండా పోయింది. జీడీపీలో ఉత్పాదకరంగం వాటా పెరగడం అటుంచి 2023-24లో 13 శాతానికి పడిపోయింది. ఉపాధి కల్పన మరీ దారుణం. 2016-17లో ఉత్పాదక రంగం ఉద్యోగాలు 5.1 కోట్ల నుండి 2020-21లో 2.7 కోట్లకు, అంటే సగానికి పడిపోవడం కార్యక్రమం ఘోరవైఫల్యానికి అద్దం పడుతున్నది. ఆర్థికవ్యూహం స్థానంలో కాకమ్మ కబుర్లు, ఆచరణీయత స్థానంలో జిమ్మిక్కులు, నినాదాలు జొరబడితే జరిగే దుష్ఫలితాలు ఎలా ఉంటాయో ఇది తెలియజేస్తున్నది. నోట్ల రద్దు వంటి అనాలోచిత నిర్ణయం చిన్న, మధ్యతరహా పరిశ్రమల నడ్డి విరిచింది. ఉత్పాదక రంగం వెనుకబాటు వల్ల దిగుమతులు చేసుకోక తప్పని పరిస్థితిలో పడిపోయాం. విదేశీ పెట్టుబడులు ఎగిరిపోతున్నాయి. రూపాయి రోజురోజుకూ పాతాళానికి పల్టీ కొడుతున్నది. 'అరయంగా కర్ణుడీల్గె ఆర్గురి చేతన్' అన్నట్టు రకరకాల కారణాల వల్ల ఇవాళ భారత తయారీ రంగం మూలకు పడి మూల్గుతున్నది. కనీసం విమానాశ్రయాల్లో ఉపయోగించే ట్రాలీలను సైతం దేశం సొంతంగా తయారు చేసుకోలేని దీనస్థితిలోకి నెట్టివేయబడింది. ప్రధాని ఆర్భాటంగా ప్రారంభించే వందేభారత్ రైళ్ల చక్రాలు చైనా నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి. యుద్ధం కారణంగా ఉక్రెయిన్ నుంచి వాటి సరఫరా నిలిచిపోతే మనం పొరుగుదేశం వైపు మళ్లాం కానీ ఇక్కడ తయారు చేయడం గురించి ఆలోచించలేకపోయాం. మరోవైపు నిరుద్యోగం పెరిగిపోయి ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోతున్నాయి.

# గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్ల మ్యాప్‌లో భాగ్యనగరం.. ఇక ఉద్యోగాల జాతరే!



గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్ల లీజింగ్ రేసులో హైదరాబాద్ మహానగరం దూకుడు పెంచుతోంది. దేశవ్యాప్తంగా గ్లోబల్ సెంటర్ల ఆకర్షణలో భాగ్యనగరం కీలక స్థానాన్ని దక్కించుకుంది. తాజా సర్వేల్లో హైదరాబాద్ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. సావిల్స్ ఇండియా విడుదల చేసిన తాజా అధ్యయనంలో ఈ స్థానం దక్కింది. గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్ల లీజింగ్ రేసులో హైదరాబాద్ మహానగరం దూకుడు పెంచుతోంది. దేశవ్యాప్తంగా గ్లోబల్ సెంటర్ల ఆకర్షణలో భాగ్యనగరం కీలక స్థానాన్ని దక్కించుకుంది. తాజా సర్వేల్లో హైదరాబాద్ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. సావిల్స్ ఇండియా విడుదల చేసిన తాజా అధ్యయనంలో ఈ గౌరవం దక్కింది. 2020 నుంచి 2024 మధ్యకాలంలో హైదరాబాద్‌లో జీసీసీలు తమ కార్యకలాపాల కోసం మొత్తం 1.86 కోట్ల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్లు (%+జజం%) ఏర్పాటు చేసే నగరాల్లో హైదరాబాద్ కీలక స్థానాన్ని సంపాదించుకుంది. దేశవ్యాప్తంగా జీసీసీల లీజింగ్‌లో హైదరాబాద్ 17 శాతం వాటాతో రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో బెంగళూరు 38 శాతం వాటాతో మొదటి స్థానంలో ఉండగా, పుణె 14 శాతం, చెన్నై 11 శాతం, ఢిల్లీ ఎన్సీఆర్ 11 శాతం, ముంబై 8 శాతంతో తదుపరి స్థానాల్లో ఉన్నాయి. మొత్తం లీజింగ్‌లో తొలి మూడు నగరాలే 86 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం..! సావిల్స్ నివేదిక ప్రకారం, 2020%-%24 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా వాణిజ్య సంస్థలు 262 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకోగా, అందులో జీసీసీల వాటా 112 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. అంటే మొత్తం లీజింగ్‌లో జీసీసీల వాటా 43 శాతంగా ఉంది. భవిష్యత్తులో కూడా జీసీసీల విస్తరణ కొనసాగుతుందని నివేదిక అంచనా వేస్తోంది. 2025 నుంచి 2030 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా జీసీసీలు సుమారు 3 కోట్ల చదరపు అడుగుల కొత్త కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకునే అవకాశం ఉందని సావిల్స్ ఇండియా విశ్లేషించింది. హెల్త్ కేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ జీసీసీలకు ముఖ్య కేంద్రంగా మారిందని నివేదిక పేర్కొంది. టెక్నాలజీ, హెల్త్ కేర్, ఫార్మా, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాలకు చెందిన సంస్థలు తమ గ్లోబల్ సెంటర్ల ఏర్పాటుకు హైదరాబాద్‌ను ప్రాధాన్యతగా ఎంచుకుంటున్నాయి. నైపుణ్యం కలిగిన యువత లభ్యత, అంతర్జాతీయ నగరాలతో పోలిస్తే తక్కువ జీవన వ్యయం, సరసమైన కార్యాలయ అద్దెలు, హైబ్రిడ్ వర్క్ మోడళ్లకు అనుకూల వాతావరణం వంటి అంశాలు జీసీసీలను ఆకర్షిస్తున్న ప్రధాన కారణాలుగా సావిల్స్ నివేదిక పేర్కొంది. అలాగే పర్యావరణ అనుకూల కార్యాలయాలపై పెరుగుతున్న దృష్టి కూడా నగరానికి అదనపు ఆకర్షణగా మారింది. ప్రస్తుతం దేశంలో సుమారు 1,800 జీసీసీలు పనిచేస్తుండగా, వీటిలో దాదాపు 19 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా జీసీసీల సంఖ్య 2,200కు చేరి, ఉపాధి అవకాశాలు 28 లక్షలకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ వృద్ధిలో హైదరాబాద్ కీలక నగరంగా కొనసాగనుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కారు లోన్ తీసుకుంటున్నారా..?
# ఏ బ్యాంకుల్లో తక్కువ వడ్డీ ఉందంటే..?










కారు లోన్ చాలామంది బ్యాంకుల నుంచి తీసుకుంటూ ఉంటారు. ఏ బ్యాంక్ నుంచి కారు లోన్ తీసుకుంటే మంచిదని ఆలోచించి తీసుకుంటారు. తక్కువ వడ్డీ, తక్కువ ప్రాసెసింగ్ ఫీజులు ఉండే బ్యాంకుల కోసం చూస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో కారు లోన్‌పై బ్యాంకులు వడ్డీలు ఇలా వసూలు చేస్తున్నాయి.

కుటుంబ అవసరాల కోసం కొత్త కారు కొనాలనే కోరిక చాలామందికి ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమత వల్ల కొనుగోలు చేయలేరు. కారు కొనాలంటే లక్షలు ఖర్చు అవుతుంది. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూడబెట్టుకున్న సొమ్ము అందుకు సరిపోదు. దీంతో కొంతమంది వ్యక్తుల నుంచి అప్పు తీసుకుని కారు కొనుగోలు చేస్తే.. మరికొంతమంది బ్యాంక్ నుంచి కారు లోన్ తీసుకుంటూ ఉంటారు.

**1 / 5**

దాదాపు అన్ని బ్యాంకులు కారు లోన్ మంజూరు చేస్తున్నాయి. సిబిల్ స్కోర్‌ను బట్టి వడ్డీని నిర్ణయిస్తున్నాయి. మీ క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉంటే తక్కువ వడ్డీకే కారు లోన్ పొందవచ్చు. గరిష్టంగా 7 సంవత్సరాల్లో మీరు తీసుకున్న కారు లోన్ తిరిగి ఈఎంఐ రూపంలో చెల్లించే అవకాశం కల్పిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు కారు ధరపై 100 శాతం ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తుండగా.. మరికొన్ని బ్యాంకులు 80 శాతం వరకు ఇస్తున్నాయి

**2 / 5**

కారు లోన్ తీసుకోవాలంటే ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర ఛార్జీలు చాలానే ఉంటాయి. ఇక వడ్డీ రేటు కూడా బ్యాంకులను బట్టి మారుతూ ఉంటుంది. అందుకే మీకు తక్కువ వడ్డీ రేటు ఆఫర్ చేసే బ్యాంకులను ఎంచుకోవడం ఉత్తమం. ప్రస్తుతం బ్యాంకులు కారు రుణంపై 7 శాతం నుంచి 12 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి.

**3 / 5**

ఎస్‌బీఐలో 8.85 శాతం నుంచి వడ్డీ రేట్లు మొదలవుతుండగా.. హెచ్‌డీఎఫ్‌సీ 9 శాతం, ఐసీఐసీఐ 9.15 శాతం, యూనియన్




బ్యాంక్ 7.80 శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.85 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 8.60 శాతం, యాక్సిస్ బ్యాంక్ 8.90 శాతం, ఐడీఎఫ్‌సీ 9.99 శాతం నుంచి వడ్డీ రేట్లు మొదలవుతున్నాయి. మీ సిబిల్ స్కోర్‌ను బట్టి వడ్డీ రేట్లు నిర్ణయిస్తారు.

**4 / 5**

ఇక ఫెడరల్ బ్యాంక్ 10 శాతం, కరూర్ వైశ్యా బ్యాంక్ 9 శాతం, కర్ణాటక బ్యాంక్ 8 శాతం, ఐడీబీఐ 7.95 శాతం, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 7.80 శాతం, టాటా క్యాపిటల్ 70.75 శాతం, కెనరా బ్యాంక్ 7.70 శాతం నుంచి కార్ల లోన్లపై వడ్డీ రేట్లు వసూలు చేస్తోంది.

# వారెవ్వా.. ఈపీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్ అంటే ఇదికదా..
# ఇక డబ్బు విత్‌డ్రా చాలా ఈజీ..!

ఏటీఎం లేదా యూపీఐ ద్వారా పీఎఫ్ డబ్బులను విత్ డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ఎప్పటినుంచో చెబుతోంది. గత కొద్ది నెలల క్రితమే ఈ నిర్ణయం ప్రకటించగా.. ఎప్పటినుంచి అమల్లోకి తెస్తారనే దానిపై స్పష్టత లేకపోవడంతో ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఈపీఎఫ్ వినియోగదారులకు సులువుగా సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకొస్తుంది. పీఎఫ్ అకౌంట్లోని డబ్బులను ఈజీగా తీసుకునే వెసులుబాటు కల్పించేందుకు టెక్నాలజీని ఉపయోగించుకుని కొత్త పద్ధతులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఏటీఎం, యూపీఐ ద్వారా తమ పీఎఫ్ ఖాతాలోని డబ్బులను తీసుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నిర్ణయం ప్రకటించి చాలా రోజులైనా ఎప్పటినుంచి అమలు చేస్తారనే దానిపై ఎటువంటి క్లారిటీ రాలేదు. దీంతో ఉద్యోగులు ఈ సదుపాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ఎప్పటినుంచి అమలు చేస్తామనేది ముహూర్తం ఖరారు చేసింది.

**అమల్లోకి ఎప్పటినుంచంటే..?**

పీఎఫ్ అకౌంట్లోని సొమ్మును ఏటీఎం, యూపీఐ ఫ్లాట్‌ఫామ్స్ సహాయంతో విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని 2026 మార్చిలోపు




అమల్లోకి తీసుకొస్తామని కేంద్ర కార్మికశాఖ మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ ప్రకటించారు. ఈ మేరకు దీనికి సంబంధించి కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి డాక్యుమెంట్స్ చూపించకుండా ఇక నుంచి పీఎఫ్ ఖాతాదారులు తమ అకౌంట్లోని 75 శాతం సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపారు. డబ్బులు నిమిషాల్లోనే తీసుకునేందుకు ఏటీఎం, యూపీఐ సౌకర్యం అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం సరికొత్త టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. 2026 మార్చిలోగానే ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని మాండవీయ పేర్కొన్నారు.

**ఏటీఎం ద్వారా ఎలా అంటే..?**

పీఎఫ్ అకౌంట్‌ను బ్యాంక్ అకౌంట్‌తో లింక్ చేయడం ద్వారా ఖాతాదారులు డెబిట్ కార్డుతో పీఎఫ్ అకౌంట్లోని డబ్బులను సులువుగా విత్ డ్రా చేసుకోవచ్చని కేంద్రమంత్రి వివరించారు. ఈ ప్రక్రియ ఇప్పటికే చేపడుతున్నట్లు చెప్పారు. ఇక ఇప్పటికే యూఏఎన్ నెంబర్‌తో ఆధార్ లింక్ చేయడం పూర్తయిందని, ఇకపై బ్యాంక్ అకౌంట్‌తో పీఎఫ్ అకౌంట్‌ను లింక్ చేసే ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. ఇక నుంచి అకౌంట్లోని డబ్బులను ఉపసంహరించుకోవడానికి ఎలాంటి ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని, నిమిషాల్లోనే డెబిట్ కార్డు, యూపీఐ విధానం ద్వారా ఉపసంహరించుకోవచ్చని మాండవీయ తెలిపారు.

**25 శాతం మినహాయించి**

గతంలో పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేసుకోవాలంటే కఠిన నిబంధనలు అమల్లో ఉండేవి. ఎందుకు విత్ డ్రా చేసుకుంటారనేది ఆధారాలతో సహా డాక్యుమెంట్స్ సమర్పించాల్సి వచ్చేది. ఆధారాలను ఈపీఎఫ్‌వో అధికారులు పరిశీలించి డబ్బులు అకౌంట్లో జమచేసేవారు. దీనికి రెండు లేదా మూడు రోజుల సమయం పట్టేది. ఇక పీఎఫ్ అకౌంట్‌లోని మొత్తం డబ్బులను విత్ డ్రా చేసుకోవడానికి వీలు పడేది కాదు.

# టాటా సియెర్రా బుకింగ్స్ ప్రారంభం..
# ధర, ఫీచర్స్ గురించి తెలుసా?



టాటా సియెర్రా ప్రీమియం క్యాబిన్‌ను కలిగి ఉంది. డ్యాష్‌బోర్డ్‌లో మూడు స్క్రీన్‌లు ఉన్నాయి. ఒకటి డ్రైవర్ కోసం, రెండు ఇన్ఫోటైన్‌మెంట్ కోసం. కంటెంట్‌ను సులభంగా పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. టాటా కర్వ్‌ను కలిగి ఉన్న ఫోర్-స్పోక్ స్టీరింగ్ వీల్, ప్రకాశవంతమైన టాటా లోగో.. టాటా మోటార్స్ నవంబర్ 2025లో సియెర్రా ని భారత మార్కెట్లో విడుదల చేసింది. లాంచ్ సమయంలో ప్రారంభ ధర రూ.11.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). మిగిలిన వేరియంట్‌ల ధరలు ఇటీవల ప్రకటించింది కంపెనీ. ఇప్పుడు కంపెనీ అన్ని వేరియంట్‌ల ధరలను వెల్లడించిన తర్వాత బుకింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయి. ఆసక్తిగల కస్టమర్‌లు రూ.21,000 టోకెన్ మొత్తంతో దీన్ని బుక్ చేసుకోవచ్చు. కంపెనీ త్వరలో %ాఖఎ% డెలివరీలను ప్రారంభిస్తుంది టాటా సియెర్రా ప్రీమియం క్యాబిన్‌ను కలిగి ఉంది. డ్యాష్‌బోర్డ్‌లో మూడు స్క్రీన్‌లు ఉన్నాయి. ఒకటి డ్రైవర్ కోసం, రెండు ఇన్ఫోటైన్‌మెంట్ కోసం. కంటెంట్‌ను సులభంగా పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. టాటా కర్వ్‌ను కలిగి ఉన్న ఫోర్-స్పోక్ స్టీరింగ్ వీల్, ప్రకాశవంతమైన టాటా లోగో, టచ్ కంట్రోల్‌లను కలిగి ఉంది. ఇంకా %ాఖఎ%లో 12-స్పీకర్ %జీదీా% సౌండ్ సిస్టమ్, సెగ్మెంట్-ఫస్ట్ సోనిక్‌షాఫ్ట్ సౌండ్‌బార్, డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, భారతదేశపు అతిపెద్ద పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఛార్జింగ్, వెనుక సన్‌షేడ్‌లు, వెంటిలేటెడ్, పవర్డ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి. మెరుగైన సౌకర్యం కోసం క్యాబిన్ సాఫ్ట్-టచ్ మెటీరియల్స్, ఫ్లోటింగ్ ఆర్మ్‌రెస్ట్‌ను కలిగి ఉంది. ఇది ఆధునిక, విలాసవంతమైన రూపాన్ని ఇస్తుంది. లుక్, డిజైన్: టాటా సియెర్రా డిజైన్ పాత మోడల్ నుండి ప్రేరణ పొందిన బాక్సీ ఆకారాన్ని కలిగి ఉంది. కానీ అనేక కొత్త, ఆధునిక అంశాలను కలిగి ఉంది. ఈ నిటారుగా, బలమైన వైఖరిని కలిగి ఉంది. ముందు భాగంలో %ాజుణ% హెడ్‌లైట్లు, %ణాా%లు, బ్రాండ్ లోగో, సియెర్రా బ్యాడ్జింగ్‌తో సహా గ్లోస్-బ్లాక్ యాక్సెంట్‌లు ఉన్నాయి. ముందు బంపర్‌లో స్కిడ్ ప్లేట్, డ్యూయల్ ఫాగ్ లైట్లు కూడా ఉన్నాయి. భద్రతా లక్షణాలు: భద్రత పరంగా టాటా సియెర్రా లెవల్ 2 ని కలిగి ఉంది. ఇందులో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, 360-డిగ్రీ కెమెరా, డ్యూయల్ బ్లైండ్ స్పాట్ మానిటరింగ్, 21-ఫంక్షన్ (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్) ఉన్నాయి. అదనంగా ఎస్‌యూవీ ఆరు ఎయిర్‌బ్యాగులు, సీట్‌బెల్ట్ ప్రిటెన్షనర్లు, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్‌లు, అన్ని ప్రయాణికులకు 3-పాయింట్ సీట్ బెల్టులు వంటి ముఖ్యమైన భద్రతా లక్షణాలను కూడా అందిస్తుంది. ఇంజిన్, పవర్ట్రెయిన్: టాటా సియెర్రా పెట్రోల్ వేరియంట్ కంపెనీ కొత్త 1.5-లీటర్, 4-సిలిండర్, డైరెక్ట్ ఇంజెక్షన్ టర్బో ఇంజిన్‌తో వస్తుంది. ఇది 160%, 255 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది నుండి 6-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో జత చేసింది. అదనంగా సహజంగా ఆశించిన పెట్రోల్ ఇంజిన్ అందుబాటులో ఉంది. ఇది 106 , 145 చీఎ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మెరుగైన ఇంధన సామర్థ్యం కోసం అట్కిన్సన్ సైకిల్‌పై పనిచేస్తుంది. అలాగే 6-స్పీడ్ మాన్యువల్ లేదా 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో ఉంటుంది. డీజిల్ వేరియంట్ సియెర్రా సుపరిచితమైన 1.5-లీటర్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది 118 ని ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ (260 టార్క్), 6-స్పీడ్ ఆటోమేటిక్ (280 % టార్క్) గేర్‌బాక్స్ ఎంపికలతో లభిస్తుంది.

# కస్టమర్లకు గుడ్‌న్యూస్..
# అబ్బురపరిచే ఫీచర్లతో యోనో 2.0 యాప్..
# ప్రత్యేకతలు ఇవే..





దేశంలోనే ఎక్కువ కస్టమర్లు కలిగి ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ సేవలను మరింతగా విస్తరిస్తోంది. ఇందుకోసం మొబైల్ బ్యాంకింగ్ యాప్ యోనో ఉండగా.. ఇప్పుడు దానికి సరికొత్త ఫీచర్లతో అప్‌గ్రేడ్ చేసింది. మంగళవారం యోనో 2.0 వెర్షన్ యాప్‌ను రిలీజ్ చేసింది. దీని ప్రత్యేకతలు ఇవే.. దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో అగ్రగామిగా ఉన్న ఎస్బీఐ తమ కస్టమర్ల కోసం ఎప్పటికప్పుడు కొత్త కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. వినియోగదారులు సులువుగా బ్యాంక్ సేవలు ఉపయోగించుకునేలా సరికొత్త టెక్నాలజీని ప్రవేశపెడుతోంది. బ్యాంక్ బ్రాంచ్‌ను విజిట్ చేయకుండానే ఇంట్లోనే ఉండి మొబైల్ ద్వారా అన్నీ సేవలు పొందేలా డిజిటల్ సేవలను విస్తరిస్తోంది. డిజిటల్ సేవలు పొందేందుకు ఎస్బీఐ కస్టమర్లకు యోనో యాప్ అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ యాప్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ సరికొత్త ఫీచర్లతో యోనో 2.0 వెర్షన్‌ను ఎస్‌బీఐ మంగళవారం లాంచ్ చేసింది. ఈ యాప్‌లో కొత్తగా ఎలాంటి సేవలు అందుబాటులోకి వచ్చాయనేది తెలుసుకుందాం.

**మరింత వేగంగా పేమెంట్స్**

కొత్త వెర్షన్‌లో మరింత వేగంగా డిజిటల్ ప్రాసెస్ జరిగేలా రూపొందించారు. బ్యాలెన్స్ చెక్ చేసుకోవాలన్నా, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా లేదా బిల్లుల చెల్లింపు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(%ఖూ×%) సేవలు మరింత వేగంగా, సరళంగా ఈ కొత్త వెర్షన్‌లో ఉపయోగించుకోవచ్చు. యూపీఐ యాప్స్ ఫోన్ పే, గూగుల్ పేకు పోటీగా వేగంగా బ్యాంకింగ్ సేవలు అందించేలా ఎస్బీఐ అప్‌గ్రేడ్ వెర్షన్ లాంచ్ చేసింది. అలాగే ఇందులో భద్రతా ఫీచర్లను కూడా మరింతగా జోడించారు. ఏవైనా లావాదేవీలు చేసేటప్పుడు వన్ టైమ్ పాస్‌వర్డ్ ప్రక్రియ జోడించింది. దీని వల్ల కస్టమర్లకు అదనపు భద్రత ఉండనుంది. ఇక వేగంగా లావాదేవీలు జరిగేలా యాప్‌ను అప్‌డేట్ చేయడం ద్వారా లావాదేవీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్ చాలా తక్కువగా ఉంటుంది.

**టార్గెట్ 20 కోట్లు**

ప్రస్తుతం యోనో యాప్‌ను 9 నుంచి 10 కోట్ల మంది కస్టమర్లు వాడుతున్నట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఈ సంఖ్యను 20 కోట్లకు తీసుకెళ్లేలా లక్ష్యం పెట్టుకుంది. మరింత మంది కస్టమర్లను డిజిటల్ సేవలు పొందేలా చేయాలని అనుకుంటోంది. డిజిటల్ సేవల్లో సహాయం చేసేందుకు డిజిటల్ సపోర్ట్ సిబ్బందిని కూడా ఎస్‌బీఐ పెంచనుంది. రాబోయే ఎనిమిది నెలల్లో దాదాపు 6,500 మంది డిజిటల్ సపోర్ట్ సిబ్బందిని బ్రాంచుల్లో నియమించుకోవాలని అనుకుంటోంది. అలాగే యోనో యాప్‌లో డిజిటల్ సేవలకు సర్వీస్ ఛార్జీలను తగ్గించనుంది. దీంతో రానున్న రోజుల్లో ఎస్బీఐ కస్టమర్లు డిజిటల్ బ్యాంకింగ్‌లో సరికొత్త అనుభూతిని పొందనున్నారు.




# జియో 90 రోజుల ప్లాన్ గురించి మీకు తెలుసా?
# తక్కువ ధరల్లో ఎక్కువ బెనిఫిట్స్!

ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో చేర్చిన ఇతర ప్రయోజనాలలో జియో %ూా×% క్లౌడ్, జియో టీవీకి ఉచిత యాక్సెస్ ఉన్నాయి. జియో క్లౌడ్ 50% ఉచిత నిల్వను అందిస్తుంది. కంపెనీ ఇటీవల గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం.. జియో తన చౌక రీఛార్జ్ ప్లాన్‌ల కారణంగా వినియోగదారులకు ఇష్టమైనదిగా మారింది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో వివిధ రకాల ప్రయోజనాలను అందించే అనేక చౌక రీఛార్జ్ ప్లాన్‌లు ఉన్నాయి. రిలయన్స్ జియో 90 రోజుల చెల్లుబాటుతో ఇలాంటి చౌక ప్లాన్‌ను అందిస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, డేటా, ఇతర ప్రయోజనాలను అందిస్తోంది. వినియోగదారులు రోజుకు కేవలం రూ.10 ఖర్చు చేస్తే రూ.35,100 వరకు విలువైన ప్రయోజనాలను పొందుతారు. రిలయన్స్ జియో నుండి వచ్చిన ఈ 90 రోజుల తక్కువ ధర రీఛార్జ్ ప్లాన్ ధర రూ.899. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌తో కంపెనీ భారతదేశం అంతటా అపరిమిత ఉచిత కాలింగ్‌ను అందిస్తోంది. అదనంగా వినియోగదారులు ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. ఈ ప్లాన్ 2%+దీ% రోజువారీ హై-స్పీడ్ డేటా, 100 ఉచిత లతో వస్తుంది. అదనంగా కంపెనీ 20%+దీ% అదనపు డేటాను అందిస్తోంది. అదనంగా ఈ ప్లాన్ వినియోగదారులకు అపరిమిత 5% డేటాను అందిస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో చేర్చిన ఇతర ప్రయోజనాలలో జియో క్లౌడ్, జియో టీవీకి ఉచిత యాక్సెస్ ఉన్నాయి. జియో క్లౌడ్ 50% ఉచిత నిల్వను అందిస్తుంది. కంపెనీ ఇటీవల గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం వినియోగదారులకు రూ.35,100 ధరకు జెమిని ప్రో సభ్యత్వాన్ని కూడా అందిస్తుంది. జియో 84 రోజుల చౌకైన ప్లాన్‌ను కూడా కలిగి ఉంది. ఇది వినియోగదారులకు భారతదేశం అంతటా అపరిమిత ఉచిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్, రోజుకు 2 % హై-స్పీడ్ డేటా, 100 ఉచిత %ామీా%లను అందిస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్ రూ. 859 కు వస్తుంది. ఈ ప్లాన్ వినియోగదారులకు Google Gemini Pro, Google AI క్లౌడ్ మరియు %జీఅశీ ఎ% లకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది.



# బ్లాక్ డ్రెస్?లో శోభిత.. మోడ్రన్ లుక్?లో స్టన్నింగ్!

గూఢచారి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరై, ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు శోభిత ధూళిపాళ. కేవలం సినిమాలతోనే కాకుండా, తన యూనిక్ ఫ్యాషన్ సెన్స్?తో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. లేటెస్ట్ గా ఈ బ్యూటీ ఇన్?స్టాగ్రామ్?లో షేర్ చేసిన కొత్త ఫొటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్?గా మారాయి. ఈ లేటెస్ట్ ఫొటోషూట్?లో శోభిత నలుపు రంగు స్టైలిష్ డ్రెస్?లో మెరిసిపోతున్నారు. స్లీవ్?లెస్?గా, హై నెక్?తో డిజైన్ చేసిన ఈ అవుట్?ఫిట్ ఆమె పర్ఫెక్ట్ గ్లామర్ ?ను ఎలివేట్ చేస్తోంది. నడుము భాగంలో వచ్చిన కట్?అవుట్స్, అక్కడ మెరుస్తున్న సన్నని సిల్వర్ చైన్ డీటైలింగ్ ఈ డ్రెస్?కు మరో హైలెట్. సింపుల్?గా కనిపిస్తూనే ఎంతో స్టైలిష్?గా ఉన్న ఈ లుక్ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటోంది. జాంబీ కథలో రణ్వీర్.. ముందుంది ముసళ్ల పండగ! "ప్రతి సీజన్?కు మోడ్రన్ పాలిష్" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఆమె అప్పియరెన్స్?కు సరిగ్గా సరిపోయింది. హెవీ మేకప్ జోలికి వెళ్లకుండా, స్టన్నింగ్ లుక్?తో చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. చెవులకు పెద్ద క్రిస్టల్ ఇయర్ రింగ్స్ మినహా వేరే ఆభరణాలు ఏమీ లేకుండానే ఇంత గ్రాండ్?గా కనిపించడం ఒక్క శోభితకే సాధ్యం అనిపిస్తోంది. అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత శోభిత క్రేజ్ మరింత పెరిగింది. కెరీర్ పరంగానూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. 'మంకీ మ్యాన్'తో హాలీవుడ్?లోనూ సత్తా చాటిన ఆమె, ఎప్పుడూ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సాధారణంగా బ్లాక్ డ్రెస్ అంటేనే ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుంది. అందులోనూ శోభిత వంటి ఫ్యాషబ్ గర్ల్ ధరిస్తే ఆ లుక్ నెక్స్ట్ లెవెల్?లో ఉంటుంది. గోడకు ఆనుకుని ఆమె ఇచ్చిన ఫోజులు, ఆ లుక్స్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. రాబోయే రోజుల్లో వెండితెరపై ఆమె ఇంకా ఎలాంటి గ్లామర్ తో ఆకట్టుకుంటారో చూడాలి.



# జాంబీ కథలో రణ్వీర్.. ముందుంది ముసళ్ల పండగ!

దాదాపు అరడజను పైగా ఫ్లాపులు ఎదుర్కొన్న తర్వాత రణ్ వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంలో నటించాడు.



దాదాపు అరడజను పైగా ఫ్లాపులు ఎదుర్కొన్న తర్వాత రణ్ వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంలో నటించాడు. %-%దురంధర్%-% అతడి ఫేట్ని మార్చేసింది. ఈ సినిమా పాన్ ఇండియాలో బిగ్గెస్ట్ హిట్ కొట్టి చిత్రబృందంలో గొప్ప ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా రణ్ వీర్ కి కెరీర్ పరంగా బిగ్ బూస్ట్ ఇచ్చిందని చెప్పాలి. అందుకే ఇప్పుడు రణ్ వీర్ సింగ్ కొత్త జానర్లతో ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. అతడు ఈసారి రొటీన్ సినిమాలో నటించడు. సాహసోపేతమైన ఒక విభిన్నమైన జానర్ ని ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కథాంశం చాలా ఎగ్జయిట్ చేస్తుందని చెబుతున్నారు. కథాంశం ప్రకారం.. ఇది పోస్ట్-అపోకలిప్టిక్ జోంబీ థ్రిల్లర్. ప్రస్తుతం %-%డాన్ 3%-% చిత్రీకరణలో బిజీగా ఉన్న రణ్ వీర్ తదుపరి జోంబీ మూవీ కోసం కాల్షీట్లు కేటాయిస్తారు. 2026 ఆగస్టుకు ముందు ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లే ఛాన్సుంది. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? నిజానికి భారతదేశంలో జోంబి కథలకు ఆదరణ దక్కుతుందా? అంటే.. ఇది కచ్చితంగా పెద్ద దుస్సాహసమనే అంగీకరించాలి. ఇప్పటి వరకూ జాంబి కథలతో రూపొందించిన ఏ భారతీయ సినిమా ఆశించిన విజయాలను అందుకోలేదు. విమర్శకులు కంటెంట్ బావుంది అని చెప్పినా కానీ, ఇలాంటి సినిమాలకు జనం థియేటర్లకు క్యూ కట్టలేదు. అయితే ఏ నటుడు అయినా ప్రయోగాలు చేసినప్పుడే అతడిలోని అసలైన ఎనర్జీ, ప్రతిభ బయటపడుతుంది. ప్రస్తుతం రణ్ వీర్ రొటీన్ కి భిన్నంగా ఆలోచిస్తున్నాడు. తీవ్రవాదం, దేశభక్తి, రాజకీయాల నేపథ్యంలో రూపొందించిన దురంధర్ విజయం అతడికి బిగ్ బూస్ట్ ఇచ్చింది. ఇకపై మరిన్నిప్రయోగాలకు శ్రీకారం చుట్టేందుకు ఇది ఆరంభం మాత్రమే. దురంధర్లో డార్క్ షేడ్ ఉన్న స్పై పాత్రలో నటించిన రణ్ వీర్ తదుపరి సినిమాలో అందుకు పూర్తి భిన్నంగా కనిపించనున్నాడు. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? ఎంపిక చేసుకున్న జాంబీ కథాంశం ప్రకారం..ముంబై నేపథ్యంలో పోస్ట్ అపోకలిప్టిక్ ఎరాను క్రియేట్ చేయబోతున్నారని, దీనికోసం భారీ సెట్లు నిర్మిస్తున్నారని కూడా కథనాలొస్తున్నాయి. కృత్రిమ మేధస్సు (ఏఐ)ను ఉపయోగించి కూడా విజువల్స్ ని సృష్టిస్తారు. నిర్జనంగా ఎప్పుడో దశాబ్దాల క్రిత ఖాళీ చేసి వెళ్లిపోయిన పాత కాలపు ముంబైని సెట్లలో నిర్మించాల్సి ఉంది. ఈ నగరంలో జోంబీలతో ఒంటరి పోరాటం సాగించేవాడిగా రణ్ వీర్ సింగ్ కనిపిస్తాడు. జాంబీలు గుంపులుగా వెంటాడుతుంటే వాటిని తప్పించుకుని తిరిగే శక్తివంతమైన యువకుడిగా అతడు కనిపిస్తాడు. అయితే ఇలాంటి సినిమాల్లో కథానాయకుడిగా నటించేందుకు స్కోప్ ఎక్కువగా ఉంటుంది. అలాగే భిన్నమైన భావోద్వేగాలను పలికించవచ్చు. అయితే నిర్జన ప్రదేశంలో జాంబీలతో పోరాడే యువకుడి కథతో దశాబ్దాల క్రితమే %-%ఐ యామ్ లెజెండ్%-% విడుదలైంది. విల్ స్మిత్ నటించిన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. ఆ సినిమా ఇప్పటికీ ఒక అద్భుతం. కానీ ఇప్పుడు రణ్ వీర్ అంతకుమించి చేసి చూపించాల్సి ఉంటుంది.



# జైలర్ ఆధిపత్యానికి దురంధర్ బ్రేకులు?



రెండు పెద్ద సినిమాలు ఒకే తేదీకి విడుదలైతే ఆ రెండిటి రచ్చ మామూలుగా ఉండదు. అగ్ర హీరోల సినిమాలు క్లాష్ అయితే ఆ రెండిటికీ నష్టం తప్పదు. ఓపెనింగులు ఘోరంగా పడిపోతాయి. ఆ తర్వాత నెగెటివ్ టాక్ వచ్చిన సినిమా పూర్తిగా నాశనమవుతుంది. అందుకే ఎవరూ సాహసించి వేరొకరితో పోటీపడి బరిలో దిగాలని అనుకోరు. కానీ ఇప్పుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ సినిమా అలాంటి అనూహ్య పరిస్థితిని ఎదుర్కోనుంది. రజనీకి తమిళనాడు, తెలుగు రాష్ట్రాలలో ఎవరూ పోటీ కాదు. కానీ ఉత్తరాదిన రజనీ నటించిన సినిమాకు గట్టి పోటీ ఎదురవ్వనుంది. మరింత డీటెయిల్డ్ గా వివరాల్లోకి వెళితే.. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? రజనీ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించనున్న జైలర్ 2 ని 2026 ఆగస్టు 14న విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. జైలర్ బ్లాక్ బస్టర్ విజయం సాధించిన నేపథ్యంలో జైలర్ 2 ని కూడా అంతే ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న నిర్మాతలు భారీగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. అయితే జైలర్ దూకుడుకు దురంధర్ బ్రేక్ వేస్తాడని భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్యాధర్ తెరకెక్కించిన దురంధర్ గ్రాండ్ సక్సెస్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా సీక్వెల్ ని అత్యంత భారీగా తెరకెక్కించాలని నిర్మాతలు భావిస్తున్నారు. దీంతో మార్చిలో రిలీజ్ కావాల్సిన దురంధర్ 2 ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదలకు వెళుతోంది. దురంధర్ అనూహ్యమైన విజయం సాధించింది. ఇది రెండో వారంలోను స్థిరమైన వసూళ్లను సాధిస్తూ ఆశలు రేకెత్తించింది. ఇప్పటికే 300 కోట్లు అధిగమించి 500 కోట్ల క్లబ్ దిశగా సాగుతోందని ట్రేడ్ విశ్లేషిస్తోంది. దురంధర్ విజయం నేపథ్యంలో రెండో భాగాన్ని అత్యంత భారీగా రూపొందించాలని దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. పుష్ప విజయం తర్వాత పుష్ప 2 కోసం ఎలాంటి మార్పులు చేయాలనుకున్నారో, అలాంటి ప్రయత్నమే ఇప్పుడు %-%దురంధర్ 2%-% విషయంలోను జరగనుంది. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? అయితే దీనికోసం మేకర్స్ కి అదనపు సమయం కావాలి. అందుకే మార్చి నుంచి ఆగస్టుకు రిలీజ్ తేదీని వాయిదా వేసారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొత్త డేట్ వస్తే, అదనంగా మరో 4 నెలల సమయం అందుబాటులో ఉంటుంది. థియేట్రికల్ గా ఘనవిజయం సాధించిన ఈ సినిమాని ఓటీటీల్లోను పోటీపడి వీక్షిస్తారని కూడా అంచనా వేస్తున్నారు. ఓవరాల్ గా దురంధర్ పార్ట్ 2 పై మరింత ఆసక్తి పెరుగనుంది. ఈ ఏడాది ఆగస్టులో వార్ 2, కూలీ విడుదల కాగా కూలీ బాక్సాఫీస్ వద్ద హవా సాగించింది. %-%వార్ 2%-% రకరకాల కారణాలతో కాస్ట్ ఫెయిల్యూర్ గా మారింది.

> **అయితే దీనికోసం మేకర్స్ కి అదనపు సమయం కావాలి. అందుకే మార్చి నుంచి ఆగస్టుకు రిలీజ్ తేదీని వాయిదా వేసారని గుసగుసలు వినిపిస్తున్నాయి.**



# మంచు మనోజ్‌కు రామ్ చరణ్ ఓకే చెబుతాడా?

ఒకప్పుడు టాలీవుడ్ బిజీ హీరోల్లో ఒకడిగా ఉండేవాడు మంచు మనోజ్. అప్పుడప్పుడు హిట్లు కూడా కొడుతుండేవాడు. మంచు కుటుంబంలో అత్యధిక సక్సెస్‌లు సాధించింది కూడా అతనే. కానీ ఉన్నట్లుండి తన కెరీర్లో బాగా గ్యాప్ వచ్చేసింది. వరుస ఫ్లాపులు, వ్యక్తిగత జీవితంలో ఒడుదొడుకుల వల్ల ఐదారేళ్ల పాటు తన నుంచి సినిమానే రాలేదు. అసలు సినిమాల్లో నటించకుండా ఇండస్ట్రీకే దూరం అయిపోయినట్లు కనిపించాడు. కానీ గత ఏడాది అతను మళ్లీ ముఖానికి రంగేసుకున్నాడు. ఈ ఏడాది మనోజ్ సినిమాలు రెండు రిలీజయ్యాయి. తన రీఎంట్రీ మూవీ భైరవం ఫ్లాప్ అయినప్పటికీ.. మిరాయ్ మాత్రం బ్లాక్ బస్టర్ అయింది. ఈ రెండు చిత్రాల్లోనూ అతను చేసింది విలన్ పాత్రలే కావడం విశేషం. ముఖ్యంగా మిరాయ్‌లో ఫుల్ లెంగ్త్ నెగెటివ్ రోల్ చేసి మెప్పించాడు. దీంతో టాలీవుడ్‌కు సరైన విలన్ దొరికాడనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలా అని మనోజ్ నెగెటివ్ రోల్స్‌కే పరిమితం కావట్లేదు. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? డేవిడ్ రెడ్డి పేరుతో హీరోగా ఒక సినిమాను మనోజ్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఐతే ఇంకా ఈ మూవీ షూటింగ్ మొదలు కాలేదు. త్వరలోనే సెట్స్ మీదికి వెళ్లనున్న ఈ చిత్రంలో రెండు స్పెషల్ క్యామియో రోల్స్ ఉన్నాయట. అందులో ఒకటి మంచు మనోజ్ క్లోజ్ ఫ్రెండ్ అయిన తమిళ స్టార్ హీరో శింబు చేయనున్నాడట. ఇంకో పాత్ర కోసం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌ను అడుగుతున్నట్లు సమాచారం. చరణ్‌తో మనోజ్‌కు మంచి స్నేహమే ఉంది. కానీ పాన్ ఇండియా స్థాయిలో పెద్ద స్టార్‌గా ఎదిగిన చరణ్.. కెరీర్లో ఈ దశలో మనోజ్ సినిమాలో క్యామియో రోల్ చేస్తాడా అన్నది సందేహం. పాత్ర చాలా బాగుంటే, తన ఇమేజ్‌ను దెబ్బ తీయదనుకుంటే.. మనోజ్ కెరీర్‌కు ఈ సినిమా బాగా ఉపయోగపడుతుందంటే ఆలోచించవచ్చు. డేవిడ్ రెడ్డి ఒక పీరియడ్ ఫిలిం. ఇది బ్రిటిష్ వాళ్ల మీద పోరాడిన ఒక యోధుడి కథ ఇదట. హనుమరెడ్డి యక్కంటి అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న ఈ చిత్రానికి పేరున్న టెక్నీషియన్లు పని చేయనున్నారు.

# 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా?

## బాహుబలి ఆర్ ఆర్ ఆర్ పుష్ప కల్కి 2898 లాంటి చిత్రాలు 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో? ఇండియన్ బాక్సాఫీస్ వద్ద టాలీవుడ్ యావరేజ్ టార్గెట్ 2000 కోట్లగా మారింది.

1000 కోట్ల క్లబ్ అన్నది టాలీవుడ్ కి ఇప్పుడు కామన్ గా మారిన పదం. బాహుబలి ఆర్ ఆర్ ఆర్ పుష్ప కల్కి 2898 లాంటి చిత్రాలు 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో? ఇండియన్ బాక్సాఫీస్ వద్ద టాలీవుడ్ యావరేజ్ టార్గెట్ 2000 కోట్లగా మారింది. ఎస్ ఎస్ ఎంబీ 29 వారణాసి బన్నీ 26వ చిత్రాలైతే? అంతకు మించే హైప్ తీసుకొ స్తున్నాయి. రెండు సినిమాల టార్గెట్ 3000 కోట్ల టార్గెట్ గా బరిలోకి దిగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? ఆ సంగతి పక్కన బెడితే? 2025 లో మాత్రం టాలీవుడ్ నుంచి 1000 కోట్ల వసూళ్ల సినిమా ఒకటీ లేదు. సంక్రాంతి తర్వాత అన్నీ చప్పగానే రామ్ చరణ్ నటించిన %-%గేమ్ ఛేంజర్%-% భారీ అంచనాల మధ్య పాన్ ఇండియాలో రిలీజ్ అయినా? ఆశించిన ఫలితాలు రాలేదు. ఆ తర్వాత మరే చిత్రం కూడా ఆ రేంజ్ లో రిలీజ్ అవ్వలేదు. చాలా సినిమాలు రీజనల్ మార్కెట్ కే పరిమితమయ్యాయి. వీటిలో పెద్ద విజయం సాధించిన చిత్రమేది? అంటే %-%సంక్రాంతికి వస్తున్నాం%-% ఒకటి కనిపిస్తుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 300 కోట్ల వసూళ్లను సాధించింది. ఇదేమీ పాన్ ఇండియా రిలీజ్ కాదు. రీజనల్ మార్కెట్ కే పరిమితమైన చిత్రం. అయినా వెంకీ ఇమేజ్ అనీల్ మార్క్ ఎంటర్ టైనర్ కావడంతో? కనెక్ట్ అయింది. పూరి తర్వాత ఆ రికార్డు అనీల్ దే! ప్రభాస్ రెండు సినిమాలతో: మరి 2026 లో టాలీవుడ్ నుంచి 1000 కోట్లు సాధించే సత్తా ఉన్న చిత్రాలేంటి? అంటే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న %-%పెద్ది%-%పై అంచనాలున్నాయి. మార్చిలో ఈ సినిమా పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. అంతకు ముం దే? డార్లింగ్ ప్రభాస్ నటిస్తోన్న %-%ది రాజాసాబ్%-% సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుంది. మారుతి దర్శకత్వం వహిస్తోన్న సస్పెన్స్ కామెడీ థ్రిల్లర్ ఇది. ప్రభాస్ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని పాన్ ఇండియాలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రచారం పనులు కూడా మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. లిరిసిస్ట్ నుంచి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వరకు.. పెద్ది, పౌజీపై అంచనాలు: మరి ఈ సినిమా 1000 కోట్ల పోటీ బరిలో ఉందా? అంటే ఇప్పుడే చెప్పలేం. నార్త్ ఆడియన్స్ కు కంటెంట్ కనెక్ట్ అవ్వడాన్ని బట్టి ఉంటుంది. %-%పుష్ప%-%లా కనెక్ట్ అయిందంటే? మాత్రం వసూళ్లతో బాక్సాఫీస్ మోతెక్కడం ఖాయం. అదే ఏడాది ప్రభాస్ నటిస్తోన్న %-%పౌజీ%-% కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తో న్న చిత్రమిది. ఇదోక పీరియాడిక్ యాక్షన్ చిత్రం కావడంతో? ఇండియా వైడ్ అంచనాలైతే భారీగా ఉన్నాయి. %-%పెద్ది%-%ని మించిన అంచనాలు పౌజీ పై ఉన్నాయి. %సూశ్రీంశీ =ము౧% - వర్కింగ్ అవర్స్ విషయంలో దీపికాకు వ్యతిరేకంగా రణ్‌వీర్ గత గణాంకాలు ఆధారంగా: యూనివర్శల్ కాన్సెప్ట్ కావడంతో? బజ్ నెలకొంది. భారీ వార్ కథలోనే ఓ బ్యూటీఫుల్ లవ్ స్టోరీని కూడా తీసుకు న్నాడు. %-%సీతారామం%-% లాంటి పాన్ ఇండియా సక్సెస్ కూడా హను ఖాతాలో ఉన్న నేపథ్యంలో అంచనాలు రెట్టింపు అవుతు న్నాయి. అయితే టాలీవుడ్ నుంచి రిలీజ్ అవుతోన్న ఏ పాన్ ఇండియా సినిమా అయినా? నార్త్ బెల్ట్ నుంచి కచ్చితంగా 200 కోట్లకు పైగా వసూళ్లను రాబడితే? 1000 కోట్ల క్లబ్ అన్నది సాధ్యమని గత సినిమా గణాంకాలు చెబుతున్నాయి.



# కష్టాల్లో ఆ హీరోయిన్ సెకండ్ ఇన్నింగ్స్

అయితే ఎంత ఫోకస్ చేసినా వారికి అవకాశాలు తగ్గడమనేది మామూలే. ఒకప్పుడున్న క్రేజ్ ఇప్పుడు రావాలంటే రాదు.

హీరోయిన్లు అందరికీ సిల్వర్ స్క్రీన్ పై సెకండ్ ఇన్నింగ్స్ పెద్దగా వర్కవుట్ కాదు. ఒకవేళ మళ్లీ స్క్రీన్ పై కనిపించాలనుకున్నా, బిజీగా మారాలనుకున్నా సపోర్టింగ్ రోల్స్ తోనే సరిపెట్టుకోవాలి తప్పించి మళ్లీ ఒకప్పటిలా హీరోయిన్ పాత్రలే అంటే ఆ అవకాశం రాదు. కానీ చాలామంది మాత్రం రీఎంట్రీ టైమ్ లో కూడా హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ ఫోకస్ చేస్తుంటారు. అయితే ఎంత ఫోకస్ చేసినా వారికి అవకాశాలు తగ్గడమనేది మామూలే. ఒకప్పుడున్న క్రేజ్ ఇప్పుడు రావాలంటే రాదు. ఒకసారి గ్యాప్ వచ్చిందంటే ఆ గ్యాప్ అలానే ఉండిపోతుంది తప్పించి ఆ గ్యాప్ తగ్గిపోయి మళ్లీ బిజీ అవడం చాలా తక్కువ మంది విషయంలోనే జరుగుతుంది. ఇక అసలు విషయానికొస్తే టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ ఒకప్పుడు ఏ స్థాయి స్టార్‌డమ్ ను అందుకున్నారో తెలిసిందే. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? అనుకోకుండా కెరీర్లో గ్యాప్ తీసుకున్న కాజల్ పెళ్లి, ప్రెగ్నెన్సీ కారణంతో సిల్వర్ స్క్రీన్ నుంచి కెరీర్లో కాస్త గ్యాప్ తీసుకున్న కాజల్ కు అప్పటికే ఫామ్ తగ్గడంతో రీఎంట్రీ తర్వాత కూడా పెద్దగా అవకాశాలు రాలేదు. ఇంకా చెప్పాలంటే ఒకప్పుడు కమర్షియల్ హీరోయిన్ గా పరిగణించిన కాజల్ కు రీఎంట్రీ తర్వాత అసలు అలాంటి పాత్రలే రాలేదు. ఫలితంగా గత కొన్నేళ్లలో కాజల్ కెరీర్లో ఒక్క సాలిడ్ హిట్ కూడా లేదు. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? దీంతో సెకండ్ ఇన్నింగ్స్ లో కాజల్ అగర్వాల్ కెరీర్ కష్టాల్లో పడిపోయింది. సీనియర్ హీరోలతో సినిమాలు చేసినా అమ్మడికి మంచి ఆఫర్లు రాలేదు. ప్రస్తుతం బాలీవుడ్ లో నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రామాయణలో మండోదరి పాత్రలో నటిస్తున్న కాజల్ అగర్వాల్, ఇప్పుడు విశాఖ అనే వెబ్‌సిరీస్ లో ముగ్గురు పిల్లల తల్లి పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. హీరోయిన్ గా సరైన అవకాశాలు రాకనే సెకండ్ ఇన్నింగ్స్ లో కాజల్ ఇలాంటి సపోర్టింగ్ రోల్స్ తో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. మరి ఇలాగైనా కాజల్ బిజీగా మారుతారేమో చూడాలి.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com